ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి fb.com/vaartha

PUBLISHED FROM TIRUPATHI, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 98, పేజీలు : 12 వెల : 6.50


పసిబిడ్డను రూ. 3 లక్షలకు అమ్మిన తల్లి అరెస్టు

జైలులోకి 4 కత్తులు ఎలావచ్చాయి? హైకోర్టు

5లో

# సిక్కుల సంక్షేమానికి కార్పొరేషన్



సోమవారం సిఎం జగన్‌ను కలిసిన సిక్కుమత పెద్దలు

## గురునానక్ జయంతి సందర్భంగా కార్తీక పౌర్ణమినాడు సెలవు

## సిక్కులకోసం మైనారిటీ విద్యా సంస్థ ఏర్పాటుకు సహకారం: సిఎం జగన్

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిక్కుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తామని, ఇందుకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.వచ్చే మంత్రి వర్గంలో ఇందుకు సంబంధించి తీర్మానం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రానికి చెందిన పలువురు సిక్కు మత పెద్దలు ఏపీ స్టేట్ మైనార్టీస్ కమీషన్ సభ్యుడు జితేందర్‌జిత్‌సింగ్ నేతృత్వంలో సిఎం వైఎస్ జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలిసారు.సిక్కు మత పెద్దలు సిఎం జగన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి సన్మానించారు.ఆయనను ఘనంగా సన్మానించారు.సిక్కు సంప్రదాయసిద్ధంగా ఆయన శిరస్త్రాణం పెట్టారు. సంప్రదాయక కరవాలాన్ని అందించారు.

అనంతరం సిఎం జగన్ వారితో సమావేశమయ్యారు. వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పందర్భంగా సిక్కుపెద్దలు ఒక శతాబ్దం కిందటి నుంచి రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో తమ సిక్కు మతస్తులందరం నివాసముంటున్నట్లు సిఎం జగన్‌కు తెలిపారు. వాణిజ్య, సామాజిక, ఆర్థిక రంగాల్లోను, ఆధ్యాత్మికంగా తాము కీలకంగానే ఉంటున్నామన్నారు. అయితే తమలో అనేక కుటుంబాలు సామాన్య, మధ్యతరగతి జీవనాన్ని సాగిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగాను, విద్యా, వైద్యం పరంగాను అనుకున్నంత ప్రగతిని ≫2



## మణిపూర్ నుంచి

# తిరిగివచ్చిన విద్యార్థులు

## ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్ చేరిక

**విజయవాడ, మే8, ప్రభాతవార్త ప్రతినిధి:** మణిపూర్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సురక్షితంగా సోమవారం ప్రత్యేక విమానాల్లో హైదారాబాద్, కోలకత్తాచేరుకున్నారు. వారిని తిరిగి వారి వారి స్వస్థలాలకు పంపించేందుకు ఎపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. మణిపూర్‌లో అక్కడి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో హింస చెలరేగింది. గిరిజనులు, గిరిజనేతరుల మధ్య హింసాత్మక ఘర్షణలతో ఆరాష్ట్రం అట్టుడుకుతోంది.ప్రార్థనా స్థలాలు, వాహనాలకు నిరసన కారులు నిప్పంటించి భారీగా ఆస్తి, ప్రాణనష్టం కలిగించారు. ఈ పరిస్థితుల్లో తెలుగు విద్యార్థులు భయానకమైన ≫2

# తిరుమలలో మళ్లీ నిఘా వైఫల్యం!



## మొన్న డ్రోన్ కెమెరా చిత్రీకరణ.. ఉగ్రవాదుల పేరుతో మెయిల్... నేడు సెల్‌ఫోన్ కెమెరాలో ఆనందనిలయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందు పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతపై ఇటీవల కాలంలో నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు ప్రస్ఫుటమవుతోంది. పోలీసు, విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి, ఆక్టోపస్ బల గాలతో బాటు టిటిడి సెక్యూరిటీ వ్యవస్థ 24 గంటలూ అప్రమత్తంగానే వ్యవహరిస్తున్నట్లు చెబుతున్నా ఆలయ భద్రత విషయంలో లోపాలు వెలుగు చూస్తున్నాయి. ఓ వైపు మూడంచెల తనిఖీలు నిర్వహిస్తూ...చీమ చిటుక్కుమన్నా ఆగమేఘాలపై రంగం లోకిదిగే భద్రత దళాలు అప్రమత్తంగా ఉంటున్నా .... చిన్నపాటి లోపాలు ఏడుకొండలస్వామి ఆలయ రక్షణకు అవాంతరాలుగా మారుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా నాలుగు నెలల క్రిందట ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన సిబ్బంది డ్రోన్‌కెమెరాను ఏకంగా గోవిందుని ఆలయం ముందు ఆస్థానమండపం వద్ద నుంచి ఆలయం పైభాగం పరిసరాలు చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రసారం చేయ ≫2

## నేటి నుంచి 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

**విజయవాడ, మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** సంతృప్త స్థాయిలో ప్రజావినతుల పరిష్కారమే లక్ష్యంగా ఎపి ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమాన్ని అమలులోకి తెస్తోంది. "జగనన్నకు చెబుదాం" పేరిట ఈ కార్యక్రమం అమలులోకి వస్తోంది. 1902 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా నేరుగా సిఎం జగన్‌కు తమ సమస్యలను ప్రజలు వివరించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తోంది. సిఎం జగన్ ఈ కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభిస్తారు.ప్రతి వినతి పరిష్కారం అయ్యే విధంగా ఈ కార్యక్రమంలో ట్రాకింగ్ ఉంటుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుగైన నాణ్యమైన పరిష్కారం ≫2

## హిందుపురం వన్‌టౌన్ సిఐ ఇస్మాయిల్‌పై

# హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** హిందుపురం వన్‌టౌన్ సిఐ ఇస్మాయిల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అడ్వకేట్ కమీషనర్‌గా వెళ్లిన న్యాయవాది,కోర్టు సిబ్బందిపై సిఐ దురుసు ప్రవర్తనను హైకోర్టు ధర్మాసనం సుమోటో ఫిర్యాదుగా తీసుకుని విచారణ జరిపింది. జ్యూడిషియల్ అధికారిపై దాడి, సీఐ ప్రవర్తన కోర్టు విధులను ఆటంక పరచడమేనని వ్యాఖ్యానించింది. హిందుపురం సీఐపై కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది.హిందుపురం వన్‌టౌన్ పరిధిలో ఓ వ్యక్తిని పోలీసులు అక్రమ నిర్బంధంలో ఉంచారన్న ఆరోపణలు రావడంతో అక్కడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అడ్వేకేట్ కమీషన్‌ను ఏర్పాటు చేసారు..అడ్వకేట్ కమిషనర్ న్యాయవాది పి.ఉదయ్‌సింహారెడ్డిని నియమించారు.నిర్బంధంలో ఉంటే ఆ వ్యక్తిని తమ ముందు హాజరుపరచాలని కోర్టు ఆదేశించింది.దీంతో కోర్టు ఆదేశాల మేరకు 2022 అక్టోబర్ 1 హిందుపురం వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు.గిరిష్ అనే వ్యక్తి అక్రమ నిర్బంధంలో ఉన్నారని, పోలీసులు కొట్టినట్లు గుర్తించారు. గిరీష్‌ను కోర్టుకు తీసుకు ≫2





VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO www.nexaexperience.com TO AVAIL EXCITING OFFERS UP TO ₹ 49 000#.

Contact us at 1800-200-[6392] 1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

KURNOOL: NEXA KURNOOL WEST (MSA MOTORS PH: 04067263447), TIRUPATI: NEXA RENIGUNTA ROAD (BHARGAVI AUTOMOBILES PH: 04067263448), ANANTAPUR: NEXA GOOTY ROAD (SRI DURGA MARUTHI AUTOMOTIVES PVT. LTD. PH: 04067263419).

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Scan to know more.
Multiple financiers
Digital Document Upload
Live Loan status
Complete transparency (associated fees & charges)

*Finance scheme details mentioned above are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. For more details, please contact your nearest NEXA dealership. Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. Offers vary across variants. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice.

# కర్ణాటకలో ముగిసిన ఎన్నికల ప్రచారం



కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా సోమవారం బెంగళూరులో ఓ బస్సులో ఎక్కి ప్రయాణికులతో మాట్లాడుతున్న రాహుల్

**● చివరి రోజున రాహుల్ వినూత్న ప్రచారం ● బస్సులో మహిళలతో ముచ్చటించిన కాంగ్రెస్ నేత**

**బెంగళూరు, మే 8:** కర్ణాటకలో ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. కర్నాటక అసెంబ్లీలో మొత్తం 224 స్థానాలుండగా..ఈ నెల 10న ఒకే విడతలో పోలింగ్ జరగనున్నది. 13న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 2613మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను ఎన్నికల సంఘం ఇప్పటికే పూర్తి చేసింది. అవసరమైన భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించింది. ముందస్తు సర్వేల ప్రకారం ప్రధాన పోటీ అధికార బిజెపి, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్యేనని వెల్లడైంది. అయితే, జెడి(ఎస్) కూడా కొన్ని స్థానాలు గెలుచుకోనున్నది. చివరిరోజు ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఒకింత వెరైటీని ప్రదర్శించారు. బెంగళూర్ కన్నింగ్‌హామ్ రోడ్డు పక్కన ఉన్న 'కేఫ్ కాఫీ డే' షాపులో ఓ కప్పు కాఫీ తాగారు. పక్కనే బిఎంటిసి బస్టాప్ ఉండగా, అక్కడ ఉన్న విద్యార్థులు, మహిళా ఉద్యోగులతో ఆ రాష్ట్ర సమస్యలపై ముచ్చటించారు. ఆ తర్వాత బస్సులో ప్రయాణిస్తూ మహిళలతో మాట కలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపడితే మహిళలకు ప్రకటించిన గృహలక్ష్మి పథనం, రాష్ట్రంలోని బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి వారికి వివరించారు. గృహలక్ష్మి పథకం కింద ఇంటి యజమానురాలికి నెలకు రూ.2000 చొప్పున ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొంది. కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించినవారిలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సిఎం సిద్ధరామయ్య, తదితరులున్నారు.

**25 నియోజకవర్గాల్లో ప్రధాని మోడీ ప్రచారం**

మరోవైపు కర్నాటకలో మరోసారి అధికారం చేపట్టేందుకు బిజెపి తన సర్వశక్తుల్నీ వడ్డింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన నినాదాన్నే ఇక్కడా వల్లె వేసింది. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి..వాటిని లింగాయతులు, వక్కలింగ వర్గాలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. చివరి దశ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీని రంగంలోకి దించింది. 25 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో భారీ బహిరంగసభలు, మెగా రోడ్‌షోలను ప్రధాని నిర్వహించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, అస్సాం సిఎం బిశ్వశర్మ, కర్నాటక సిఎం బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం యెడియూరప్ప,కన్నడ సినిమా హీరో కిచ్చా సుదీప్, తదితర నేతలు తమ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం సాగించారు.

జెడిఎస్ ప్రచారం మాత్రం ఏమంత హడావుడి లేకుండా సాగింది. రైతులకు పలు సంక్షేమ పథకాలను ఈ పార్టీ ప్రకటించింది. ప్రధానంగా రైతులు, వ్యవసాయ రంగం అభివృద్ధి ఎజెండాను ఈ పార్టీ తమ ఎన్నికల ప్రచారంలో చెప్పుకుంది. జెడిఎస్ వ్యవస్థాపకుడు హెచ్‌డి దేవగౌడ, ఆయన కుమారుడు, మాజీ సిఎం కుమారస్వామి, తదితర నేతలు తమ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు.



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ యువసంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ అగ్రనేత ప్రయాంక గాంధీ. చిత్రంలో రేవంత్ రెడ్డి తదితరులు

## హైకోర్టు తీవ్ర ఆగ్రహం

≫వెళ్తానని చెప్పగా, సిఐ ఇస్మాయిల్ అడ్వకేట్ కమిషనర్‌నూ దురుసుగా ప్రవర్తించారు. ఆయనపై చేయిచేసుకున్నారు.ఈ వ్యవహారంపై ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు గతంలో సీఐ ఇస్తాయల్‌ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు వివరణ ఇవ్వాలని కోరింది.సిఐ ఇస్మాయిల్ ఇచ్చిన సమాధానం పట్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు సంతృప్తి చెందలేదు.ఈ అంశంలో డిజిపి నుంచి రెండు వారాల్లో వివరణ కోరాలని అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జితో పాటు అప్పటి జస్టిస్ బట్టు దేవానంద్ రిజిస్ట్రీకి స్పష్టం చేసారు.సకాలంలో డీజీపీ నుంచి సమాధానం రాలేదని న్యాయమూర్తికి హైకోర్టు హైకోర్టు రిజిస్ట్రీ గతంలోనే తెలిపింది.తాజాగా ఈ కేసుపై విచారణను జరిపిన హైకోర్టు సీఐపై కోర్టు దిక్కరణ చేపట్టాని ఆదేశాలు జారీ చేసింది.

## తిరిగివచ్చిన విద్యార్థులు

≫పరిస్థితులు చవిచూసారు.వారిని రాష్ట్రానికి రప్పించేందుకు అన్ని సహాయక చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేసారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అక్కడ 161 మంది ఎపి విద్యార్థులున్నారని గుర్తించామని ప్రకటించారు.వారిని మణిపూర్‌లోని ఇంపాల్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానాల్లో హైదారాబాద్, కోల్‌కత్తా తరలిస్తామని తల్లిదండ్రులు ఎటువంటి అధైర్యపడవద్దని ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వ అధికారులు ఏవియేషన్ అధికారులతో సంప్రదించి,ప్రత్యేక విమానాల్లో రాష్ట్రానికి రప్పించాడని అనుమతి తీసుకున్నారు.దీంతో మణిపూర్ నుంచి ప్రభుత్వ ఖర్చులతో విమానాల్లో విద్యార్దిని, విద్యార్దులు నేటి మధ్యాహ్నానికి హైదారాబాద్,కోల్‌కత్తా చేరుకున్నారు. మరి కొంతమంది విద్యార్దులు సాయంత్రానికి,రాత్రికి వారి,వారికి నిర్దేశించిన విమానాశ్రయాలకు చేరుకుంటారు.అక్కడ నుంచి వారిని ప్రత్యేక బస్సుల్లో వారి పట్టణాలు, నగరాలకు తరలిస్తారు. ఎపి సమాచార శాఖ అందించిన వివరాలను అనుసరించి 106 మంది ఎపి విద్యార్దులు మణిపూర్ నుంచి హైదారాబాద్‌కు నేటి మధ్యాహ్నాం చేరుకున్నారు.వారికి ఏంపీ మార్గాని భరత్ స్వాగతం పలికారు. అందరిని తమ స్వస్థలాలకు చేరుస్తామని తెలిపారు. మరో వైపు మణిపూర్‌నుంచి 55మంది విద్యార్దులు కోల్‌కత్తా చేరుకున్నారు. అక్కడనుంచి మొదట 27 మంది విద్యార్దులు మొదట విమానంలోనే హైదారాబాద్ చేరుకుంటారు. మధ్యాహ్నాం రెండుగంటల ప్రాంతానికి మరో 15 మంది విద్యార్థులు హైదరాబాద్‌కు విమానంలో చేరుకుంటారు.రాత్రికి మరో 13 మంది విద్యార్దులు కోల్‌కతా నుంచి హైదారాబాద్ చేరుకుంటారు.మన రాష్ట్రానికి చెందిన తెలుగు విద్యార్థులతో పాటు తెలంగాణా స్టూడెంట్స్‌ను హైదరాబాద్‌చేర్చారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు సమన్వయంతో ప్రత్యేక బస్సుల్లో విద్యార్దు లను స్వస్థలాలకు పంపిస్తున్నాయి. తమ పిల్లలను సురక్షితంగా రాష్ట్రానికి తరలించిన ఎపఇ ప్రభుత్వానికి విద్యార్దుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు. సిఎం జగన్ ఈవిషయంలో అత్యంత సమన్వయంతో వ్యవహరించి, తమపిల్లలను క్షేమంగా రాష్ట్రానికి రప్పించడం సంతోషంగా ఉందని పలువురు తల్లిదండ్రులు వ్యాఖ్యానించారు. విద్యార్థులు మణిపూర్‌నుంచి రాష్ట్రానికి చేరకునేంతవరకు సిఎం జగన్ అధికార యంత్రాంగంతో పూర్తి సమన్వయంతోఉన్నారని సిఎం కార్యదర్శి ముత్యాలరాజు తెలిపారు.

## ఆనందనిలయం చిత్రీకరణపై చట్టరీత్యా చర్యలు: టిటిడి

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆనందనిలయం పరిసరాలను చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని టిటిడి సివి ఎస్ఒ నరసింహకిశోర్ హెచ్చరించారు. దేవాదాయ శాఖ టిటిడి నిభంధనల మేరకు తిరుమల ఆలయం లోనికి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్‌లు, వీడియో చిత్రీకరణ వస్తువులు తీసుకెళ్లడం నిషేధం. అలాంటిది ఆదివారం రాత్రి భారీ వర్షంకురిసిందని, దాదాపురెండుగంటలు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడటంతో భక్తులెవరో పెన్ కెమెరాతో వచ్చి ఇలా చేశారని అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. సిసిటివిల పుటేజీ ద్వారా సదరు భక్తుడిని గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పిన సివిఎస్ఓ సోమ వారంరాత్రికిరాత్రే ఓమహిళభక్తురాలని ఎలా చెప్పే శారనేదికూడా ఇప్పుడు అనుమానాలకు తావి స్తోంది. ఏది ఏమైనా ఈ భారీలోపం తప్పిదంపై టిటిడి ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇలాంటివాటిని అరికట్టలేరనేది భక్తులనుంచి వినిపిస్తున్న వాదనలు.

## మళ్లీ నిఘా వైఫల్యం!

≫దంతో పెద్ద దుమారాన్ని రేపింది. ఈ తప్పిదంపై టిటిడి అధికారులు చేతులు కాలాక ఆకులుపట్టుకున్న చందంగా ఆలయం ముందు అత్యాధునిక నిఘానేత్రాలు ఉన్నా కనిపెట్టలేకపోగా డ్రోన్‌తో చిత్రీకరించిన సిబ్బంది ఫోటోలను సామాజికమాధ్యమాల్లో పోస్టుచేయడంతో సంచలనం కలిగించింది. ఈ వ్యవహారంపై టిటిడి అధికారులు తప్పిదాలను కప్పిపుచ్చుకునేలా పొరబాటు జరిగిందని సమర్థించుకున్నారు. అంతేగాక తప్పిదమనే వివరణతో సరిపెట్టుకున్నారు. ఆరోజు ఘటనలో భద్రత సిబ్బందిపై చర్యలు తీసుకునివుంటే తరచూ ఇలాంటి తప్పిదాలు జరగవనే వాదన వేలాదిమంది భక్తుల నుంచి వ్యక్తమవుతోంది. అంతేగాక పవిత్రమైన తిరుమలకు నిషేధమున్న మద్యం,మాంసం,ధూమాపానం,చివరకు గంజాయికూడా కాంట్రాక్టు సిబ్బంది చేరవేస్తున్నారంటే టిటిడిలో విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం, ఎస్‌పిఎఫ్ విభాగం పనితీరు ఏ పాటిదో తెలుస్తుంది. ఈ రెండు విభాగాల్లో మితీమిరిన జోక్యం....ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, పోలీసుశాఖనుంచి డిప్యూటేషన్‌పై తీసుకున్న హోమ్‌గార్డులు ఇలా ఎవరి ఇష్టానుసారం పెత్తనం చేస్తుండటమే భద్రతపై సమన్వయలోపం తేటతెల్లంచేస్తోంది. ఈ బలమైన ఆధారాలు వెల్లడువుతున్న తరుణంలో పటిష్టంగా విధులు నిర్వహించాల్సిన నిఘాభద్రత విభాగం, ఎస్‌పిఎఫ్ విభాగాలు సామాన్యభక్తుల పట్ల చేస్తున్న తనిఖీలు అనుమానితులపై ఉండటం లేదనేది బహిరంగ సత్యం. అంతేగాక నాలుగురోజుల క్రిందట ఏకంగా తిరుమలలో పారిశుధ్యకార్మికుల పేరుతో ఉగ్రవాదులు మకాం వేశారనే పోలీసులకు అందిన మెయిల్ ఆధారంగా పుకార్లు సృష్టించారు. ఈ పుకార్లతో తిరుమలలో హల్‌చల్ చేసిన పోలీసు,భద్రత విభాగం నిజంగా దీనిపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లిప్తంగా ఉంటుందనే విమర్శలు లేకపోలేదు. ఇందుకు మళ్లీ తాజాగా కొందరు భక్తులు తమవెంట సెల్‌ఫోన్ (పెన్‌కెమెరా అంటున్న టిటిడి భద్రత విభాగం)ను ఆలయంలోనికి తీసుకెళ్లి ఏకంగా ఏడుకొండలవాడు కొలువైన ఆనందనిలయం నాలుగువైపులా చిత్రీకరించారంటే భద్రత వైఫల్యం ఏంటనేది అర్థమవుతుంది. అసలు సెల్‌ఫోన్‌నే వెంట తీసుకెళ్లారా?లేక పెన్‌కెమెరాతో ఆలయం లోపలకు చేరారా అనేది స్పష్టంగా వెల్లడించలేకపోతున్న టిటిడి నిఘాభద్రత విభాగం అధికారుల పనితీరు మాత్రం ఆందోళనకరంగా మారింది. ఇందుకోసమే పటిష్టభద్రత వ్యవస్థను తిరుమలలో నెలకొల్పారు. అంతకుమించి ఆక్టోపస్ భద్రత దళాలు అనుక్షణం తమ డేగకళ్లతో పహారాకాస్తున్నా చిన్నచిన్న తప్పిదాలు మాత్రం దేశవిదేశాల్లోని వెంకన్న భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. దీనికంతటికీ టిటిడి నిఘాభద్రత (విజిలెన్స్ సెక్యూరిటీ)విభాగంలో ఏళ్ళతరబడి తిష్టవేసిన డిప్యూటేషన్ అధికారులు, ఏదో మొక్కుబడిగా తమ విధులు నిర్వహించి, తమ పని చక్కబెట్టుకున్నామనుకుంటున్న అధికార వ్యవస్థ లోపాలేననేది అవగతం చేసుకోవాలి. దాదాపు నాలుగువేలమందిపైగా భద్రత బలగాలు కొండపై ఆలయ భద్రతకు ఉన్నా తప్పిదాలను నియంత్రించలేకపోతుండటం విచారకరం. ఆలయంలోపలకు సెల్‌ఫోన్ తీసుకెళ్లినా, పెన్‌కెమెరా తీసుకెళ్లినా ఆనందనిలయం పరిసరాల్లో నిఘానేత్రాల పర్యవేక్షించే సిబ్బంది నిద్రపోయారా? కనిపెట్టలేకపోవడం వెనుక లోపం ఎవరిదనేది ఇప్పుడు సంచలనంగా మారింది.పైగా అకాల భారీవర్షానికి రెండుగంటలు విద్యుత్‌సరఫరా అంతరాయంతోనే ఇలా జరిగిందని టిటిడి భద్రత విభాగం ప్రకటించడం మరీ కోసమెరుపు.

## 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

≫చూపాలన్న తపనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.సంక్షేమ పథకాలు అందుకోవడంలో ఇబ్బందులున్నా, పెన్షన్‌కానుకల్లో సమస్యలు ఎదురైనా, ఆరోగ్యశ్రీ సేవలు పొందడంలో అవాంతరాలు ఎదురైనా రైతన్నలకైనా. అక్కచెల్లెమ్మలకైనా అవ్వాతాతలకు ఇతర ఇబ్బందులున్నా 'జగనన్నకు చెబుదాం' ద్వారా పరిష్కరించుకునే వీలు కలుగుతుంది. రెవెన్యూ రికార్డులకు సంబంధించి ఏమైనా సమస్యలున్నా, ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత ఇబ్బందులున్నా, 'జగనన్నకు చెబుదాం' ద్వారా సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళవచ్చు.

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయగానే కాల్‌సెంటర్ ప్రతినిధి సంప్రదింపులోకి వస్తారు.ఆయనకు సమస్యను చెప్పగానే ఫిర్యాదు నమోదు చేసుకుని వైఎస్సాం (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడిని కేటా యిస్తారు. ఎప్పటికప్పుడు అర్జీ స్టేటస్ గురించి ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదికి అప్డేట్ అవుతుంది. సమస్య పరిష్కారం అయిన తరువాత ప్రభుత్వ సేవలుపై అభిప్రాయాన్ని పంచుకోవడానికి వీలు లభిస్తుంది. ఈ కార్యక్రమాన్ని మంగళవారం సిఎం జగన్ తన కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభిస్తారు.

### వారం - వర్జ్యం

**9-5-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె భరణి
చవితి సా.05-25; మూల రా.07-11
వర్జ్యం సా.05-39 ల 07-11
తిరిగి తె.04-13 ల 05-43
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## సిక్కుల సంక్షేమానికి కార్పొరేషన్

≫సాధించని స్థితిలో ఉన్నామన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఆటోమెబైల్‌రంగంలో వ్యాపారాభివృద్ధికి తమకు సహకరించాలని కోరారు.తమలో కొందరు సంచార వ్యాపారాలు సాగించే సందర్భంలో పలు సమస్యలు ఎదుర్కోంటున్నట్లు తెలిపారు.తమ సిక్కులను ఆదుకునేందుకు సామాజికంగా అండగా ఉండేందుకు ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవశ్యకతను వారు సిఎం జగన్‌కు వివరించారు. ప్రత్యేకంగా తమ కోసం కార్పోరేషన్ ఉండటం వలన తమ వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.సిఎం జగన్ సిక్కు మత పెద్దల విజ్ఞప్తికి స్పందిస్తూ సిక్కులు రాష్ట్ర సాంస్కృతిక జీవనంలో అంతర్భాగంగా మారారన్నారు.వారు ఆయా రంగాల్లో సాధిస్తున్న ప్రగతి అభినందనీయమన్నారు. కచ్చితంగా అతి త్వరలోనే సిక్కుల కోసం ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసారు. త్వరలో జరుగబోయే మంత్రివర్గ సమావేశంలో సిక్కు కార్పోరేషన్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటా మన్నారు.ఆ వెంటనే ఆర్డినెన్స్ కుడా తీసుకుని వస్తామన్నారు.సిక్కు మత పెద్దలు కోరినట్లే గురుద్వారాలకు ఆస్తి పన్ను నుంచి మినహాయింపు ఇస్తామన్నారు.వాటి అభివృద్ధి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. గురుద్వారాల్లో పూజారులైన గ్రందీలకు,పుజారులు,పాస్టర్లు, మౌల్వీల్లానే అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తామన్నారు.గురునానక్ జయంతి రోజైన కార్తీక పౌర్ణమి నాడు సెలవుదినంగా ప్రకటించేందుకు కుడా అంగీకారం తెలుపుతున్నట్లు సిఎం జగన్ తెలిపారు.ఇందుకు అనుగుణంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు.సిక్కుల కోసం ఒక మైనార్టీ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని సిఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.అన్ని రంగాల్లోను మైనార్టీలు అభివృద్దిని సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యా, వైద్యరంగాల్లో మైనార్టీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం జగన్ తెలిపారు. ఆయా రంగాల్లో ఆసక్తిని చూపించే మైనార్టీ వర్గాలకు తమ ప్రభుత్వం ఆర్ధికంగా సహకారం అందిస్తోంద న్నారు. మైనార్టీలకు చెందిన ఆస్తులను పరిరక్షిస్తుందన్నారు.

ఈ విషయంలో ఒక స్థిరమైన కార్యచరణతో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. అదే దిశలో సిక్కులందరికి ప్రభుత్వం ప్రయోజనాలను కల్పిస్తుందన్నారు. సిక్కులు సూక్ష్మ,చిన్న,మధ్యతరగతి పారిశ్రామికరంగంలో ముఖ్యంగా కీలక పాత్ర వహిస్తున్నారు. వారికి ఈ రంగంలో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈరంగంలో అభివృద్దిని సాధించేందుకు ప్రభుత్వం ఆర్దికంగా అండగా నిలుస్తోందన్నారు. పారిశ్రామిక రంగాల్లోను సిక్కులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సిక్కులు రాష్ట్రాభ్యున్నతికి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు.కచ్చితంగా అన్ని సందర్భాల్లోను వారికి అండగా ఉంటామన్నారు.

## టెక్సాస్ కాల్పుల్లో తెలుగు యువతి మృతి



**హైదరాబాద్ (ఎల్.బి.నగర్,) మే 8 ప్రభాతవార్త :** అమెరికాలో మరోసారి తుపాకీ పేలింది. ఈ తుపాకీ పేలుళ్లలో హైదరాబాద్ యువతి మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది. అమెరికాలో విద్యాభ్యాసం కోసం వెళ్లి అక్కడే ఉద్యోగం చేస్తూ ఆ యువతీ స్థిరపడింది. కూతురి మరణం వార్తతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

నగరంలోని సరూర్‌నగర్‌కు చెందిన రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి నర్సిరెడ్డి అరుణల కూతురు తాటికొండ ఐశ్వర్యారెడ్డి(27) టెక్సాస్‌లోని ప్రీమియం అవుట్‌లెట్ మాల్‌లో జరిగిన కాల్పుల్లో మృతి చెందింది. వీరి స్వస్థలం నల్గొండ జిల్లా నేరేడుచర్ల. కాగా మృతురాలి తండ్రి నర్సిరెడ్డి న్యాయవాది వృత్తి చేస్తూ అంచలంచెలుగా ఎదిగి రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. న్యాయమూర్తి నర్సిరెడ్డికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉంది. ఐశ్వర్యరెడ్డి 2018లో పైచదువుల కోసం వెళ్లి అక్కడే పర్ఫెక్ట్ జనరల్ కాంట్రాక్టర్స్ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌కు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలెన్ ప్రీమియం అవుట్‌లెట్స్ అనే పెద్ద మాల్‌లో స్థానిక కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నాం 3.30 గంటలకు ఈ ఘటన జరిగింది. కాగా సరూర్ నగర్‌లోని న్యాయమూర్తి నివాసం వద్ద లోపలికి రావడానికి ఎవరిని అనుమతించడం లేదు, ఎటువంటి వివరాలు కూడా వెల్లడించడం లేదు.

### వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు యథాతథం. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**వృషభం:** సామాన్య ధన లాభం. శుభ కార్యాలకు అనుకూలం.

**మిథునం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ అధికం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విద్యార్థులకు అపూర్వ విజయం.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** వాహన యోగం. సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఖర్చులను నియంత్రిస్తారు.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** ఖర్చులధికం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** రుణాలు చేస్తారు. చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**కుంభం:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:08/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 187148
2nd Prize Rs.7000/- 10186
3rd Prize Rs.3500/-
17016 18800 19047 22636 24415
25689 51953 58263 84196 89772
4th Prize Rs.200/-
1033 2756 3785 3832 4579 4873 5545
7311 8756 9667
5th Prize Rs.100/-
0620 0912 1930 3213 3923 4320 5746
6339 7023 8527
6th Prize Rs.50/-
0001 1089 3037 4504 5776 7485 9222
0008 1491 3238 4758 5865 7496 9242
0073 1629 3326 4835 5900 7513 9414
0097 1634 3418 4933 5910 7516 9446
0254 1790 3528 5011 6049 7540 9572
0315 1819 3716 5072 6127 7667 9590
0328 2083 3786 5092 6252 7735 9654
0492 2188 3807 5210 7070 8311 9742
0532 2244 3812 5234 7078 8419 9801
0557 2331 4054 5243 7101 8683 9923
0700 2795 4110 5334 7180 8862
0788 2891 4141 5355 7203 8961
0914 2910 4341 5523 7264 8986
1057 2977 4494 5525 7344 9041
1083 3008 4502 5578 7449 9104

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 568793
2nd Prize Rs.7000/- 46297
3rd Prize Rs.3500/-
43636 52129 52627 54217 57131
71978 90774 93737 94669 98746
4th Prize Rs.200/-
0891 1922 3148 3914 4260 5408 5498
9224 9244 9933
5th Prize Rs.100/-
0304 3391 4009 4407 5025 5314 5418
5611 6277 6574
6th Prize Rs.50/-
0023 1932 2937 4352 5637 6636 8850
0099 2053 3046 4463 5638 6637 8855
0314 2087 3120 4572 5666 6662 8923
0604 2117 3204 4670 5749 6796 8962
0650 2245 3254 4788 5869 6840 9255
0756 2317 3343 4823 5880 6883 9328
0791 2410 3384 4844 5999 6891 9356
0853 2469 3467 4881 6020 7647 9626
1113 2545 3556 4942 6032 7874 9673
1174 2578 3617 5031 6330 7962 9800
1367 2604 3625 5034 6349 8156
1394 2668 3901 5172 6427 8198
1744 2705 4088 5277 6470 8317
1781 2867 4104 5427 6488 8445
1785 2932 4168 5519 6562 8754

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:08/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 419442
2nd Prize Rs.7000/- 00931
3rd Prize Rs.3500/-
00926 06204 15716 16060 18648
20944 21307 33045 64580 66531
4th Prize Rs.200/-
2278 2496 3077 3733 4536 4623 6135
6957 9069 9734
5th Prize Rs.100/-
1095 3251 4848 5109 5290 5990 6144
8575 9830 9898
6th Prize Rs.50/-
0089 1454 2609 4018 5508 7702 9204
0133 1489 2839 4028 5524 7786 9326
0181 1650 2902 4052 5630 7807 9362
0222 1795 2928 4072 5707 7865 9486
0223 1818 2936 4326 5726 7916 9567
0343 1837 3079 4416 5952 7998 9585
0450 1871 3093 4428 6055 8260 9693
0454 1885 3423 4532 6339 8373 9808
0659 1888 3446 4686 6420 8585 9952
0685 1917 3585 4921 6753 8636 9964
0718 2055 3859 5032 6826 8649
0748 2112 3896 5069 7147 8660
0833 2211 3942 5214 7203 8720
1115 2506 3976 5249 7207 8738
1128 2578 3988 5265 7598 8770

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 836827
2nd Prize Rs.7000/- 98098
3rd Prize Rs.3500/-
13960 22952 26995 32924 43336
60634 68469 78079 87465 94449
4th Prize Rs.200/-
0389 0430 0733 1351 4984 5478 5692
6899 8338 9443
5th Prize Rs.100/-
0926 2016 2358 4288 5092 5251 5312
7731 8263 8772
6th Prize Rs.50/-
0056 2072 3857 5041 6171 7805 9046
0203 2149 3861 5413 6239 7874 9047
0225 2218 3947 5440 6328 7907 9087
0392 2401 4033 5455 6387 7976 9208
0534 2414 4158 5583 6509 8028 9317
0562 2537 4233 5730 6529 8052 9619
0645 2608 4374 5811 7027 8148 9653
0920 2690 4441 5860 7098 8166 9742
0984 2782 4478 5885 7143 8168 9799
0993 2821 4587 5895 7171 8242 9947
1157 3068 4600 5916 7242 8523
1244 3099 4644 5918 7525 8542
1246 3161 4707 6073 7531 8896
1247 3250 4886 6083 7605 8959
1730 3539 4971 6100 7709 8961

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:08/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 162134
2nd Prize Rs.7000/- 38605
3rd Prize Rs.3500/-
14652 26442 34228 35497 39613
49299 54692 65648 65961 89970
4th Prize Rs.200/-
0078 0943 1928 2522 3098 4376 4387
4865 6647 8007
5th Prize Rs.100/-
1306 2596 2629 2648 3407 4243 4365
8781 9018 9027
6th Prize Rs.50/-
0116 2004 4022 4934 5886 7008 8484
0306 2054 4025 4975 5889 7105 8688
0491 2175 4105 4979 6068 7290 8771
1062 2297 4131 5147 6077 7577 8951
1194 2729 4143 5313 6334 7857 9020
1253 2953 4258 5394 6337 7864 9186
1298 3267 4545 5500 6344 7928 9418
1345 3436 4597 5505 6388 8000 9509
1454 3445 4645 5581 6511 8011 9662
1485 3635 4664 5696 6518 8041 9678
1512 3718 4738 5750 6589 8080
1688 3729 4747 5772 6822 8270
1782 3755 4760 5784 6935 8331
1843 3863 4837 5825 6958 8354
1938 3906 4847 5845 6966 8364

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 276185
2nd Prize Rs.7000/- 34754
3rd Prize Rs.3500/-
02188 15130 22100 24494 31475
39195 44573 63806 85828 93918
4th Prize Rs.200/-
0348 1993 2429 3320 4029 4121 4944
4970 6460 8826
5th Prize Rs.100/-
0921 1033 1910 2065 2555 3173 5167
6585 7503 9098
6th Prize Rs.50/-
0059 1322 3022 4916 6591 7831 8858
0134 1426 3104 5046 6700 7880 8865
0213 1461 3127 5148 6737 7937 8921
0229 1496 3565 5184 6750 7962 8975
0302 1574 3676 5353 6837 8259 9007
0385 1636 3731 5376 6980 8316 9497
0391 1638 3943 5444 7167 8332 9541
0400 1795 3978 5491 7177 8430 9742
0475 1922 4280 5693 7325 8439 9911
0556 1934 4346 5800 7407 8457 9977
0754 1985 4619 5881 7550 8491
0864 2533 4746 5900 7578 8538
1219 2796 4813 6216 7582 8666
1252 2856 4833 6298 7693 8687
1307 2931 4849 6519 7771 8800

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:08/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 314967
2nd Prize Rs.7000/- 24860
3rd Prize Rs.3500/-
02814 05697 29260 45347 50457
50941 76450 76820 90856 92572
4th Prize Rs.200/-
2187 4657 5150 5434 6896 7162 8044
9196 9268 9668
5th Prize Rs.100/-
1100 1398 2864 3070 4336 5015 6903
7857 8703 9413
6th Prize Rs.50/-
0213 2230 3641 4812 6034 7689 8972
0219 2409 3646 4866 6121 7770 9029
0280 2419 3683 4919 6222 7785 9044
0338 2497 3694 5218 6304 7937 9053
0449 2662 3703 5222 6383 7958 9088
0543 2733 3704 5229 6479 7967 9215
0630 2836 3964 5235 6525 8191 9316
0696 3091 3965 5306 6802 8346 9519
0885 3103 4000 5411 7225 8465 9520
1261 3110 4062 5490 7238 8595 9628
1437 3119 4260 5645 7257 8610
1510 3248 4395 5730 7271 8825
1612 3565 4597 5749 7347 8830
1849 3596 4693 5876 7530 8840
2160 3600 4807 5940 7671 8890

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 593355
2nd Prize Rs.7000/- 60331
3rd Prize Rs.3500/-
20898 24212 36996 57121 63620
67269 83460 93224 96377 99842
4th Prize Rs.200/-
0856 1413 1597 2024 5801 6189 6730
7250 7384 8883
5th Prize Rs.100/-
1644 3106 4774 4896 5448 5932 6047
7693 7965 8312
6th Prize Rs.50/-
0058 0871 2272 3785 5420 6760 8656
0078 0997 2335 4363 5852 6852 8861
0113 1217 2392 4427 5860 6862 8976
0133 1392 2497 4429 5966 6868 9216
0227 1460 2507 4470 6104 6987 9524
0304 1563 2565 4600 6186 7041 9593
0369 1565 2645 4676 6425 7182 9664
0635 1768 3096 4835 6451 7295 9779
0679 1840 3163 4866 6461 7361 9799
0704 1976 3212 4982 6481 7441 9984
0708 1977 3229 5044 6540 7595
0732 2017 3362 5157 6608 7893
0828 2045 3395 5192 6699 8322
0839 2080 3577 5202 6735 8329
0848 2197 3745 5203 6744 8469

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:08/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 168345
2nd Prize Rs.7000/- 78644
3rd Prize Rs.3500/-
25157 28818 29602 30564 39569
47295 59637 66093 79029 97757
4th Prize Rs.200/-
0372 0622 1410 1943 2626 3186 6026
8029 9671 9985
5th Prize Rs.100/-
0544 0631 1163 1550 3840 4687 4717
4957 7715 7805
6th Prize Rs.50/-
0006 1991 3170 4978 6062 7862 9103
0163 2087 3383 5148 6122 7894 9201
0222 2103 3528 5169 6126 7954 9378
0313 2116 3707 5183 6185 8068 9381
0590 2138 3794 5243 6193 8158 9407
0612 2237 4055 5503 6271 8275 9531
0653 2321 4223 5506 6278 8342 9571
0821 2533 4310 5510 6320 8481 9582
0987 2631 4514 5533 6529 8521 9598
1133 2653 4563 5541 6752 8629 9752
1179 2708 4651 5583 6763 8761
1209 2718 4720 5639 6818 8801
1279 2735 4850 5664 6941 8803
1581 2918 4929 5674 7450 8900
1699 3082 4956 6015 7624 8930

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 643133
2nd Prize Rs.7000/- 34317
3rd Prize Rs.3500/-
03766 06356 18224 29101 41669
46239 48435 52957 58506 81282
4th Prize Rs.200/-
0867 2932 3086 4862 5160 5727 6377
9232 9672 9792
5th Prize Rs.100/-
1139 1442 2330 3704 3739 4318 5271
6598 8946 9926
6th Prize Rs.50/-
0011 1649 2928 4359 5997 7394 8960
0085 1832 2941 4411 6104 7453 9095
0089 1842 3256 4655 6126 7625 9106
0292 1885 3284 4798 6166 7790 9160
0434 1897 3321 4808 6178 7824 9388
0484 2044 3450 4894 6246 8000 9416
0524 2069 3484 4899 6604 8005 9524
0642 2073 3721 4998 6710 8041 9574
0704 2086 3856 5207 6783 8175 9700
0751 2228 4062 5225 6825 8284 9739
1237 2253 4141 5394 6866 8656
1455 2580 4183 5491 7144 8672
1475 2648 4205 5527 7153 8674
1500 2791 4264 5811 7306 8717
1614 2854 4352 5918 7331 8908

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:08/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 532728
2nd Prize Rs.7000/- 65136
3rd Prize Rs.3500/-
19148 21207 32516 43429 54352
65620 76217 76674 87868 98913
4th Prize Rs.200/-
0094 1708 3137 3579 3766 4001 5051
6565 7361 7450
5th Prize Rs.100/-
0847 1013 1996 2147 2803 3563 7183
7824 8333 9886
6th Prize Rs.50/-
0066 1541 3216 4603 6117 7614 9150
0137 1570 3221 4722 6123 7712 9160
0395 1751 3391 4733 6393 7896 9194
0557 1913 3649 4905 6499 7988 9382
0631 2022 3884 4932 6548 8005 9420
0782 2069 4145 5092 6587 8081 9481
0960 2131 4189 5109 6637 8173 9542
1191 2132 4225 5447 6821 8519 9568
1224 2219 4290 5619 6882 8533 9655
1250 2815 4329 5642 6946 8535 9975
1260 2839 4341 5842 7028 8585
1297 2960 4357 5937 7054 8865
1347 3120 4538 6045 7057 9074
1442 3158 4551 6056 7391 9080
1444 3192 4559 6109 7464 9102

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 218221
2nd Prize Rs.7000/- 42921
3rd Prize Rs.3500/-
18836 29200 29985 31711 42404
53490 64704 75592 86331 97183
4th Prize Rs.200/-
1180 3603 3618 4174 5387 6161 6504
8271 8872 9800
5th Prize Rs.100/-
1800 2184 3060 3607 3997 4383 7770
8158 8371 8525
6th Prize Rs.50/-
0002 2045 3244 4609 6125 7370 8748
0034 2143 3289 4667 6137 7385 8900
0062 2380 3451 4730 6171 7451 8908
0206 2387 3581 4758 6172 7494 8947
0325 2637 3646 4949 6220 7541 9121
0497 2703 3664 4955 6452 7545 9212
0527 2743 3676 5319 6540 7558 9353
0585 2755 3777 5512 6619 7653 9412
0710 2757 3991 5578 6621 7666 9903
0769 2784 4069 5848 6739 7976 9992
0857 2895 4105 5928 6741 8129
1067 2969 4111 5935 6766 8319
1329 2998 4120 6003 6939 8334
1553 3017 4275 6042 7009 8376
1836 3028 4472 6092 7247 8493

# అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలుస్తున్నాం

## దువ్వాంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి బొత్ససత్యనారాయణ

**విజయనగరం(గరివిడి), మే8 (ప్రభాత వార్త) :** పేద ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ.. సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అటు అభివృద్ధికి, ఇటు సంక్షేమానికి చిరునామాగా నిలుస్తున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి వారికేం కావాలో అవి అందజేస్తున్నామని గుర్తు చేశారు. గరివిడి మండలంలోని దువ్వాం గ్రామంలో సోమవారం చేపట్టిన గడప గడపకుమన ప్రభుత్వం, రోడ్డు పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. దీనిలో భాగంగా ముందుగా రూ.2 కోట్ల అంచనాతో నిర్మించనున్న గరివిడిబొప్పడాం రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో సేరిపేట, దువ్వాం గ్రామాలకు అంతర్గత రోడ్ల నిమిత్తం మరొక రూ.20 లక్షలు కేటాయిస్తూ ప్రకటన చేశారు. దువ్వాంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి బొత్స పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై, చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలను ఆరా తీశారు. సేవల అందుతున్న తీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందిని వేదిక ముందుకు పిలిచి వారు అందిస్తున్న సేవల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రజల నుంచి కొన్ని విజ్ఞప్తులు రాగా మంత్రి స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన వాటిక నిమిత్తం పంట భూములు పోతున్నాయని కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా.. భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న జగనన్నకు చెబుదాం ప్రజలు వారి కష్టాలు, ఇతర సమస్యలు చెప్పుకునేందుకు ఓ చక్కని వేదిక అని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గరివిడిబొప్పడాం రోడ్డు పనులకు శంకుస్థాపన



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం: భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికిషోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.

# వైఎస్సార్సీ సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య ప్రభుత్వ హత్యే



## ఈ సంఘటనకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలి - అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

**అద్దంకి, మే 8, ప్రభాతవార్త** పెండింగ్ బిల్లులు ప్రభుత్వం నుండి రాక ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం రామచంద్రాపురం గ్రామానికి చెందిన అధికార పార్టీ మహిళా సర్పంచ్ ధనలక్ష్మి ఉరివేసుకొని తనువు చాలించిందని ఈ ఆత్మహత్య ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వ హత్యే అని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సర్పంచ్ ఆత్మహత్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలని రవికుమార్ సోమవారం విడదల చేసిన ప్రకటనలో పెర్కొన్నారు. పెండింగ్ బిల్లులు రాక ఆదివారం దర్శిమండల రామచంద్రాపురం సర్పంచ్ బాదం ధనలక్ష్మి చేసిన అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక, ఇంట్లోనే బాధతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడటం ఈ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శమని గొట్టిపాటి విమర్శించారు. వైసిపి నేతృత్వంలోని జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వైసిపి సర ్పంచ్‌కే ఇటువంటి దుస్థితి ఏర్పడటం ఈ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాల్సిన అంశమని గొట్టిపాటి పెర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి 8660 కోట్లు విడదలైతే వాటి దారిమల్లించి రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకోవడమే ఈ దుస్థితికి కారణమని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్ళు తెరచి రాష్ట్రంలో 12918మంది అధికార, ప్రతిపక్ష సర్పంచ్‌లు చేసిన పనుల తాలుకు బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లు ఏకతాటిపై నిలిచి వారి హక్కుల సాధనకు సర్పంచ్‌లు పోరాటం చేయాలని అందుకు తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సిఎం కెసిఆర్ 'ది కేరళ స్టోరీ" సినిమా చూడాలి :బండి సంజయ్

**హైదరాబాద్, మే 8 ప్రభాతవార్త** : మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సిఎం కెసిఆర్ 'ఏది కేరళ స్టోరీ" సినిమా చూడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ అన్నారు. సోమవారం కాచిగూడలోని తారకరామ థియేటర్‌లో బిజెపి నేతలతో కలిసి 'ఏది కేరళ స్టోరీ" సినిమాను చూశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ది కేరళ స్టోరీ లాంటి సినిమాలు వారానికి ఒకటి తీస్తామని ప్రకటించారు. ది కేరళ స్టోరీ వంటి సినిమాలకు టాక్స్‌లో మినహాయింపు ఇస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో మైనర్ ముస్లిం అమ్మాయిలను..సౌదీ షేక్ వచ్చి పెళ్లి చేసుకుని తీసుకు వెళ్తున్నారని, పాతబస్తీ మహిళలకు రక్షణ ఇవ్వకుండా మజ్లిస్ ఏం చేస్తోంది అని బండి సంజయ్ ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చాకనే అన్ని వర్గాల మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ది కేరళ స్టోరీ సినిమా డైరెక్టర్, నిర్మాతకు బెదిరింపులు కాల్స్ వస్తున్నాయని పేర్కొన్నారు. 14న కరీంనగర్‌లో నిర్వహిస్తోన్న హిందూ ఏక్తా యాత్రకు ది కేరళ స్టోరీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ వస్తున్నారని తెలిపారు.

# అట్టహాసంగా మహిళా పార్కు ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా విచ్చేసిన పర్యాటక మంత్రి ఆర్.కె.రోజా

## స్ఫూర్తి చాటుతూ మూడు కి.మీ. మేర ర్యాలీగా సాగిన వేలాది మంది మహిళలు

## భాగస్వామ్యమైన మంత్రి బొత్స, జడ్పీ ఛైర్మన్, ఎంపీ, ఎమ్మెల్సీలు, కలెక్టర్ తదితరులు

**విజయనగరం, మే8 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలోనే మహిళల కోసం ప్రత్యేకంగా రూ.92.58 లక్షలతో విజయనగరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిర్మించిన ప్రకాశం పంతులు మహిళా పార్కు ప్రారంభోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఆధునిక వసతులు, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు తదితర సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొచ్చిన పార్కును రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, విజయనగరం కార్పొరేషన్ పాలకవర్గ ప్రతినిధులు భాగస్వామ్యమయ్యారు. మహిళా పార్కు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియం నుంచి నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా సాగింది. మంత్రి ఆర్.కె.రోజా, డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, ఎంపీ ఇతర ప్రముఖులు ముందు నడవగా వేలాది మంది మహిళలు వెనుక ర్యాలీగా సాగారు. సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ నిర్వహించిన ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ బృందాలు ప్రత్యేక వాయిద్యాలు, గరగ నృత్యాలు, థింసా నృత్యాలతో చూపరులను ఆనందింపజేశారు. ఆనంద గజపతి ఆడిటోరియం నుంచి ప్రారంభమైన ర్యాలీ సింహాచలం మేడ, కోట జంక్షన్, మూడు లాంతర్లు జంక్షన్, గంట స్తంభం కూడలి మీదుగా ప్రకాశం పంతులు మహిళా పార్కు వరకు కోలాహలంగా సాగింది. అనంతరం అక్కడ రిబ్బన్ కత్తిరించి మంత్రి ఆర్.కె.రోజా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యానారాయణ, డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, ఎంపీలతో కలిసి పార్కును ప్రారంభించారు. అనంతరం ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, పిల్లల ఆట పరికరాలను, హోం థియేటర్లను పరిశీలించారు.

**వివిధ ప్రాజెక్టుల రాకతో జిల్లా ఖ్యాతి మరింత పెరిగింది : మంత్రి రోజా** ఈ సందర్భంగా పార్కు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ, అభిమానం వల్ల విజయనగరం జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని, దీని వల్ల జిల్లా ఖ్యాతి మరింత పెరిగిందని పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మెడికల్ కాలేజీ, గ్రీన్ ఫీల్డ్ హైవే, ఇతర ప్రాజెక్టులు జిల్లాకు మణిహారంగా నిలుస్తాయన్నారు.



సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు.

**అందరి సమన్వయంతో ముందుకెళ్తున్నాం : డిప్యూటీ స్పీకర్** అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారుల సమన్వయంతో, సహకారాలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. విజయనగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో,

గ్రామీణ పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన పనుల గురించి డిప్యూటీ స్పీకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, వరుదు కల్యాణి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, నగర మేయర్ విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, రేవతి ఇతర ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# అమరావతి పరిధిలో ఆర్-5 జోన్‌పై సుప్రీం కోర్టులో వచ్చేవారం విచారణ

**విజయవాడ,మే8.ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి పరిధిలోని ఆర్-5 జోన్ విషయంలో దాఖలైన ఫిర్యాదుపై వచ్చేవారం సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుంది.రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి ఎలక్ట్రానిక్ సిటీ నిర్మాణానికి కేటాయించిన భూమిని ఇళ్ళ స్థలాలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలను నిలుపుదల చేయడానికి నిరాకరిస్తూ ఏపీ హైకోర్టు గతవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాజధాని రైతులు సుప్రీం కోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ దాఖలు చేసారు.రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన భూములను ప్రభుత్వం ఒప్పందానికి విరుద్ధంగా కేటాయించడంపై స్టే విధించాలని సుప్రీం కోర్టును కోరారు.అమరావతి రైతుల పక్షాన కట్టా రాజేంద్రప్రసాద్ వర్సె ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పేరున దాఖలైన ఈ పిటిషన్‌పై వెంటనే విచారణ చేపట్టాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ముందు పిటిషనర్ తరపు న్యాయవాదులు స్పష్టం చేసారు.దీనిప స్పందించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పిటిషన్‌పై వచ్చే వారం విచారణను చేపడతామని ప్రకటించారు.సీఆర్డీఏ పరిధిలో అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాలను కేటాయించేందుకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇళ్ళ స్థలాల కేటాయింపు ఆర్-5 జోన్‌ఏర్పాటు చేసింది.ఈ జోన్ ఏర్పాటు.పేదలకు ఇళ్ళ స్థలాల కేటాయింపు అంశంపై అమరావతి రైతులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ ఉత్తర్వులపై ఇంటీరియమ్ స్టే ఇవ్వాలని ఏపీ హైకోర్టును రైతులు కోరారు.అయితే వారి పిటిషన్‌ను గత వారం ఏపీ హైకోర్టు కొట్టేసింది.దాంతో రైతులు గతవారంతంలో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసారు.దీనిపై వచ్చే వారం విచారిస్తామని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవి చంద్రచూడ్ సోమవారం ప్రకటించారు.

# రాబోయే ఎన్నికల్లో టిడిపికి ప్రజలే బుద్ధిచెబుతారు

## - రాష్ట్రపురపాలక మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న నవరత్నాల పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం-2వ పరిధిలోని పుల్లలచెరువు రోడ్డు, గాయత్రి దియేటర్ పలు ప్రాంతాలల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చే సమస్యలకు పరిష్కరించే విధంగా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గాయత్రి దియేటర్‌కు వెళ్ళే రహదారిలో ఉన్న విద్యుత్ పెద్దలైను తమ ఇండ్లపై ఉందని కాలనీ ప్రజలు మంత్రిదృష్టికి తీసుకురాగా వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఎఇని ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జగనన్న కాలనీ ద్వారా పేదోళ్ల ఇంటి కళ నెరవేర్చుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన అన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు ఏమి లేక చంద్రబాబు ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై విమర్శలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ కాలంలో అనేక స్కాంలు జరిగాయని వాటిపై విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసిందన్నారు. నాడు చంద్రబాబు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేశారని.. అందుకే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీని నామరూపాలు లేకుండా చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టి అడ్రస్ లేకుండా చేసేందుకు ప్రజలు సిద్ధం అవుతున్నారని, మరోసారి జగనన్నను సీఎం చేసుకోడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జడ్పటీసీ చేదూరి విజయభాస్కర్, సర్పంచ్ అరుణాబాయి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# చెరువులో చేపలు చనిపోవడంపై దర్యాప్తు

## - బాధితులను ఆదుకుంటాం

## - రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దొరబాబు

**కాకినాడ బ్యూరో, మే 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పెదా ్దపురం ఆర్బిపట్నంలో రాఘవమ్మ చెరువులో చేపలు మృతిచెందిన సంఘటనపై ఘటనా స్థలాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 70 టన్నులకు పైగా చేపలు మృతి చెందడంతో సంబంధిత విషయంపై మంత్రి సిదిరి అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం జరుగుతుందని చెరువులో విష ప్రయోగం వలన కానీ చుట్టు పక్కల ఫ్యాక్టరీ వ్యర్థజలాల వలన కానీ చేపలు మృతి చెందాయి అనే విషయాన్ని అధికారులు నిర్ధారించిన తర్వాత కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని దొరబాబు తెలిపారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి అనునిత్యం వాటిని పరిశీలించుకుంటూ మంచి లాభం వస్తుందని ఆశగా ఉన్న తరుణంలో గుర్తుతెలియని వ్యక్తులు కలుషిత వ్యర్థాలు కలపడం వల్లే తమ చెరువులో చేపలు చనిపోయాయని బాధితుడు ఆవేదన



# రైల్వే ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు, వెల్కమ్ కిట్ల అందజేత

**గుంతకల్లు రైల్వే, మే 8 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల, వినియోగదారుల రక్షణ, భద్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రతి రైల్వే ఉద్యోగి నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులను సక్రమంగా నిర్వర్తించాల్సి ఉంటుందని డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి అన్నారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసే ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. రైల్వే శాఖ జాతీయ స్థాయిలో, 2021లో గ్రూప్-సి, 2022 గ్రూప్-డి ఖాళీల భర్తీకై పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులలో 1850 మంది అభ్యర్థులకు గుంతకల్లు రైల్వే డివిజన్‌కు కేటాయించారు. ఏప్రిల్ 13న స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో జరిగిన మెగా రోజ్‌గార్ మేళలో 1200 మందికిగాను 550 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. మిగిలిన 650 మంది అభ్యర్థులకు సంబంధించిన నియామక పత్రాలను ఈ నెల 16 తర్వాత అర్హులైన అభ్యర్థులకు పంపిణీ చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు రైల్వే జోనల్ ఉన్నతాధికారులు, కీలకమైన భద్రతా విభాగాలైన ఇంజినీరింగ్, ఆపరేటింగ్ విభాగాలలో ముందస్తుగా 300 ట్రాక్ మెన్‌లతో పాటు మరో 300 పాయింట్స్ మెన్ పోస్టులను గుంతకల్లు డివిజన్‌కు కేటాయించారు. ఈ నేపథ్యంలో స్థానిక డిఆర్ఎం కార్యాలయం సమీపంలో కొత్తగానిర్మించిన రైల్వే క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగంలో అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి సంబంధించి రోజుకు వంద మందికి చొప్పున నియామక ప్రక్రియను పూర్తి చేసి, అందుకు సంబంధించిన వెల్కమ్ కిట్లను అందజేస్తున్నామని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, డిపిఓ సెల్వకుమార , ఆయా విభాగాల సంబంధిత అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పర్సనల్ బ్రాంచి విభాగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.



అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి


# ఎవరితోనో మాట్లాడించడం కాదు దమ్ముంటే నువ్వే చర్చకు రా

## చంద్రబాబుకు మంత్రి మేరుగు నాగార్జున సవాల్

**సచివాలయం,మే8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళిత సంక్షేమం గురించి ఎవరితోనో మాట్లాడించడం కాదు నువ్వు మనిషివైతే.. రాజకీయాల్లో కొనసాగాలని అనుకుంటే నువ్వే బహిరంగ చర్చకు రా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు సవాల్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే చర్యలు చేపడుతుంటే చంద్రబాబు నాయుడు రైతుల వద్దకు వెళ్లి బురద రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో ఇలాంటి ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు ఆయన ఎప్పుడూ కనీసం స్పందించిన దాఖలాల్లేవని ఆరోపించారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో కంటే వైసీపీ మూడున్నరేళ్ల కాలంలోనే దళిత సంక్షేమానికి ఎక్కువ నిధులు ఖర్చు చేసిందని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ గురించి మాట్లాడుతున్న చంద్రబాబు, లోకేష్‌కు దమ్ముంటే టీడీపీ హయాంలో ఎస్సీ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిపై చర్చించడానికి రావాలని కూడా నాగార్జున సవాల్ చేశారు. బహిరంగ చర్చకు ఎప్పుడు ఏ సమయానికి ఎక్కడికి రావాలన్నా తాము సిద్దమేనని ప్రకటించారు.

# దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడు : ఆచార్య సర్వోత్తమరావు

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** నవవిధభక్తి మార్గాలలో ఒకటైన దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడని తిరుపతి ఎస్వీవిశ్వవిద్యాలయం తెలుగు విశ్రాంత ఆచార్యులు కె. సర్వోత్తమరావు అన్నారు. సోమవారం అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షవహించి అన్నమయ్య-హనుమత్ కీర్తనలు అనే అంశంపై ప్రసంగించారు.శ్రీవారి అవతారమైన శ్రీరాముడు, హనుమంతుడు మధ్య దాస్య భక్తిని, శరణాగతిని తెలియజేస్తూ అన్నమయ్య పలు సంకీర్తనలు రచించారన్నారు. హనుమంతుడిని సేవకుడిగా, నమ్మినబంటుగా, బలశాలిగా,ధైర్యశాలిగా, వ్యాకరణవేత్తగా, పండితుడిగా అన్నమయ్య కీర్తించారని తెలిపారు.తిరుమలలోని అంజనాద్రిలోనే హనుమంతుడు జన్మించారని చెప్పేందుకు బలమైన ఆధారాలు ఉన్నాయన్నారు.అనంతరం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు నల్లన్న అన్నమయ్య-గ్రామీణ జీవనం అనే అంశంపై ఉపన్యసించారు. గ్రామీణ జీవితంలోని మాధుర్యాన్ని ,జానపదాలను, గ్రామాల్లోని సామెతలను, నానుడులను అన్నమయ్య తన సంకీర్తనల్లో పొందుపరిచారని వివరించారు. అన్నమయ్య సంకీర్తనల్లో పౌరాణిక అంశాలకు పెద్దపీట వేశారని ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అన్నమయ్య-పౌరాణికత అనే అంశంపై ప్రసంగించారు.తదనంతరం



సాయంత్రం తిరుపతికి చెందిన ఆర్.బుల్లెమ్మ బృందం సంగీత సభ, సీతాలక్ష్మీ బృందం హరికథా గానం వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు ఆకెళ్ల విభీషణ శర్మ ,అధికారులు, కళాకారులు,భక్తులు పాల్గొన్నారు.

# కులాన్ని చూసి ఓటేయ్యొద్దు - విలువలు గల జీవితంతో విజయాలు

## - ఎఎన్‌యు పూర్వవిద్యార్థి పోసాని కృష్ణ మురళి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే8, ప్రభాతవార్త:** సమాజంలో కులాభిమానం, ప్రాంతీయతత్వం, మతాభిమానం ఉండటం సహజమే అయినా కులాన్ని చూసి ఓటేయడం మంచి పరిణామం కాదని ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత, నటుడు, ఏపి ఫిల్మ్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి విద్యార్థులకు సూచించారు. యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల వార్షికోత్సవ వేడుకలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న వర్సిటీ పూర్వ విద్యార్థి అయిన పోసాని కృష్ణ మురళి మాట్లాడుతూ నైతిక విలువలు, వ్యక్తిత్వం విజయానికి బాటలు వేస్తాయని, సమాజంలో నిజాయితీగా ఉంటే విజయాలు వస్తాయన్నారు. నిజాయితీని మించిన అస్త్రం మరొకటి లేదన్నారు. ఒకరిని మోసం చేయాలనే ఆలోచనలో ఉండొద్దని అది నిన్ను నిర్వీర్యం చేస్తోందన్నారు. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ విద్యార్థులుగా ఉన్న మీకు సమాజంలో ఏం జరుగుతుందో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రతీ అంశంలో మీకు అవగాహన ఉంటుందన్నారు. నిజాయితీ విలువైన జీవితాన్ని ఇచ్చేందుకు



మాట్లాడుతున్న పోసాని కృష్ణ మురళి

దోహదపడతాయని పేర్కొన్నారు. చదువులు పూర్తిచేసుకుని సమాజంలోకి వచ్చే మీకు పౌరునిగా ఎలా ఉండాలో కనీస అవగాహన ఉండాలన్నారు. నీలాగ నువ్వుండు, ఇతరులను ఇబ్బంది పెట్టనంతకాలం నీ ఉన్నతి ఎక్కువగానే ఉంటుందన్నారు. ముప్పై ఐదేళ్ళ తర్వాత వర్సిటీకి వచ్చానని నేను ఇక్కడే ఎంఏ తెలుగు కోర్సు చేశానని, తన విద్యార్థి దశలో జరిగిన కొన్ని సంఘటనలు గుర్తుచేసుకున్నారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ కోర్సులు పూరిచేసుకుని జీవితంలోకి వెళ్తున్న విద్యార్థులు సమాజంలో మీ వ్యక్తిత్వాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రపంచం మీకై ఎదురుచూస్తుందన్నారు. అలాగే దేశంలో ఆయా రంగాల్లో మీ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అందుకు ఎక్కువ భాషలపై పట్టుసాధించాలన్నారు. భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఉన్నత నైతిక విలువలను ప్రదర్శించి లక్ష్యాలను సాధించాలన్నారు. సత్యంకోసం నిలబడాలని తద్వారా మీకున్న లక్ష్యాలు, మీ తలిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాలు నెరవేరుతౌయన్నారు.

వార్త


ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే ఈసూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.

- సాధి

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు!

పేదరికం, వ్యాధులు, ధనం వస్తూంటాయి, పోతూంటాయి. కానీ కీర్తి, జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే కాలం, యవ్వనం, పరువుపోతే రావు. ఇక పాపపుణ్యాలు నీడలా వెంటవస్తాయని పెద్దలంటారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణేకాదు వేషభాషల పట్ల కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలి ప్రతినిత్యం వెయ్యికళ్ళ గమనిస్తుంటాయనే జంకు,భయం వారిలో ఉండేవి. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు.నేరచరితుల పక్కన కూర్చోడానికి కూడా భయపడేవారు. ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్ని రంగాలతోపాటు రాజకీయరంగంకూడా కలుషితమైపోతున్నది. నేరచరితులు రాజకీయాల్లో ప్రవేశించకుండా అటు అత్యున్నత న్యాయస్థానం, ఇటు ఎలక్షన్ కమిషన్ ఇంకెందరో ప్రజాస్వామ్యవాదులు ఎన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నా నిరోధించలేకపోతున్నారు. ఎప్పటికప్పుడు పెరిగిపోతూనే ఉన్నాయి. నేరచరితులకు టిక్కెట్లు ఇవ్వకూడదని వివిధ పార్టీనేతలు చెప్తున్న మాటలు ఆచరణరూపం దాల్చడం లేదు. రానురాను ఈసంస్కృతి పెరిగిపోతుండడానికి దేశంలోనూ, వివిధరాష్ట్రాల్లోనూ ప్రజాప్రతినిధుల సభల్లో పెరిగిపోతున్న నేరచరితుల సంఖ్య అద్దంపడుతున్నది. ఈ పార్టీ ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసి అయినా పిలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో వారు నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాట పోరాటంలో చేయకూడని,చేయరాని పనులు చేస్తున్నారు. 'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల నాటి సూక్తిని అమలు చేస్తూ అనేక మంది నేరస్తులు బరిలోకి దిగుతున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా ఎన్నికల్లో కోట్లాది రూపాయలు వెదజల్లుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలలేం. అలాగే నేరసంస్కృతి ఉన్న వ్యక్తులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడలేమనే విషయం అందరికి తెలిసిందే. కానీ దీనిని నిరోధించలేకపోతున్నారు. 2004లో 15వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 24శాతం సభ్యులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండేవి. 2009 16వ లోక్‌సభలో ఆ సంఖ్య మరో ఆరుశాతం పెరిగి 30 శాతానికి చేరింది. 2014లో లోక్‌సభ ఎన్నికల్లో ప్రభుత్వం మారిన తర్వాత గుణాత్మక మార్పు వస్తుందని ఆశించినా నిరాశే మిగిల్చాయి. 2019లో జరిగిన 17వ లోక్‌సభలో నలభైమూడుశాతానికి క్రిమినల్ నేపథ్యం ఉన్న సభ్యులు చేరుకున్నారు. అవినీతికి, నేరప్రవృత్తికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ కాలంలో కూడా నేరచరితులు పెరుగుతూనే ఉన్నారు.మొత్తం డెభ్బైమంది సభ్యులు ఉండే ఢిల్లీ శాసన సభలో 2015 ఎన్నికల్లో ఇరవైనాలుగు మంది నేరచరిత్ర ఉన్నవారుగెలిస్తే ఆతర్వాత జరిగిన ఎన్నికల్లో అది 42కు పెరిగింది. సుప్రీంకోర్టు ఆ మధ్య తన తీర్పులో రాజకీయ పార్టీలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు సూచించింది. రాజకీయపార్టీలు తమ వెబ్‌సైట్‌లో నేరచరిత్ర ఉన్నవారు వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేసింది.పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను తెలపాలని ఆదేశించింది. అలాగే నేరచరిత్ర ఉన్న వ్యక్తులు నామినేట్ చేయాల్సివస్తే అందుకు రాజకీయ పార్టీలు సరైన కారణాలు చూపగలగాలని కూడా స్పష్టం చేసింది.పార్టీలు ఇచ్చిన సమాచారాన్ని సామాజికమాధ్యమ వేదికలతోపాటు ఒకస్థానిక భాష, ఒక జాతీయ వార్తాపత్రికల్లో ప్రచురించాలని, వీటిని పాటించడంలో విఫలమైతే కోర్టు ఆదేశాలను ధిక్కరించినట్లుగా భావించి ఇసి నోటీసు జారీ చేయాలని పేర్కొన్నది. ఇలాంటి చర్యలుఎన్ని తీసుకున్నా నేరస్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించలేకపోతున్నారు. గత యేడాది దేశ అత్యున్నత రాష్ట్రపతికి జరిగిన ఎన్నికల్లో ఓటేసిన వారిలో నలభైనాలుగు శాతం మందిపై క్రిమినల్ కేసులున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఏదిఏమైనా కులం, డబ్బుతోపాటు నేరచరిత్ర కలిగిన వారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బును తిరిగి రాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఉండగలుగుతాడా? తదితర అంశాలు ఆలోచిస్తే ప్రజాస్వామ్యం ఏమేరకు వర్ధిల్లుతున్నదో అర్థమవుతుంది. రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండా ఆదర్శ విధానాలు, నీతి నిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి. తాము చేసిన తప్పులు తమను ఎక్కడ భూస్థాపితం చేస్తాయో నన్నే అనుమానంతో పదవీవ్యామోహంలో భయపడిపోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదా యాలను మంటగలిపి రాజకీయ పార్టీలు ఈ సంకుచిత సంప్రదాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. వీటన్నింటికి ప్రజా చైతన్యమే పరిష్కారంగా చెప్పొచ్చు. అధికార దర్పంతో అహంకార వైఖరితో తాము ఏమి చేసినా చెల్లిపోతుందనే నేరచరితులను రంగంలోకి తెస్తున్న పార్టీలకు, నేతలకు గుణపాఠం చెప్పాలి. ఏ పార్టీలో ఉన్న నేరస్తులందరిని తిరస్కరించాలి. అందుకు ప్రజలనుమేలుకొల్పి జాగృతులను చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులందరిపై ఉంది.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడడం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణ మహర్షి

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది.



రామకృష్ణ పరమహంస

# కాంగ్రెస్‌తో కలిసేదెవరు! కలిసొచ్చేదెవరు?

**కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా భావించే రాహుల్‌గాంధీకి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆ పార్టీ భవితవ్యం గురించి ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉన్నా దానిని నిలబెట్టుకునే సామర్థ్యం, సిద్ధాంతబలం ప్రస్తుత కాంగ్రెస్‌కు లేదనే భావన ప్రస్తుత నేతల్లో ఉంది. కొంత మంది వృద్ధ నాయకులు తనువు చలించగా, మరికొంత మంది అధికారంలో లేని కాంగ్రెస్‌లో ఉండడం దండగ అని భావనలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ వదులుకుంటే దాన్ని సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకి కట్టబెట్టడం గుడ్డిలో మెల్ల. అయితే ఆయన సొంత రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనం పట్టంకడితే తప్ప కాంగ్రెస్ పార్టీ, ఖర్గేల పరువు నిలబడేటట్లు లేదు.**

వరిగొండ నవీన్ కుమార్

విపక్షాల బలహీనతే నరేంద్రమోడీకి బలమని ప్రముఖ చరిత్రకారుడు, సామాజిక విశ్లేషకుడు రామచంద్రగుహ ఏనాడో చెప్పారు. దాదాపు ఇదే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకుడు ప్రశాంత్ కిషోర్ కూడా చెప్పారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న వేళ దానికి కాయకల్ప చికిత్స చేసేందుకు ఆయన స్వయంగా చేసిన ప్రతిపాదనలను అప్పట్లో కాంగ్రెస్ అధిష్టాన వర్గంలో కొంత మందికి రుచించలేదు. సరిగ్గా కాంగ్రెస్ ఓటమి పాలై అందులోని సీనియర్‌లంతా ఒక్కొక్కరుగా దూరమవుతున్న వేళ ఆయన కాంగ్రెస్‌కు తులసి తీర్థం పోయాలని సంకల్పించుకున్నా కాంగ్రెస్ పార్టీలోకి ఆయనను కొందరు అనుమతించలేదు. ఆనాటి నుంచి ఆ పార్టీ రోజురోజుకీ మరింత బలహీనపడుతూనే ఉంది. దీనికంతకూ కారణం అధికారంలో లేకపోవడం, పదవులు అనుభవించిన వారంతా ఆ పార్టీని వదిలివెళ్లిపోవడం. అధికారం ఎక్కడుంటే అక్కడ సంపన్న రాజకీయ వేత్తలు చేరిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వెన్నుదన్ను కూడా లేదు. గత తొమ్మిదేళ్లుగా దేశరాజకీయాలు మోడీ చుట్టూ తిరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా భావించే రాహుల్‌గాంధీకి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆ పార్టీ భవితవ్యం గురించి ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉన్నా దానిని నిలబెట్టుకునే సామర్థ్యం, సిద్ధాంతబలం ప్రస్తుత కాంగ్రెస్‌కు లేదనే భావన ప్రస్తుత నేతల్లో ఉంది. కొంత మంది వృద్ధ నాయకులు తనువు చాలించగా, మరికొంత మంది అధికారంలో లేని కాంగ్రెస్‌లో ఉండడం దండగ అని భావనలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ వదులుకుంటే దాన్ని సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకి కట్టబెట్టడం గుడ్డిలో మెల్ల. అయితే ఆయన సొంత రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనం పట్టంకడితే తప్ప కాంగ్రెస్ పార్టీ, ఖర్గేల పరువు నిలబడేటట్లు లేదు. అందుకే అక్కడ కాంగ్రెస్ చావోరేవో తేల్చుకోవాలనే స్థాయిలో పోరాడుతోంది. అప్పుడే కాంగ్రెస్ వచ్చే యేడాది జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నిలదొక్కుకుని బతికి బట్టకట్టకలదు. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్ పార్టీ మాయమైపోతుందని ఎవరూ విశ్లేషించలేరు. కాగా జనామోద నిర్ణయాలు తీసుకున్నా, తీసుకోకపోయినా అధికార పీఠం మీద మోడీ బాగా నిలదొక్కుకున్న పరిస్థితుల్లో విపక్షాల ఐక్యత ఎంతో అవసరం. కానీ ఏ రెండు పార్టీల చెలిమి చూసినా పొత్తు పొసగని నైజమే కనపడుతోంది. వివిధ రాష్ట్రాల్లో రాజ్యమేలుతున్న ప్రాంతీయ పార్టీలు మాత్రమే కేంద్రంలోఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రయత్నిస్తున్నాయి. ఎవరికి వారే మోడీ పాలనపై సవాళ్లు విసురుతున్నారు. కానీ నలుగురినీ కలుపుకుని రావడంలో వారంతా



విఫలమవుతున్నారు. కాంగ్రెస్ మినహా మిగిలిన విపక్షాలు కలిస్తేనే మోడీని ఇంటికి పంపేయవచ్చని కొన్ని పక్షాలంటే, బిఆర్‌ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుమాత్రం కాంగ్రెస్‌ను కలుపుకొని వెళ్లాల్సిన అవసరం ఉందని అంచనా వేస్తున్నారు. మోడీ పీఠం కదిలించాలంటే కాంగ్రెస్ ఆసరా కావాల్సిందేనని ఆ దిశగా అడుగులు వేసి అధికారం కోల్పోయిన నేతగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు చరిత్రలో మిగిలిపోయారు. 1983లో కాంగ్రెస్‌పార్టీ అవినీతి పాలనకు వ్యతిరేకంగా పుట్టినపార్టీ తెలుగుదేశం. కానీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేశారనే కోపంతో మోడీ వ్యవహారశైలిని వ్యతిరేకించి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రా ప్రజలు సమ్మతించలేదు. అందుకే గత ఎన్నికల్లో రాహుల్ గాంధీతో అంటకాగేందుకు సిద్ధమైన చంద్రబాబును పనిగట్టుకొని ఓడగట్టారు. అందుచేత ఆయన తన నిర్ణయమే తనను అధికారానికి దూరం చేసిందని గ్రహించి, ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ పార్టీతో అంటీముట్టనట్లు వ్యవహరించారు. అయినా ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ ఊసే ఎత్తలేదు. కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, ఇప్పటి మోడీ ప్రభుత్వ పాలనకూ పెద్ద తేడా కనపడదు. కానీ అప్పటి కాంగ్రెస్ పెత్తనానికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ అదే కాంగ్రెస్‌తో చేరి మోడీ మీద పోరాటం చేసిన విషయం ఒక చారిత్రక రాజకీయ తప్పిదంగా మిగిలిపోయింది. ఆనాటి రాజకీయ కాకలో చంద్రబాబు మోడీ మీద ఎన్నో కువిమర్శలు చేశారు. అప్పటి నుంచీ ఎన్నో సార్లు మోడీని ప్రసన్నం చేసుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు.దానికి కొనసాగింపుగా వచ్చే యేడాది ఆంధ్రప్రదేశ్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల ముందస్తు వ్యూహంలో భాగంగా చంద్రబాబు తాజాగా ఇప్పుడు మోడీ విధానాలకు అనుకూల ప్రసంగాలు చేశారు. అంటే మోడీ పట్ల సానుకూల దృక్పథంలో ఉన్నారన్నమాటే. ఇక విపక్షాలను ఐక్యపరచాలనుకున్న ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తాజాగా ఆపార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చి దాదాపు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానన్న సంకేతాలు ఇచ్చారు. రాజీనామాను ఉపసంహరించుకున్నా ఆయనకు రాజకీయాలపట్ల శ్రద్ధ తగ్గిపోతోందన్న విషయం ఇటీవల మహారాష్ట్రలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు కళ్లకు కట్టినట్లు చెబుతున్నాయి. మోడీపై ఒంటికాలి మీద లేచిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నిశ్శబ్ద పోరాటం మీదనే నమ్మకం పెట్టుకున్నట్లున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం కాంగ్రెస్‌తో కలిసి ఉన్నారు. ఒకరి చల్లని చూపులు మరొకరి మీద ఉంటాయి. మరోపక్క బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కూడా మోడీని వ్యతిరేకిస్తూ సొంత వ్యూహంతో ముందుకు కదిలారు. ఎవరికారణాలు వారికున్నాయి. వీరంతా కలవడమెప్పుడు? మోడీకి వ్యతిరేకంగా అశేష దేశ ఓటర్లను ఏకం చేయగలిగేది ఎప్పుడు? వ్యూహకర్తలు, అనుభవజ్ఞులు లేని కాంగ్రెస్‌కు మేలుకొలుపు కావాలంటే కర్ణాటక ఎన్నికలే దిక్సూచి కాగలవు. ●

# బిఆర్‌ఎస్ భవిష్యత్తుకు అక్కడే పునాది!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారత రాష్ట్ర సమితి స్థాపించి 'అబ్ కి బార్‌కిసాన్ సర్కార్' నినాదంతో తెలంగాణ గడ్డ నుండి సుజల దృశ్యం ఆవిష్కరణకు సింహం బయలు దేరింది. రైతు రాజ్యం నిర్మించేందుకు అవసరమైతే బొంతపురుగును ముద్దాడు తాడనే నమ్మకం మహా జనులకు కలిగింది. దేశంలోని విద్యావంతులు, మేధావులు, కవులు, కళాకారులు, కార్మిక, కర్షకలోకం ఎర్రతివాచివేసి జాగృతం చేస్తుంది. దేశం బాగుపడాలంటే బిజెపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందని మరట్వాడా విశ్వసిస్తుంది. మహారాష్ట్రలో ఏర్పాటు చేసి మూడు బహిరంగ సభలను విజయవంతం చేసి మరాఠీల గుండెను ముద్దాడింది. కేంద్రంలోని మోడీ సర్కార్, బిజెపిరైతు వ్యతిరేక విధానాలు కర్షకలోకాన్ని విచ్ఛిన్నం చేస్తూ ప్రత్యామ్నాయం లేదని, విర్రవీగుతున్న తరుణంలో కెసిఆర్ నాయకత్వంలో దేశ భవిష్యత్‌కు విస్తరించాలని జాతి స్వాగతిస్తున్నది. దేశ రాజకీయాల్లో సిఎం కేసిఆర్ అరంగేట్రం చేయడం మహారాష్ట్రకో బదల్నా కెసిఆర్ జరూప్ ఆనా అన్నట్లుగా ప్రతి సభా విజయవంతం అయింది. మరాఠి ప్రజల అభిమతం నూతన చరిత్రకు నాంది పలికింది. గొప్ప రాజనీతిజ్ఞుడైన కెసిఆర్‌లో సమకాలీన సమస్యలపై అవగాహన, విషయ పరిజ్ఞానం, అన్ని భాషల్లో ఆయనకున్న ప్రావీణ్యత అసాధారణం. ప్రజాస్వామ్య రాజకీయాల్లో ప్రసంగాలకు ఎంత ప్రాధాన్యం ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశ రాజకీయాల్లోకి వస్తే తమ జీవితాలు బాగుపడుతాయనే విశ్వాసం, ప్రపంచ దేశాలు అబ్బురపడేలా తెలంగాణ ప్రభుత్వ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుదేశానికి స్ఫూర్తి దాయకంగా నిలిచాయి. పాలకులకు ముందుచూపు లేని కారణంగా 75ఏళ్ల అమృత మహోత్సవంలో దేశం అన్ని రంగాల్లో వెనుకబడింది. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం ఒక్కటి కాదు అన్ని రంగాల్లో పాతాళలోకంలో పేరుకు




పోయింది. దేశంలో రాజకీయాలు చేయడానికి కాదు, గుణాత్మక మార్పుల కోసం బిఆర్‌ఎస్ పుట్టింది. అంబేద్కర్ లాంటిమహాను భావునికి జన్మనిచ్చి మరట్వాడా గడ్డలో నాందేడ్ వేదికగా బిజెపి అరాచకాలను ఎండగట్టి, దేశానికి అన్నంపెట్టే రైతన్నలపై సవతి ప్రేమ కురిపిస్తున్న మోడీ సర్కార్ విధానాలను ప్రశ్నించారు. కాందార్ సభలో స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురడమే లక్ష్యంగా అన్ని జిల్లాపరిషత్‌లో పోటీ చేస్తుందని ప్రకటించడంతో నియామకాలే ఏజెండాగా సాగిన ప్రసంగంతో మహా ప్రజలు రైతుల కిస్మత్ కోసం కెసిఆర్‌కు అవకాశం ఇవ్వాలని అభివాదం చేశారు. ఇప్పటిదాకా చేసింది ఓట్ల రాజకీయాలే కదా? తెలంగాణలో అమలు అవుతున్న రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్ పథకాలు ప్రవేశపెట్టితే మహారాష్ట్రలో బక్క మనిషి అవసరం లేదుకదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. రైతును రాజు చేస్తానని, రైతు ఆదాయం రెట్టింపు చేస్తానని ఉత్తర ప్రగల్భాలు పలికి రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెచ్చి 750 మంది రైతుల ఉసురు పోసుకున్నది. కెసిఆర్ తిరగబడే సరికి చట్టాల బిల్లు విరమించుకుంది. ఆ కాస్త మెరుగుగా ఉన్న రైతన్నల మీటర్ల పేరుతో నడ్డి విరిచింది. అమెరికా, చైనా కంటే కూడా భారత్‌లో ఉన్నంత సాగు యోగ్యమైన భూమి ప్రపంచంలో ఎక్కడా లేదు. కానీ దేశంలో అన్నీ వున్నా అల్లుడినోట్లో శని ఉన్నట్లు కాంగ్రెస్, బిజెపి దొందు దొందే అన్నట్లు ఒకరు అంబానీ భక్తులు, మరొకరు అదానీ భక్తులు.మహారాష్ట్రలో భారీ బహిరంగ సభలు ఒకటిని మించి ఒకటి విజయవంతంకావడం, ఔరంగాబాద్ వేదికకు వచ్చిన ప్రభంజనం చూస్తుంటే 54ఏళ్ల కాంగ్రెస్‌తో 14ఏళ్ల బిజెపితో గోసపడ్డట్టు వారి ఆక్రోశం ఒకవైపు, కనబర్చిన ఉత్సాహం చూస్తే ఆవేదన అర్థంఅవుతున్నది. మహారాష్ట్రలో పుట్టే కృష్ణా,గోదావరి నదులను ఉపయోగించుకోవాలన్న ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. నేతలకు చిత్తశుద్ధి ఉంటే ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉండి పేలవమైన సీట్లకు పరిమితమై దిగజారి బిజెపి ఎందుకోసం విషం చిమ్ముతుందో అర్థం చేసుకోలేనంత వెనుకబడి మహా ప్రజలు లేరు. ఆయన ప్రయాణం మొదట పరాజయాలతోనే మొదలై ప్రజల సమస్యలను నిశితంగా అర్థం చేసుకుని మళ్లీ వాటిని వారికే సులువైన మాటల్లో వినిపించడం కెసిఆర్ ప్రత్యేకత. మహా గురించి ఇప్పటికీ కెసిఆర్‌కు ఉన్నంత అవగాహన, ప్రత్యర్థులను ఎదుర్కోవడంలో ఆయన చూపించగల తెగువ ఉన్న నాయకులు మరెవరూ లేరని నమ్మి, మహారాష్ట్ర ప్రజలు అడుగడుగునా పలికిన నీరాజనాలే నిలువెత్తు నిదర్శనం. ●

# మావోల లక్ష్యం రాజ్యం వీరభోజ్యమా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కార్మికదినోత్సవమైన మేడే పూర్వసంధ్యలో ఆదివారం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా దామ్రేచా, మన్నెరాజారాం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుల అహరిదళ కమాండర్ బిట్లు అడవి మాధవితోపాటు, శ్రీకాంత్, వాసు అనే మరోఇద్దరు మావోయిస్టులు మరణించారు. వీరిపై రూ.38 లక్షల రివార్డు ఉన్నట్టు సమాచారం. ఇటీవల సాయినాథ్ అనే విద్యార్థి హత్యకు వీరు కారకులని,అలాగే రోడ్డునిర్మాణ యంత్రాల దగ్ధంతోపాటు మరెన్నో నేరాలలో వీరునిందితులని తెలుస్తోంది. మహారాష్ట్ర నక్సల్స్ వ్యతిరేక ప్రత్యేక విభాగం సి-60కి చెందిన జవాన్లు, కమాండోలు ప్రాణహిత నదిపరిసర ప్రాంతాల్లో గాలింపు జరుపుతున్న సందర్భంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలం నుంచి పోలీసులు ఆయుధాలు, ఇతర సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.ఏ రకంగాచూసినా ఈ సంఘటన మావోలకి నిరాశజనకమైనది. ఈ జిల్లాలో గతంలోనూ మావోయిస్టులకు భారీ నష్టం జరిగింది. మొన్నటికి మొన్న ఏప్రిల్ 1న ఇదే జిల్లాలో కీలక మావోయిస్టు ఎన్‌కౌంటరయ్యాడు. 2021 సంవత్సరం శీతాకాలం నవంబర్ 13న జరిగిన భారీఎన్‌కౌంటర్‌లో ఏకంగా మావోయిస్టు కేంద్ర కమిటీ (సిసి) సభ్యుడు,సాయుధ దళాలకు మార్గదర్శనం చేసే తేలేతుమ్డేతోపాటు మొత్తం 27మంది మరణించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన ఈ ఎదురు కాల్పుల్లో అటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కీలక మావోయిస్టులు కూడా మరణించారు. మరెందో గాయపడ్డారు. పెద్దసంఖ్యలో ఆధునిక ఆయుధాలను కోల్పోయారు. అలా మావోయిస్టులకు అపార నష్టం జరిగింది.ఆర్థిక వనరులు, మానవ వనరుల నష్టం చోటు చేసుకుంది. ఈ క్రమంలో భద్రతా బలగాలకూ నష్టం జరిగింది. ఈ రకమైన దృశ్యాలు దండకారణ్యం అనుకుని ఉన్న రాష్ట్రాల్లో అటవీ ప్రాంతాల్లో అగుపిస్తాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లా అరన్‌పూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఐఈజి మందుపాతర పేల్చి పదిమంది పోలీసులను బలిగొన్న విషయం విదితమే. బీహార్, జార్ఖండ్‌లలోనూ మావోయిస్టులు హింస రచనను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా జార్ఖండ్‌లో ఐదుగురు కీలక మావోయిస్టులు ఓ ఎన్‌కౌంటర్‌లో కన్నుమూశారు.వారిఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోనూ ఇవే దృశ్యాలు అగుపిస్తున్నాయి. గత డిసెంబర్‌లో ఒడిశా కొందమాల్ జిల్లాలో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు (ఏఓబి) ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లోని పుట్టపాడు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణలోని చర్లలోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్ (ఎల్ఓసి) కమాండర్ మడకం ఎర్రయ్య అలియాస్ రాజేశ్‌తోపాటు మరో మావోయిస్టు మరణించాడు. రాజేశ్ ఛత్తీస్‌గఢ్‌కు చెందినప్పటికీ చాలా కాలంగా భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో పనిచేస్తున్నాడు. ఇతను మందుపాతరల తయారీ, అమర్చడం, పేల్చడంలో దిట్ట అని తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఛత్తీస్‌గఢ్, అరుణ్‌పూరీలో మందుపాతర పేల్చినఘటనకు సంబంధించి తాజాగా పోలీసులుముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేశారు. వారు నేరాన్ని అంగీకరించారని పోలీసులు పేర్కొన్నారు. ఇలా పోరాడుతూ తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధించాలన్నది వారి లక్ష్యం. రాజ్యం వీరభోజ్యం అన్న మాట వారిలో బలంగా నాటుకుంది. అందుకే దశాబ్దాలుగా సాయుధ తిరుగుబాటుకు సంపూర్ణ సన్నాహాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు.వారిదే వీరభోజ్యం అన్న విషయం విదితమే.మరి మావోయిస్టుల రాజ్య కాంక్ష, వీరభోజ్యం ఆశఇలా ఆయుధం ద్వారా, సాయుధ పోరా టం ద్వారాసాధ్యం కాదని గత చరిత్ర తాజాఅనుభవాలు, వర్త మాన పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. అయినా సాహసించి తాము విశ్వసించిన మార్గంలో శతాబ్దం క్రితం చైనాలో మావో మహాశయుడు ఆచరించిన మార్గం ఇక్కడ భారత్‌లోనూ శిరోధార్య మని గుడ్డిగా నమ్మి మావోయిస్టులు ఎంతో తెలివైన చురుకైన తమ వారిని కోల్పోవడం,అదే సమయంలో భద్రతా బలగాలను, పోలీసులను బలితీసుకోవడం ఏమాత్రం భావ్యంకాదు. ఈ చర్యలు వర్తమాన కాలానికి అసలు 'సింక్' కావడం లేదు. ఇసుమంత ప్రయోజనం చేకూరడం లేదు. మరలాంటప్పుడు ఇంతటి వెచ్చటి నెత్తురు వృధాగా నేల పాలు ఎందుకు కావాలి?అందరూ ఆలోచించాల్సిన అంశం. నిశితంగా పరిశీలించాలి. దేశం స్వాతంత్ర్యం పొందాక అనేకానేక ఆకాంక్షలతో వివిధ ప్రాంతాల్లో సాయుధ పోరాటాలు,ఉద్యమాలు, తిరుగుబాట్లు జరిగాయి. కానీ ఏదీ విజయవంతం కాలేదు.కారణం ప్రతి ఐదుసంవత్సరాలకోసారి ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వాన్ని నిర్ణయించుకుంటున్నారు. దీన్ని కాదని మరోదారిలో, మాయదారి దారిలోపయనిద్దామని ఎందరో ఉసిగొల్పినా అవన్నీ తాత్కాలికంగా కనిపించి కనుమరుగయ్యాయి. ఇప్పుడు మావోయిస్టులు ఏ సిద్ధాంతాల పునాదిపై సమసమాజం నిర్మిస్తామని చెబుతున్నారో అదో అదే సిద్ధాంతం ఇరుసుగా ఉమ్మడి భారత కమ్యూనిస్టు పార్టీ 1947-51 ప్రాంతంలో తెలంగాణలో, మరి కొన్నిచోట్ల భీకర పోరాటం చేసింది. గెరిల్లా దళాలను నిర్మించింది. పటాలాలను ఏర్పాటు చేసింది. అయినా రాజ్యాధికారం చేపట్ట లేకపోయింది. చివరికి ప్రజాస్వామ్య పంథాలో ఎన్నికల్లో పోటీ చేసినా అధికారాన్ని అందుకోలేకపోయింది.ఆ కుదురులోంచే వచ్చిన మావోయిస్టులు అర్థశతాబ్దం తరువాత ఇప్పుడు ఆ పద్ధతిలో ఎలా రాజ్యాధికారం చేపడతారు? పైగా కాలమాన పరిస్థితులు అనూహ్యంగా మారాయి.ప్రపంచ పరిస్థితులు,శ్రామిక ప్రజల జీవితాలు, జీవన విధానం ఊహాకందని రీతిలో మార్పుచెందాయి. ఈ నేపథ్యంలో తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం ఎలా లభిస్తుంది? ఇది కోటి రూకల ప్రశ్న. సిద్ధాంతం పేరగాక జాతుల పేర తమకు ప్రత్యేక దేశంకావాలని, ఈ దేశం నుంచి విడిపోతామని పోరుబాట పట్టిన పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో మావోయిస్టులతోపాటు అందరికీ తెలుసు.ఖలిస్థాన్ కోసం తాజాగా తీవ్రంగా ప్రయత్నించిన అమృత్‌పాల్ సింగ్ నెలరోజుల పాటు పంజాబ్ పోలీసులను ముప్పుతిప్పలు పెట్టినా తరువాత లొంగిపోయాడు. అరెస్టు అయ్యాడు. ఆదర్శ నాయకుడిగా భావించిన జర్నైల్‌సింగ్ భారత బలగాల చేతిలో హతమైన సంగతి తెలిసిందే. ఈశాన్యరాష్ట్రాల్లో క్రమశిక్షణ గల,సాయుధ సంపత్తిగల సైన్యం గల గ్రూపులు,పార్టీలు అనేకం ఉన్నా ఆయా సందర్భాల్లో సంచలనాలు సృష్టించినా అంతిమంగా శాంతిమార్గం పట్టిన సంగతి, జనజీవన స్రవంతిలో కొనసాగుతున్న విషయం విదితమే. ఇక శ్రీలంకలో ప్రత్యేక తమిళ ఈలం కోసం భయంకరంగా సాగిన యుద్ధం ఆ ఛాయలు పొరుగున ఉన్న తమిళనాడులో బలంగా కనిపించినా చివరకు ఆపోరు చల్లారిపోయింది.ప్రత్యేకదేశం రాజ్యంవీర భోజ్యం అన్న తీవ్రమైన కాంక్ష కలగానే మిగిలిపోయింది.ఈ తమిళ ఈలం నుంచి నక్సలైట్లు వర్ధమాన మావోయిస్టులు ఆయుధ శిక్షణపొంది, మందుపాతరలు తయారు చేయడం, పేల్చడం నేర్చుకుని దశాబ్దాలుగా ఆచరణలో పెడుతున్నా మావోయిస్టులకల నెరవేరే అవకాశం ఇసుమంత కూడా కనిపించడం లేదు.సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లాలోని అడవిలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కీలక మావోయిస్టులు మరణించారు.వీరిపై భారీ మొత్తంలో రివార్డు ఉందని పోలీసు అధికారులు చెప్పారు. ఇలా ఎన్నో ఉదాహరణలు, అనుభవాలు కళ్లెదుట కనిపిస్తున్నా ప్రపంచంలో శక్తిమంతమైన దేశంగా రాజ్యంగా భారతదేశం వేగంగా ఎదుగుతున్న వైనం గమనిస్తున్నా మావోయిస్టులు మాత్రం ఇలా మొండిగా పిడివాద ధోరణిలోరాజ్యభోజ్యం అనుభవించడానికి ఆయుధాలు ఎక్కుపెట్టడం ఏవిధంగా ఆహ్వానించదగ్గ చర్య అనిపించుకుంటుంది?. ●

# ప్రజావాక్కు



## మంత్రులు ఆత్మవిమర్శ చేసుకోవాలి!

భోగాపురం విమానాశ్రయం విషయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారి ద్వంద్వ వైఖరిపై పత్రికలు వాస్తవాలు ప్రచురిస్తే మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాల నాయుడు ఆపత్రికలపై పసలేని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. గత ప్రభుత్వంలోనే విమానాశ్రయానికి భూసేకరణ జరిగింది. అప్పుడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి ఎన్నో అడ్డంకులు సృష్టించిన వైనం మంత్రులు విస్మరించడం, వారు పదవుల కోసం ఆత్మవంచన చేసుకోవడమే! వాస్తవానికి రాష్ట్రంలో పత్రికలపై కక్షసాధింపు,వివక్ష చూపిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. అధికార వేదికలపై నుంచి తమ పాలనలో లోపాలు ఎత్తి చూపుతున్న పత్రికలపై ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు ఎవరూ అడ్డుకోలేరు. ఈ వాస్తవాన్ని పాలకులు అర్థం చేసుకోకపోతే తగినమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. అధికారం శాశ్వతం కాదు. పత్రికాస్వేచ్ఛ శాశ్వతం, అజరామరం!

**-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా**

## అంతిమ ఘడియలు!

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పైచేయి కోసం అధికార పార్టీ సీనియర్ నేతల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. సవాళ్లు, ప్రతి సవాళ్లు ఏడుపులు పెడబొబ్బలతో మీడియా ముందు వాపోతున్నారు. జగన్‌ని నమ్మి మోసపోయామని, నష్టపోయామని గగ్గోలుపెడుతున్నారు. పాలనా వ్యవహారాల్లో మితిమీరిన జోక్యం,అవినీతి పర్యవసానమే ఈదుస్థితికి ప్రధాన కారణం, ముఖ్యమంత్రి ప్రజల సమస్యలను గాలికి వదిలేసి వీధికెక్కిన నేతలను పిలిచి పంచాయతీలు చేయడం దైనందిన కార్యక్రమంగా మారింది. ప్రజల నమ్మకం వమ్ము అయింది.

**-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద,కృష్ణాజిల్లా**

## కుట్రలు, కుతంత్రాల పునాదుల పార్టీ!

సొంత పార్టీనేతలే కుట్రలు చేస్తున్నారని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వాపోతున్నారు. అసలు ఆ పార్టీ పుట్టుకే పెద్ద కుట్ర పూరితం.కుటుంబంలో కుట్రలు,హత్యల్లో కుట్రలు, కోడికత్తి కుట్ర ఆపై వైద్యంలో కుట్ర,నారాసుర రక్తచరిత్రలో కుట్ర? ఆయనెవరో పార్టీ కార్యకర్త సుబ్బారావు గుప్తా ఇదే విషయాలు చెబితేవారిని చిత్రహింసలకుగురిచేశారు.ఇంకాగొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరుకోవడం ఎందుకు?సొంత పార్టీలోనే కుట్రలు, కుతంత్రాలుంటే పార్టీ భవిష్యత్తు మాటే మిటి? పార్టీనేతలే ఒకరినొకరు నమ్మకంటే ఇకప్రజలు ఎలా నమ్ముతారు.

**-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం**

## మంత్రుల వ్యాఖ్యలు అర్థరహితం!

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతున్నారు.ముఖ్యమంత్రి కానీ,మంత్రులుకానీ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం ఎన్ని విధాలా ఆదుకుంటుందని మనోధైర్యం రైతులకు కల్పించవలసిన తరుణంలో మొహం చాటేశారు. గత మార్చిమాసంలో అకాలవర్షాలకు జరిగినపంటనష్టం అంచనాలు ఇంతవరకు పూర్తికాలేదు. రైతులకష్టనష్టాలు అన్ని దినపత్రికల్లో పతాక శీర్షికలతో వస్తున్నాయి. అయినా మంత్రులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూశారు. ఇప్పుడు ప్రతిపక్ష నేత పర్యటనకు వచ్చిన తర్వాత హడావిడి చేస్తూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదు, చేసిన దానికి చెల్లింపులు లేవు. చంద్రబాబుపై ఎదురుదాడికి మాత్రం అత్యుత్సాహం చూపిస్తారు. రైతులను నిలువునా ముంచిన ఈ పాలకులకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుంది.

**-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం**

## మేధావులు నోరువిప్పాలి

రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఉద్యోగుల వేతనాలు జమకాక ఆందోళన చెందుతున్నారు. బిల్లులురాక గుత్తేదార్లు వైకాపా నేతలు మాత్రం దోపిడీలో తమకు సరైన వాటాదక్కక మోసపోయామని గగ్గోలు పెడుతున్నారు. స్థూలంగా రాష్ట్ర పరిస్థితి ఇది. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగాఅయినదానికి కాని దానికిప్రతిచిన్న విషయానికి రాద్ధాంతం చేసిన మేధావులు నోరు విప్పడం లేదు. ఇది వారి భావ దారిద్ర్యానికి పరాకాష్ట. ఇంకా ఉన్నామంటూ నీతి సూత్రాలు చెప్పడానికి మీడియా ముందుకు వస్తారు మహానుభావులు.

**-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా**

## పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

**-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా**

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## స్వర్ణ దేవాలయం వద్ద మళ్లీ పేలుడు..

### గంటల వ్యవధిలో రెండో ఘటన



**అమృత్‌సర్, మే 8:** పంజబ్‌లోని అమృత్‌సర్‌లో స్వర్ణ దేవాలయం సమీపంలో మరోసారి బాంబు పేడులు తీవ్ర కలకలం సృష్టించింది. స్వర్ణ దేవాలయానికి వెళ్లే మార్గంలోని దర్బార్ సాహిబ్ వద్ద సోమవారం ఉదయం ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తోంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని పోలీసులు తెలిపారు. పేలుడు ఎలా జరిగిందన్న దానిపై స్పష్టత లేదు. కాగా స్వర్ణ దేవాలయం సమీపంలో పేలుడు సంభవించడం గంటల వ్యవధిలో ఇది రెండోసారి కావడం విశేషం. గత శనివారం రాత్రి కూడా ఇదే దర్బార్ సాహిబ్ వద్ద పేలుడు సంభవించి కొందరు గాయపడ్డారు. కొన్ని భవనాలు, పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. వరుస పేలుడు ఘటనలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు స్వర్ణ దేవాలయంలో బాంబు పేలుడు జరిగిందంటూ ఆదివారం నుంచి వార్తలు రాగా, వాటిని పోలీసులు ఖండించారు. అక్కడికి సమీపంలో ఓ హోటల్ వద్ద ఈ పేలుళ్ల జరిగాయని, వాటిపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఎంపి, ఎమ్మెల్యేలపై ఐదువేలకు పైగా పెండింగ్‌కేసులు

### విచారణ త్వరగా పూర్తి చేయాలని

### హైకోర్టులు, కేంద్రానికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ, మే 8: ఎంపిలు, ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్న కేసులన్నింటినీ విచారణ సత్వరమే పూర్తిచేయాలని రోజువారి విచారణ వివరాల నివేదికలు ఇవ్వాలని సుప్రీం కోర్టు రాష్ట్రాల హైకోర్టులను ఆదేశించింది. ఇప్పటివరకూ 5097 కేసులు ఎంపిలు, ఎమ్మెల్యేలపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీం వెల్లడించింది. వీరిలో 44 శాతం లోక్‌సభ ఎంపిలు, 31శాతం రాజ్యసభ ఎంపిలు, 43శాతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపైక్రిమినల్‌కేసులు విచారణ పెండింగ్‌లోఉన్నాయని అమికస్ క్యూరీ వెల్లడించారు. నిందితులు ఈకేసులో విచారణను జాప్యంచేసేందుకు కుట్రలుచేస్తే వారికి మంజూరుచేసిన బెయిల్ ఉత్తర్వులను వెంటనే రద్దుచేయాలనికూడా సిఫారసుచేసారు.మొత్తంకేసుల్లో 40శాతం అంటే 2122 కేసులు ఐదేళ్లకుపైబడి విచారణలేకుండాపెండింగ్‌లో ఉన్నాయని వివరించింది. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. 1139 కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. తీర్పువెల్లడించే దశలోనే ఉన్నట్లు తేలింది. బీహార్ రెండోస్థానంలోనిలిచింది అమికస్ క్యూరి విజయ్ హన్సారియా మాట్లాడుతూ కేంద్రం ఈ కేసులకు సంబంధించి పర్యవేక్షణ ప్యానెల్‌కు ఎలాంటి సూచనలు ఇవ్వడంలేదని వివరించారు. 2018 వరకూ చూస్తే మొత్తం 4110 కేసులు పెండింగ్‌లోఉఆన్నయి. 2021 నాటికి 4984 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 2020 అక్టోబరునాటికి 4859 కేసులున్నట్లు ఈనివేదికలో వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌లో మొత్తంకేసులన్నీ తుదివిచారణ విచారణలోనే ఉన్నాయి. గతంకంటే 347 కేసులు పెరిగాయి. ప్రస్తుతం 1374 కేసు లు విచా రణలో ఉన్నాయి. కొంత మేర విచారణ మెరుగుపడిందని అంచనా. 364 కేసులు సెషన్స్‌కోర్టు విచారణలోనుంది. ఈ విచారణలో 71 మంది మేజిస్ట్రేట్‌లు పాల్గొన్నారు. 4984 కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉంటే వీటిలో 1899 కేసులు ఐదేళ్లకుపైబడినవే ఉన్నాయి. డిసెంబరు 2018 నాటికి 4110 కేసులుంటే 2020 అక్టోబరునాటికి 4859 కేసులున్నాయని అమికస్ క్యూరి విజయ్ హన్సారియా వెల్లడించారు. 2018 నుంచి ఈకేసుకు సంబంధించి హన్సారి య వ్యవహరి స్తున్నారు. 2018 డిసెంబరు నాలుగునాటికి 2775 కేసుల్లో తీర్పులు వెలువడినా ఎంపి ఎమ్మెల్యేలపై కేసులు 4122నుంచి 4984కి పెరిగాయి. దీన్నిబట్టిచూస్తే క్రిమినల్ రికార్డులు ఎక్కువగా ఉన్న వ్యక్తులే ఎంపి ఎమ్మెల్యే స్థానాలకు పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసుల విచారణకు తక్షణ పరిష్కారానికి కఠిన కార్యాచరణ అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. 4984 పెండింగ్ కేసుల్లో 1651 కేసులు సెషన్స్‌కోర్టుల్లోనే ఉన్నాయి. ఈకేసుల్లో విచారణ రుజువయితే కనీసం ఏడేళ్ల జైలుశిక్షలుపడతాయి. లేదా మరణశిక్షలుకూడా విధించే అవకాశం ఉంది. మిగిలినవన్నీ కూడా 3322 కేసులు మేజిస్ట్రేరియల్ కోర్టుల్లోనే ఉన్నాయి.

## బీహార్ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, మే 8:** గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ ఆనంద్ మోహన్ సింగ్ విడుదలపై బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. హత్యకేసులో దోషిగా ఉన్న ఆతన్ని ఉన్నట్టుండి జైలునుంచి విడుదల చేయడంపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం నితీష్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కాగా తెలంగాణ కు చెందిన జి కృష్ణయ్య బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా మేజిస్ట్రేట్‌గా పనిచేస్తున్న సమయంలో ఆనంద్ మోహన్ అనుచరులు జరిపిన మూకదాడిలో ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ హత్యకేసులో ఆనంద్ యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్నారు. అయితే ఇటీవల బీహార్ ప్రభుత్వం జైలు మన్యువల్ నిబంధనల్లో మార్పులు చేసింది. 14యేళ్లకు మించి జైల్లో ఉన్న 27 ఖైదీలను విడుదల చేయడానికి ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీచేసింది. ఈ జాబితాలో 15 యేళ్లుగా శిక్షను అనుభవిస్తున్న ఆనంద్ పేరు కూడా ఉంది.దీంతో ఈ ఏప్రిల్ 27న తెల్ల వారుజామునే గ్యాంగ్‌స్టర్ సహ్రస జైలునుంచి బయట కొచ్చారు. ఆనంద్ మోహన్ విడుదలను ఐఎఎస్ కృష్ణయ్య భార్య ఉమా వ్యతిరేకించారు. తన విడుదలను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయ స్థానం బీహార్ ప్రభుత్వంకు ఈ మేరకు నోటీసులు జారీచేసింది.

# ఇంటిపై కూలిన మిగ్ ఫైటర్‌జెట్, ముగ్గురు మృతి



**జైపూర్, మే 8:** భారత వాయుసేనకు చెందిన మిగ్-21 యుద్ధ విమానం సోమవారం ప్రమాదానికి గురైంది. రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్ జిల్లాలో ప్రమాదవశాత్తూ ఓ ఇంటిపై కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వాయుసేన వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి శిక్షణలో భాగంగా సోమవారం ఉదయం ఓ మిగ్-21 యుద్ధ విమానం సూరత్‌గఢ్ ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయింది. అయితే కాసేపటికే ఈ ఫైటర్‌జెట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో హనుమాన్‌గఢ్‌లోని డబ్లీ ప్రాంతంలోని ఓ ఇంటిపై కూలి పోయింది. ప్రమాదాన్ని గుర్తించిన పైలట్ పారాషూట్ సాయంతో యుద్ధ విమానం నుంచి బయటకు దూకేశాడు. దీంతో అతడు సురక్షితంగా బయట పడ్డారు. అయితే విమానం కూలిపోవడంతో ఇంట్లో ఉన్న ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాణ నష్టాన్ని తప్పించేందుకు పైలట్ శతవిధాలా ప్రయత్నించినప్పటికీ వీలుకాలేదు. చివరకు విమానం గ్రామ శివారులో కుప్పకూలింది అని బికనీర్ ఐజీ ఓం ప్రకాశ్ తెలిపారు. ఘటనపై భారత వాయుసేన స్పందించింది. పైలట్ స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిపింది. ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు వెల్లడించింది. వాయుసేనకు చెందిన మిగ్ యుద్ధ విమానాలు తరచూ ప్రమాదాలకు గురవుతూ వార్తల్లో నిలుస్తున్నాయి. 1971 యుద్ధంలో భారత్‌కు అద్భుత విజయాన్నందించిన ఈ రష్యన్ ఫైటర్‌జెట్లు ఇప్పుడు అపకీర్తి మూట గట్టుకుంటున్నాయి.

1971-72 నుంచి ఇప్పటి వరకు 400 మిగ్-21 ఫైటర్ జెట్లు కూలిపోయినట్లు కూడా తెలిసింది. ఈ ప్రమాదాల్లో 200 మందికిపైగా పైలట్లు, దాదాపు 50 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారత వాయుసేనలో మిగ్-21 విమానాలు ఎక్కువగా ఉన్నాయి. వాటితోనే గస్తీ, శిక్షణ నిర్వహిస్తుండడంతో మిగ్-21లే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయన్నది నిపుణుల విశ్లేషణ.

## బంగారు గనిలో అగ్ని ప్రమాదం.. 27 మంది మృతి



**లిమా, మే 8:** దక్షిణ అమెరికా దేశమైన పేరులో ఘోరం జరిగింది. బంగారు గనిలో అగ్నిప్రమాదం సంభవించడంతో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. వారంతా నైట్ షిఫ్ట్‌లో ఉన్నారని అధికారులు తెలిపారు. అరెక్విపా నగరానికి సమీపంలోని గనిలో అగ్ని ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ప్రాథమిక సమాచారం మేరకు షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడుసంభవించడంతో మంటలు వ్యాపించాయని తెలిపింది. ఘటన సమయంలో గని కార్మికులందరూ 100 మీటర్ల లోతులో పనులు చేస్తున్నారని పేర్కొంది. వారిలో 27 మంది దుర్మరణం పాలయ్యారని, 175 మందిని సురక్షితంగా తరలించామని మైనింగ్ సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా రోదనలతో మిన్నంటింది. తమ వారు ప్రాణాలతో తిరిగొస్తారని బాధిత కుటుంబ సభ్యులు ప్రార్థనలు చేస్తున్నారు. ఎక్కడున్నావ్ డార్లింగ్? అంటూ ఓ మహిళ భర్త కోసం రోదించిన తీరు అక్కడున్న వారిని కలచివేసింది. సహాయచర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఇటీవలి కాలంలో ఎన్నడూ ఈ స్థాయి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

## భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ఏడుగురు రోహింగ్యాల అరెస్టు

**లక్నో, మే 8:** నలుగురు మహిళలు సహా ఏడుగురు రోహింగ్యాలను కాన్పూర్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉగ్రవాద వ్యతిరేక స్క్వాడ్ (ఎటిఎస్) అరెస్టు చేసింది. వీరంతా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని ఎటిఎస్ తెలిపింది. వీరంతా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన భారత్‌కు చెందిన ఓ మధ్యవర్తిని కూడా అదుపులోకి తీసుకున్నారని సోమవారం ఇక్కడ అధికారిక ప్రకటన పేర్కొన్నారు. తప్పుడు పత్రాలతో త్రిపుర సరిహద్దుల గుండా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి కొంతమంది ప్రవేశిస్తున్నారని అందిన సమాచారం మేరకు స్పందించిన ఎటిఎస్ బృందం అక్కడికి చేరుకుని నలుగురు మహిళలుసహా ఏడుగురు రోహింగ్యాలను, భారత్‌కు చెందిన బ్రోకర్‌ను ఈ నెల 6న కాన్పూర్‌లోని ఝూకర్‌కటి బస్‌స్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

# ఉక్రెయిన్‌పై ప్రయోగించిన 35 రష్యా డ్రోన్లు కూల్చివేత



**క్వీవ్, మే 8:** ఉక్రెయిన్‌పై దండయాత్రకొనసాగిస్తున్న రష్యా రాత్రివేళల్లో చేస్తున్న దాడులనుసైతం ఉక్రెయిన్ వైమానికదళాలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. రష్యా యప్రయోగించిన 35 డ్రోన్లను తమ వైమానికదళాలు సమర్థవంతంగా కూల్చివేసినట్లు ఉక్రెయిన్‌ప్రకటించింది. అయితే ఈ దాడుల్లో క్రెమ్లిన్ దళాలు నలుగురు పౌరులను హతమార్చాయని ఉక్రెయిన్ ఆరోపించింది. రెడ్‌స్క్వేర్‌లో సంస్మరణ వేడుకలు జరుగుతున్న సందర్భంగా మాస్కోరక్షణరంగం భద్రతను మరింత కట్టుదిట్టంచేసింది. రెండోప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీని ఓడించిన సందర్భాన్ని రెడ్‌స్క్వేర్‌లో ప్రతిఏటా సోవియట్ సేనలునిర్వహిస్తాయి. సుమారు 21 రష్యా నగరాల్లో మిలిటరీ పేరేడ్‌లు నిలిపివేసింది. విక్టరీడే వేడుకలను భద్రత దృష్ట్యా నిలిపివేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖప్రకటించింది. తొమ్మిదవ తేదీ జరిగే విక్టరీ పెరేడ్‌ను చరిత్రలో మొట్టమొదటిసారి నిలిపివేస్తున్నట్లు రక్షణ అధికారులు ప్రకటించారు. మాస్కో, సెయింట్ పీటర్స్ బర్గ్ వంటి పెద్దనగరాలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. నదులు, కాలువలతో ఉత్తరవెనిస్‌నగరంగా సెయింట్ పీటర్స్ బర్గ్‌ను పిలుచుకుంటారు. అలాగే జెట్‌స్కీలను కూడా పదవ తేదీవరకూ నిషేధించారు. రష్యా ఇరాన్ తయారీ డ్రోన్లను ఉక్రెయిన్‌నగరాలపై ప్రయోగిస్తోంది. మొత్తం ఉత్తర,దక్షిణ, తూర్పు ఉక్రెయిన్‌నగరాలపై 127 సార్లురపయోగించింది. క్రెమ్లిన్ దళాలు ట్యాంకులు, డ్రోన్లు,మ ఓర్టార్లు, యుద్ధవిమానాలు, బహుళ రాకెట్ లాంచర్లు, భూమినుంచి గాలిలోకి పంపించే క్షిపణులను ఉక్రెయిన్‌పైకి ప్రయోగిస్తున్నట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంలోకి సుదూర లక్ష్యాలు ఛేదించే బాంబర్లను ప్రయోగిస్తోంది. వీటితోపాటు ఆరు రష్యా రాకెట్లను కూడాప్రయోగించింది. డోనెట్స్‌్క ప్రాంతీయ గవర్నర్ పెట్రో కిరిలెన్కో మాట్లాడుతూ సహజంగానే మే 9వ తేదీ ఉక్రెయిన్‌లో బ్యాంకులకుశెలవుగా ఉంటుందని, ఈసారి యుద్ధం కారణంగా ఇవ్వడంలేదని ప్రకటించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడువోలోదిమిర్ జెలెన్స్కీ మాట్లాడుతూ జర్మనీ నాజీతత్వంపై విజయానికి గుర్తుగా మే ఎనిమిదవ తేదీ, యూరోప్‌డే సందర్భంగా మే 9వ తేదీలను నిర్వహించుకోవాలని ప్రకటించారు.

## ఉజ్బెకిస్తాన్ అధ్యక్షపదవికి ముందస్తు ఎన్నికలు!



**తాష్కెంట్, మే 8:** ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయేవ్ అధ్యక్ష ఎన్నికలను ముందస్తుగానే నిర్వహించేందుకునిర్ణయించారు. అయితే ఎలాంటి మందస్తు ఎన్నికల తేదీలను మాత్రం ప్రకటించలేదు. గతనెల 30వ తేదీనిర్వహించిన దేశ వ్యాప్త రిఫరెండమ్‌లో ఉజ్బెక్ ఓటర్లు రాజ్యాంగ సవరణలకు ఆమోదం తెలిపారు. దీన్నిబట్టి చూస్తే ప్రస్తుత అధ్యక్షుడు మరో రెండు పర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగేందుకు సానుకూల సూచనలు కనిపిస్తున్నాయి. మధ్య ఆసియా దేశాల్లో ఆయనకు ప్రతిపక్షంగా ఎలాంటి సీనియర్‌నేతలు లేకపోవడం ఆయనకు కలిసొచ్చింది. 35 మిలియన్ల జనాభా ఉన్న ఉజ్బెకిస్తాన్‌లో ప్రస్తుత అధ్యక్షుడికి పోటీగా ఎవ్వరూ ముందుకురాలేదు. స్వదేశంలోను విదేశాల్లో కూడా ఆయన పాలన తీరుకు ప్రశంసలు లభిస్తున్నాయి. మాజీ సోవియట్ రిపబ్లిక్‌ను సరళీకృతం చేయడంలోను, విదేశీ వాణిజ్యం, పెట్టుబడులకు ఆర్థికవ్యవస్థను సరళీకృతం చేయడం కూడా మిర్జియోయేవ్‌కు మంచి పేరుతెచ్చింది. ఆయనకు మరో రెండు సార్లు ఏడేళ్లచొప్పున పదవిలో కొనసాగేందుకు రాజ్యాంగ సవరణలకు రిఫరెండమ్‌లో సానుకూలంగా అభిప్రాయాలు వచ్చినాకూడా తనంత తానుగా తాజా ఓటర్ల తీర్పును కోరుకుంటున్నారు.ప్రస్తుతం తన ఏడేళ్లపదవీకాలంలో కేవలంరెండేళ్లు మాత్రమే పూర్తి చేసుకున్నారు.ప్రస్తుత అధ్యక్షభవనం వివరాలప్రకారం మిర్జియోయేవ్ జారీచేసిన కార్య నిర్వాహక ఉత్తర్వుల్లో ఓటింగ్ వచ్చే జులై 9వ తేదీ నిర్వహిస్తారని వెల్లడి అయింది.

## కేరళలో పడవ ప్రమాదం, 22 మంది మృతి, మరో ఏడుగురి పరిస్థితి విషమం

### మృతుల కుటుంబాలకురూ.10 లక్షల పరిహారం



**తిరువనంతపురం, మే 8:** కేరళలోజరిగిన పడవ ప్రమాదంపై ముఖ్యమంత్రి జ్యుడిషియల్ విచారణకు ఆదేశించారు. మలప్పురం పడవ ప్రమాదంలో మృతుల సంఖ్య 22కి పెరిగింది. మరికొందరు విషమపరిస్థితుల్లో ఉన్నట్లు అధికారులు తెలి పారు. ఒక టూరిస్టు పడవ 30మందికిపైగా ప్రయాణీకులతో నదిలోకి వెళ్లడంతో కేరళలోని మలప్పురంలో మునిగిపోయింది. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించడంవల్లనే ఈప్రమాదానికి కారణం అయిందని అధికారులుసైతం చెపుతు న్నారు. రక్షణ చర్యలు ముగిసిన తర్వాత ఈ సంఘటనపై దర్యాప్తునుప్రారం బిస్తామని పోలీసులు తెలిపారు. ప్రాథమికంగా ఎక్కువమందిని పడవలోనికి రానీయడమేనని అయితే మరింతగా లోతైన దర్యాప్తు చేస్తామన్నారు. పడవ యజమాని నాజర్‌ప్రస్తుతం పరారీలో ఉన్నాడని,ఆతని కోసం గాలిస్తున్నట్లు మలప్పురం పోలీస్ అధికారులు తెలిపారు. తానూర్‌లోని తూవల్ తీరమ్ బీచ్‌వద్దరాత్రి ఏడుగంటలకు ఈప్రమాదం సంభవించింది. సుమారుగా 30 మంది ఈ పడవ ప్రమా దంలో చిక్కుకున్నారు. మరికొందరుఆందోళనకర పరిస్థితుల్లో కొనసాగుతున్నారు. ప్రమాదసమయంలో ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది రక్షణచర్యలుచేపట్టారు. ముఖ్యమంత్రి పిన రయి విజయన్ తాలూకా ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారు. తిరురంగాడి, మలప్పురం ఆసుపత్రు ల్లోని బాధితులందరినీ ప్రమాద వివరాలను అడిగితెలుసుకున్నారు. చేపలుపట్టే పడవను టూరిస్టు సేవలకువినియోగించే విధంగా మార్చారని పడవ యజమానిపై ఫిర్యాదులు వచ్చాయి.ఎలాంటి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా ఈ పడవను నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా ప్రమాదంలో మృతుల కుటుంబాలకు పదిలక్షలరూపాయల చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు ముఖ్యమంత్రి విజయన్ వెల్లడించారు. అంతేకాకుండా ప్రమాదంపై జ్యుడిషియల్ విచారణకు సైతం ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

# జైలులోకి 4 కత్తులు ఎలా వచ్చాయి?

### టిల్లు హత్యను సిబ్బంది ఎందుకు అడ్డుకోలేదు?: ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 8:** దేశ రాజధాని ఢిల్లీలోని తీహార్ జైలులో గ్యాంగ్‌స్టర్ టిల్లు తాజ్‌పురియా హత్యోదంతం కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు వేసిన ప్రశ్నలకు జైలు అధికారులు తెల్లమొహం వేశారు. దాడిని అడ్డుకునేందుకు జైలు సిబ్బంది ఎందుకు ప్రయత్నించలేదని, జైలులోకి నాలుగు కత్తులు ఎలా వచ్చాయని ప్రశ్నల వర్షం కురిపించింది. తీహార్ జైలులో మే 2న టిల్లు తాజ్‌పురియాను తోటి ఖైదీలతో కలిసి మరో గ్యాంగ్‌స్టర్ గోగి అనుచరులు దారుణంగా పొడిచి చంపారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సిసిటివి కెమెరాల్లో రికార్డు కాగా..ఆ వీడియోలిపుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దాడిలో తీవ్రంగా గాయపడిన టిల్లును జైలు సిబ్బంది తీసుకువస్తుండగా..నిందితులు మరోసారి దాడి చేశారు. ఆ సమయంలో సిబ్బంది వారిని అడ్డుకోకపోవడం ఆ వీడియోల్లో కనిపించింది. దాంతో, జైలు సిబ్బందిపై విమర్శలొచ్చాయి. 2021 డిసెంబర్‌లో గ్యాంగ్‌స్టర్ జితేందర్‌మాన్ అలియాస్ గోగిని రోహిణి కోర్టులో హత్యగావించిన ఉదంతం వెనుక టిల్లు హస్తం ఉన్నదన్న ఆరోపణలున్నాయి. దాంతో,గోగి ముఠాకు చెందినవారు ప్రతీకారంతోనే తీహార్ జైలులోని టిల్లును హత్య చేశారని చెబుతున్నారు. ఈ హత్య జరిగిన తీరును ప్రశ్నిస్తూ టిల్లు తండ్రి, సోదరుడు హైకోర్టును ఆశ్రయించారు. ఘటనపై సిబిఐతో దర్యాప్తు చేయించాలని కోరారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు..జైలు అధికారులు, సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "సిసిటివి దృశ్యాలను మేం పరిశీలించాం.ఆ వీడియో జైలులోనిదే అయితే..దాడిని అడ్డుకునేందుకు పోలీసులు ఎందుకు ప్రయత్నించలేదు..? హత్య జరగకుండా ఎందుకు చర్యలు తీసు కోలేదు..? ఇలాంటి ప్రవర్తన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాద్ను అని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది.జైలులోకి నాలుగు కత్తులు ఎక్కడి నుంచి వచ్చాయని హైకోర్టు ప్రశ్నించింది. దానిపై అఫిడవిట్ సమర్పించాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను మే 25కు వాయిదా వేసింది. ఆరోజున జైలు సూపరింటెండెంట్ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది. టిల్లు తండ్రి, సోదరునికి భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. టిల్లు హత్య విషయంలో పోలీసులపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దాంతో, అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. హత్య సమయంలో తీహార్ జైలులో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు తమిళనాడు స్పెషల్ పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1838, మృతులు 11

### దేశంలో మొత్తం బాధితులు 4,49,71,469

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1838 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,71,469కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,14,599మంది కోలుకోగా 25,178మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,692చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,519కి చేరగా,80,17,354మంది వరకు కోలుకున్నారు.1,48,537మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,641కి చేరింది.అందులో 68,22,429మంది కోలుకున్నారు. 71,872మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,263కి చేరింది.అందులో 40,46,242మంది కోలుకున్నారు. 40,351మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య36,09,841కి చేరింది. అందులో 35,70,547మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## పసిబిడ్డను రూ.3లక్షలకు అమ్మిన తల్లి అరెస్ట్

**తిరువనంతపురం, మే 8:** ఓ కన్నతల్లి తన నాలుగు రోజుల పసిబిడ్డను రూ.3 లక్షలకు అమ్మేసిన ఉదంతం కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. తిరువనంతపురంలోని కంజిరామ్‌కులం ప్రాంతానికి చెందిన 36 యేళ్ల మహిళ ఏప్రిల్ మొదటివారంలో ఓ ఆడపిల్లకు జన్మనిచ్చింది. నాలుగురోజుల తర్వాత అదే నగరంలోని పిల్లలులేని దంపతులకు రూ.3 లక్షలకు అమ్మేసింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో పసికందును అమ్మిన తల్లిని గుర్తించి అరెస్ట్ చేశారు. పసిబిడ్డను కొనుగోలు చేసిన దంపతుల నుంచి స్వాధీనం చేసుకొని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తాను పసిబ్డిను అమ్ముకున్నానని నిందితురాలు చెబుతోంది. ఈ కేసులో దర్యాప్తు జరుపుతున్న పోలీసులు..అటు కొనుగోలు చేసిన దంపతులను కూడా నిందితులుగా చేర్చి ప్రశ్నిస్తున్నారు.

# అరబ్‌లీగ్‌లో సిరియా ప్రాతినిధ్యం పునరుద్ధరణ

### వచ్చే సౌదీ సమావేశానికి సిరియా అధ్యక్షుడు అసద్ రాక

**కైరో, మే 8:** అరబ్‌దేశాలకూటమి సిరియాను మళ్లీ అరబ్ కూటమిలోకి చేర్చుకునేందుకు ఆమోదం తెలిపాయి. ఇందుకు సంబంధించి ఈజిప్టురాజధాని కైరోలో జరిగిన కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ కూడా 12 ఏళ్ల తర్వాత సిరియాను మళ్లీ అరబ్‌లీగ్‌లో చేర్చుకోవాలని నిర్ణయించాయి. 2011లో మొత్తం 22 దేశాల అరబ్‌లీగ్‌నుంచి సిరియాను బహిష్కరించారు. సుదీర్ఘకాలం పాటుజరిగిన పౌరయుద్ధం కారణంగా ఆదేశం ఇపుడు సమస్యల వలయంలో చిక్కుకుని సంక్షోభంలో అంతమొందుతోందనిలీగ్ భావించింది. ఇపుడు ఈప్రాంతం సంబంధాలను సాధా రణ స్థాయికి తెస్తోంది. సిరియాను ఏకాకిని చేయాలన్న అరబ్‌దేశాల యోచననుంచి బయటకు వస్తున్నాయి. సిరియాను కూడా తమ కూటమిలోచేర్చుకునేందుకు సంఘీభావం ప్రకటించాయి. సిరియాలో అంతర్యుద్ధం ముగిసి ప్రభుత్వం పునరుద్ధరణకు వస్తున్నందున అరబ్‌లీగ్‌లోచేర్చుకోవడమే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సౌదీ అరేబియాలో జరిగే తదుపరి సదస్సులో ఈజిప్టును కూటమిలోకి చేర్చుకునే అవకాశం ఉంది. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ ఈమేరకు ప్రాతినిధ్యం వహించవచ్చని అంచనా. గడచిన దశాబ్దకాలంగానే అధ్యక్షుడిపై యుద్ధనేరాలకు పాల్పడుతున్నట్లు అభియోగాలున్నాయి. స్వదేశ పౌరులపైనే నేరాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఇపుడు సిరియా పునరావాసంకింద పునర్నిర్మాణప్రాజెక్టుల్లో బిలియన్ల డాలర్లను వినియోగించే అవకాశం ఉంది. ఇపుడు సిరియా సమైక్యత, భద్రత, స్థిరత్వం అరబ్ గుర్తింపుకోసం అరబ్ పొరుగుదేశాలన్నింటినీ కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు సౌదీ విదేశాంగ మంత్రిత్వశాఖ తన అధికారిక ట్విట్టర్‌లో ప్రకటించింది. అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ అహ్మద్ అబౌల్ ఘేత్ మాట్లాడుతూ వచ్చే 19వ తేదీ జరిగే సదస్సులో సిరియా అధ్యక్షుడు అసద్‌ను పాల్గొనేందుకు ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు.సిరియాను చేర్చుకున్నంతమాత్రాన ఆదేశం అంతర్గత సంక్షోభం ముగిసిపోలేదని, అయితే మొట్టమొదటిసారి 12 ఏళ్ల తర్వాత సిరియాలో నెలకొన్న అన్ని సమస్యలను చర్చించేందుకు ఈ సభ్యత్వం ఆస్కారం కలిగిస్తోందన్నారు. సిరియాతో ఇతర అరబ్‌దేశాలన్నీ కూడా సాధారణస్థాయి సంబంధాలుకొన సాగిస్తాయని చెప్పారు. గతనెల 14వ తేదీ జెద్దాలోజరిగిన సమావేశంలో గల్ఫ్‌మండలి సభ్యదేశాల ప్రకటనలను పరిశీలించారు. అలాగే ఈనెల 1వ తేదీ సిరియా అంశంపైనే అమ్మన్‌లో జరిగిన సమావేశంలోనూ చర్చలు జరిపారు. ఇందుకు సంబంధించి జోర్డాన్, సౌదీ అరేబియా, ఇరాక్, లెబనాన్, ఈజిప్టు దేశాలతో ఒక మినిస్టీరియల్‌కమిటీని నియమించింది. అమ్మన్ డిక్లరేషన్ అమలుకు ఈ కమిటీ పర్యవేక్షణ చేస్తుంది. 2010లో మాత్రమే సిరియా అధ్యక్షుడు అరబ్‌లీగ్ సదస్సుకు హాజరయ్యారు. 2013లో ప్రతిపక్షనేతలందరూ దోహాలోజరిగిన సదస్సులో పాల్గొన్నారు. అన్ని అండ్డకులను అధిగమించి ఇపుడు సిరియా గల్ఫ్ లీగ్‌లో చేరేందుకు సన్నద్ధం అవుతోంది.



## మైసూరు దసరా ఉత్సవాల గజరాజు గోపాలస్వామి మృతి

### మరో ఏనుగుతో ఘర్షణపడి చికిత్సపొందుతూ కన్నుమూత



**మైసూరు, మే 8:** మైసూరు దసరా ఉత్సవాల్లో ప్రతి ఏటా పాల్గొనే గజరాజు గోపాలస్వామి మృతిచెందినట్లు కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై వెల్లడించారు. బుధవారంమైసూరు సమీపంలోని హన్సూరు అటవీక్షేత్రంలో తోటి ఏనుగుతో జరిగిన కొట్లాటలో గజరాజు గోపాలస్వామి గాయాల పాలయి మృతిచెందినట్లు అధికారులుప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కలిగిన దసరా ఉత్సవాల్లో జంబో సవారి ప్రదర్శనలో ఈ గజరాజు గోపాలస్వామి పాల్గొంటూ వస్తోంది. గోపాలస్వామికి ముందురోజే మరో క్రూర ఏనుగునుంచి తీవ్ర గాయాలు అయినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ రెండు ఏనుగులను వేరుచేసేందుకు కేర్‌టేకర్లు కృషిచేసినా రెండింటిమధ్య మరింత తీవ్రస్థాయిలో గర్షణ జరిగిందని, తీవ్రగాయాలపాలయిన గోపాలస్వామికి చికిత్స జరిపినా ఫలితం లేకపోయిందని కన్నుమూసిందని అధికా రులు తెలిపారు. అనేక చోట్ల జరిగిన గాయాలకారణంగా రక్తస్రావం ఎక్కువ జరిగింది. 39 ఏళ్ల గజరాజు మైసూరు దసరా ఉత్సవాల్లోనే ఎక్కువ పాల్గొంటున్నది. 2009లో కర్ణాటకలోని హాసన్ జిల్లాలో ఉన్న హేతూరు అటవీప్రాంతంనుంచి గజరాజు గోపాలస్వామిని తీసుకువచ్చారు. కొడగుజిల్లాలోని మట్టిగోడు స్థావరంలోనే ఈ గజరాజును ఉంచి సంరక్షిస్తున్నారు. కాగా మైసూరు గజరాజు గోపాలస్వామి కన్నుమూతపై ప్రధాని నరేంద్రమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకూడా గజరాజు మృతికి నివాళులర్పించారు.

# ప్రపంచదేశాల్లో 68.78 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 68.71 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 8:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ పడగవిప్పుతోంది. శీతల దేశాల్లో ఈ వాతావరణం మరింతగా పెరుగుతోంది. ద్వీపకల్పదేశాలు, వ్యాక్సినేషన్ సక్రమంగా కొనసాగని దేశాల్లో అయితే వైరస్ పంజా విసురుతోంది. ప్రపంచదేశాల్లో సోమవారానికి 68.78 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 68.71 లక్షలమందిచనిపోయారు. మరో 39,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 66.02 కోట్లకుపగైఆ ఉంటే మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 6360 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.48 కోట్లకుపైగా ఉంటే మరో 20.99 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వాటిలో 16.30 లక్షలమరణాలు నమోదయ్యాయి. మరో 6395 మందిరోగులపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.68 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,595 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ ఆసుప్రతుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశా లోనే మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,94,982 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మంది చనిపోయారు.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,893 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,37,502 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రగతిని విభజన సైతం అడ్డుకోలేకపోయింది

## తలసరి ఆదాయంలో మిగిలిన నాలుగు దక్షిణాది రాష్ట్రాలతో పోటాపోటీగా

## ఎంపి విజయసాయిరెడ్డి



**విజయసాయిరెడ్డివిశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త**ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదో సంవత్సరంలోకి ప్రవేశించాం. ఈ సందర్భంగా దేశ ఆర్థికాభి వృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల కృషి వాటి వాటాపై సంతోష కరమైన వాస్తవాలు వెలుగు లోకి వస్తున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ), ఆర్థిక సర్వే గణాంకాల ప్రకారం తోటి దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగంలో ముందుకు దూసుకుపోతోంది. 2014 ఫిబ్రవరి – జూన్ మాసాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ఫలితంగా అనేక రకలుగా అనుకూల పరిస్థితులు ఎదుర్కొన్న సవ్యాంధ్ర ప్రదేశ్ ఆర్థిక పనితీరు సంతృప్తికరంగా ఉంది. అంతేకాదు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై న స్థాయి మెట్రోపాలిటన్ నగరం రాజధానిగా లేనప్పటికీ ఏపీ గణనీయమైన స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జీఎస్డీపీ) సాధించిందని ఈ గణాంకాలు వివరిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ జీఎస్డీపీ రూ. 13.2 లక్షల కోట్లు, పారిశ్రామికంగా, విద్య, సామాజిక రంగాల్లో మొదటి నుంచీ ముందున్న తమిళనాడు రూ. 24.8 లక్షల కోట్ల జీఎస్డీపీ సాధించగా, తర్వాత కర్ణాటక రూ. 22.4 లక్షల కోట్లు, తెలంగాణ రూ. 13.3 లక్షల కోట్లు, కేరళ రూ. 10 లక్షల కోట్లతో ముందుకు సాగుతున్నాయి. ఈ లెక్కల ప్రకారం 9 సంవత్సరాల క్రితం విడిపోయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల జీఎస్డీపీలను కలిపితే రూ. 26.5 లక్షల కోట్లు అవుతుంది. అంటే ఒకవేళ రాష్ట్ర విభజన జరిగి ఉండకపోతే జీఎస్టీడీపీ విషయంలో తమిళనాడు కన్నా ఉమ్మడి ఏపీ ముందుండేది. ఒక ఆంగ్ల వాణిజ్య పక్షపత్రిక 2022కు సంబంధించి ఆర్బీఐ, ఎకనామిక్ సర్వే నుంచి లభించిన గణాంకాల ఆధారంగా కొన్ని అంచనాలు వేసింది. తలసరి ఆదాయంలోనూ ఏపీ పరుగులు తీస్తోంది దక్షిణాది ఐదు రాష్ట్రాల్లో ఐటీ, ఔషదాల పరిశ్రమల కేంద్రం హైదరాబాద్ అంతర్భాగంగా ఉన్న తెలంగాణ రూ. 2,65,623 తలసరి ఆదాయంతో అగ్రభాగాన నిలవడంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. కాని హైదరాబాద్ వంటి పారిశ్రామిక మహానగరం ఆంధ్రప్రదేశ్‌లో లేకున్నా ఈ రాష్ట్రం రూ. 2,07,771 తలసరి ఆదాయం నమోదు చేసుకోవడం నిజంగా ఘనవిజయమే. ఎందుకంటే, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర సాంకేతిక, వైద్య విద్యలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో చాలా ఆలస్యంగా విద్యా సంస్థలు నెలకొల్పారు. ప్రైవేటు రంగంలో భారీ పరిశ్రమలు, అత్యధిక జీతాలు చెల్లించే రంగాలు కూడా ఏపీలో ఇంకా చెప్పుకోదగ్గస్థాయికి ఎదగలదు. ఆంధ్ర ప్రాంతం ప్రధానంగా వ్యవసాయాధారిత ప్రాంతం. ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఇతర టెక్నాలజీ కోర్సులు చదివిన విద్యార్థులు పీజీ చదువుల కోసం అమెరికా, కెనడా, ఐరోపా దేశాలు, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లి స్థిరపడడం ఎక్కువ. ఈ నేపథ్యంలో ఏపీ రూ. 2,07,771 తలసరి ఆదాయం సాధించడం నిజంగా ప్రశంసనీయం. ఐటీ, ఇతర టెక్నాలజీ రంగాలు, గట్టి పునాదులున్న ఫార్మా రంగాల ద్వారా 21వ శతాబ్దపు నగరంగా రూపుదిద్దుకున్న గ్లోబల్ సిటీ హైదరాబాద్ అంతర్భాగం కావడం వల్ల తెలంగాణ దక్షిణాదిన తలసరి ఆదాయంలో అగ్రభాగాన నిలిచింది. తొమ్మిదేళ్ల క్రితం సొంత ప్రయాణం మళ్లీ ప్రారంభించిన ఏపీ తలసరి ఆదాయంలో మంచి ప్రగతి సాధించిందనే చెప్పవచ్చు. కాగా తలసరి ఆదాయంలో జాతీయ సగటు అయిన రూ. 1,50,007ను ఈ ఐదు దక్షిణాది రాష్ట్రాలు దాటి అందనంత ముందుకెళ్లడం ఈ ప్రాంతంలోని ఆర్థిక, సామాజిక, మౌలిక సదుపాయాల పునాదులకు అద్దంపడుతోంది.

దక్షిణాదిన ఈ ఐదు రాష్ట్రాల్లో కర్ణాటక, తెలంగాణ మధ్య ఆర్థికాభివృద్ధికి సంబంధించి గట్టి పోటీ ఉందని కూడా ఆర్బీఐ గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే, మిగిలిన మూడు రాష్ట్రాలూ మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ సహా ఈ ఐదు దక్షిణాది రాష్ట్రాలూ భారత ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజన్లుగా ఉపయోగపడుతున్నాయి.

## కాకినాడ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఎసిబి సోదాలు

### - అక్రమ నగదు, బంగారం గుర్తింపు

### - సోదాలు కొనసాగుతాయి: ఎసిబి అడిషనల్

**కాకినాడ సిటీ, మే 8, ప్రభాతవార్త :** కాకినాడ జిజిహెచ్‌లో అవినీతి నిరోధకశాఖ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. జిజిహెచ్‌లో జూనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్న వై.సత్యనారాయణపై వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదులపై ఏసిబి బృందాలు జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ బా ్లకులో, సత్యనారాయణ బంధువుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిబి అడిషనల్ ఎస్పి సౌజన్య మీడియాతో మాట్లాడారు. జిజిహెచ్ ఉద్యోగి అయిన సత్యనారాయణపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని తెలిపారు. మొత్తం 5 బృందాలుగా సత్యనారాయణ బంధువులు, ఆయన భార్య బంధువుల ఇళ్లపై సోదాలు నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం వరకూ చేసిన సోదాలలో 60 కాసుల బంగారం, వెండి, నలభై వేవు నగదు కనుగొన్నామని, కొన్ని కీలక డాక్యుమెంట్లు సైతం గుర్తించామని , పూర్తి సోదాలు తర్వాత వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ సోదాల్లో ఏసీబిసిఐ సతీష్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఎత్తివేయండి : ఎపిజెఎసి అమరావతి

**ప్రభాతవార్త-ఏలూరు**

ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు, సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని ఏపిజెఏసి అమరావతి ఏలూరు జిల్లా చైర్మన్ కె.రమేష్ కుమార్ కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఏలూరులోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను ప్రభుత్వం సంబంధంలేని పనులకు కేటాయించి వేధిస్తుందని ఆరోపించారు. ఉపాధ్యాయులంటే నేటి తరానికి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది సమాజాభివృద్ధికి కృషి చేసేవారని, అటువంటి ఉపాధ్యాయులతో సంబంధం లేని పనులు చేయించడం దారుణమన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్ళిన వెంటనే మరుగుదొడ్ల ఫోటోలు తీసి వాటిని వివిధ రకాల ప్రభుత్వ అధికారుల యాప్‌లలో అప్‌లోడ్ చేయమనడం బాధాకరమన్నారు. అంతేకాకుండా చిన్నపాటి కారణాలకు కూడా ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకుని సస్పెన్షన్‌లు చేయడం సరికాదన్నారు. ఇటీవల కాలంలో సిపిఎస్ రద్దు కోసం నిరసన తెలిపిన ఉపాధ్యాయులు, ఉద్యోగులపై పెట్టిన అక్రమ కేసులు, బైండోవర్లు ఎత్తివేయాలని లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిజెఏసి అమరావతి ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏ.ప్రమోద్ కుమార్, కె.రవిచంద్రరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ జిల్లా కార్యదర్శి ఆర్.వీరబాబు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్ వెంకటేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏపిజెఏసి అమరావతి చైర్మన్ రమేష్ కుమార్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు

## కాంగ్రెస్ అభ్యర్థి తరపున రఘువీరా ఎన్నికల ప్రచారం

**అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి, కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ ముఖ్యంగా తెలుగువారు ఎక్కువగా వున్న ప్రాంతాల్లోను, మడకశిరకు సమీపంలో వున్న కర్ణాటకలోని జిల్లాల్లో రఘువీరారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చాలా కాలంగా రాజకీయాలకు దూరంగా వున్న రఘువీరారెడ్డిని కాంగ్రెస్‌పార్టీ అధిష్టానవర్గం ఢిల్లీకి పిలిపించి కర్ణాటక ఎన్నికల పరిశీలకునిగా బాధ్యతలు అప్పగించింది. ఈ నేపథ్యంలో రఘువీరారెడ్డి కర్ణాటక ఎన్నికల ప్రచారం మొదలైనప్పటి నుండి ఏదో ఒక నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తూ వస్తున్నారు. సోమవారం రోజు బెంగుళూరు నగరంలోని జయనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సౌమ్యరెడ్డి తరుపున ప్రచారంలో రఘువీరారెడ్డి పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కా ంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ చవితిన లక్ష్మీ గణపతి హోమం

**ఇంద్రకీలాద్రి, మే 5, ప్రభాతవార్త :** బెజవాడలోని పవిత్ర శ్రీ కృష్ణమ్మ నదీతీరంలో వెలసిన దుర్గమ్మ ఆలయంలో యికపై ప్రతి మాసము పౌర్ణమి తరువాత వచ్చే సంకష్టహర చతుర్దిన నిర్వహించే ఏర్పాటుతో ఈ నెల 8వ తేదీన ఉదయం 8 నుండి 10 గంటల వరకు చిన్న రాజగోపురం ఎదుట ఏకశిల లక్ష్మీ గణపతి విగ్రహాము ఎదుట శ్రీ సంకట హర లక్ష్మీ గణపతి హోమం నిర్వహించుటకు ఆలయ వైదిక కమిటీ నిర్ణయించడమైనది. ఈ ఆర్జిత సేవలో దంపతులకు రూ.1,000/- ఉభయ రుసుముగా నిర్ణయించడమైనది. ఈ విశేష సేవలో పాల్గొని తమ సంకటములు పరిహరించుకొనుటకు ఈ సేవలో పాల్గొన్న భక్తులకు 1-శేషవస్త్రము, 1-రవిక, 1-పెద్దలడ్డు, ఉండ్రాళ్లు-5 స్వామి వారి ప్రసాదముగా అందచేయబడుతుందని ఆలయ ఈవో తెలిపారు. అలాగే శుక్రవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ మాతపితలైన దుర్గామల్లేశ్వరులు వెలసిన ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్, కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బచ్చు మాధవీకృష్ణ, చింకా శ్రీనివాసరావు, చింతా సింహాచలం, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది, అర్చకులు, లయ ఇంజనీరింగ్ అధికారులు మరియు ఆలయ సిబ్బంది కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి ఉదయం అధిక భక్తులతో ఊరేగింపుగా బయల్దేరి కుమ్మరిపాలెం, నాలుగుస్తంబల సెంటర్, కబేళాసెంటర్, మిల్క్‌ఫ్యాక్టరీ, చిట్టినగర్, శ్రీనివాసమహల్, బ్రాహ్మణవీధిల మీదుగా శ్రీ అమ్మవారి ఆలయానికి గిరి ప్రదక్షణ చేయుటకు ఏర్పాట్లు చేసినట్లు ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.



విరాళం అందిస్తున్న దాతలు

## నెరవేరిన అనంత వాసుల కల

### - ఇకపై అనంతపురం అర్బన్ మండలం, అనంతపురం రూరల్ మండలం

### - సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే అనంత కృతజ్ఞతలు

**అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో** దశాబ్దాల ఎదురుచూపు ఫలించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషి ఫలితంగా అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్ మండలాలు ఏర్పడ్డాయి. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ సోమవారం జిఒ 206 జారీ చేశారు. దీంతో ఇకపై అనంతపురం అర్బన్ మండలం, అనంతపురం రూరల్ మండలాలకు వేర్వేరుగా తహశీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ప్రజలకు పరిపాలన, ప్రభుత్వ సేవలు మరింత చేరువకానున్నాయి. జిఒ విడుదలపై అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## రాత్రి వేళలో మహిళల కోసం ఉమెన్ డ్రాప్ ఎట్ హోం అమలు : ఎస్పీ ప్రశాంతి

**ప్రభాతవార్త-ఏలూరు:** అర్ధరాత్రి సమయాల్లో ప్రయాణించే మహిళలు ఎటువంటి అఘాయిత్యాలకు గురికాకుండా వుండేందుకు ఏలూరు జిల్లా ఎస్పీ ఒక వినూత్న రక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సేవలు అందుబాటులో రావడం వల్ల అర్ధరాత్రి వేళలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు పోలీసు రక్షణ లభిస్తుంది. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే మహిళల రక్షణకు తనదైన శైలిలో స్పందిస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో అమలు చేయబోయే ఉమెన్ డ్రాప్ ఎట్ హోం కార్యక్రమాన్ని ప్రప్రథమంగా సోమవారం జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో ప్రారంభించారు. ఏలూరు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో మహిళలు రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఒంటరిగా ప్రయాణ సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురైతే అటువంటి వారు కంట్రోల్ రూం నెంబర్ 100, 112 లేదా 8332959175 నెంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే అటువంటి ఒంటరి మహిళలను ఉమెన్ డ్రాప్ ఎట్ హోం వాహనంలో మహిళా కానిస్టేబుల్‌తో వచ్చి వారిని గమ్యస్థానానికి చేర్చడం జరుగుతుంది.

అందువల్ల ఈ అవకాశాన్ని రాత్రి సమయాల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళలు సద్వినియోగం చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్పీ ప్రశాంతి సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ కనీస పౌర బాధ్యత

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారికి బంగారుపతకం అందిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, మే8 ప్రభాత వార్త ప్రతి నిధి:** రక్త_దానం అత్యంత ఉత్కృష్టమైదని, మరణ శయ్యపై వున్న మరో మనిషికి పునర్జన్మను ఇచ్చే గొప్ప వరమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి లక్ష్యం కావాలన్నారు. ఇది కనీస పౌరబాధ్యతగా గుర్తించాలన్నారు. ఏపీలో మారుమూల ప్రాంతాలకు సైతం రెడ్ క్రాస్ సేవలను విస్తరింపజేయడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ అనుసరిస్తోన్న ఆదర్శ ప్రాయమైన మానవతా స్ఫూర్తిని మరింత వ్యాప్తి జేయాలన్నారు. అప్పుడే ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సేవలు అందుకోగలుగుతారన్నారు. ప్రతి వ్యక్తి రెడ్‌క్రాస్‌లో భాగస్వాములు కావాలన్నారు.ఖ్వ ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం" సందర్భంగా విజయవాడ రాజ్‌భవన్ వేదికగా సోమవారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. రెడ్ క్రాస్ రాష్ట్రశాఖ అధ్యక్షుని హోదాలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు రెడ్‌క్రాస్ బాధ్యులు, ఉన్నతాధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డునాంట్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ వేడుక జరుపుకుంటున్నామన్నారు. ఈ బలమైన మూలాలను కలిగిన గొప్ప మానవతా సంస్థను ప్రపంచానికి పరిచయం చేసారన్నారు. రాష్ట్రక్రాస్ సంస్థ ఆయా అవసర సందర్భాల్లో స్పందించి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరిత ఉద్యమం తరహాలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఐఆర్‌సీఎస్ ఆదేశాలకనుగుణంగా ఏపీలో నిర్వహించడం అభినందనీ యమన్నారు. కోవిడ్ సమయంలో రాష్ట్ర క్రాస్ విభాగం చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ నిజంగా కరోనా సంక్షోభ సమయంలో ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సంస్థ సేవలు మరులేమన్నారు. రోగులకు అందుబాటులో ఆక్సిజన్, మందులు, మాస్కులు ఉంచిందన్నారు. భారతీయ రెడ్ క్రాస్ సంస్థ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర విభాగం కార్యచరణ పెట్టాలన్నారు. క్లైమెట్ యాక్షన్ ఫండ్ స్వచ్ఛంధంగా వితరణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ దునాంట్ చిత్రపటానికి గవర్నర్ హరిచందన్ నివాళిని అర్పించారు. వైద్య విద్యా డైరెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, శ్రీకేష్ బి లంతకర్, ఆయా జిల్లా కలెక్టర్లుకు రెడ్ క్రాస్ ద్వారా అత్యుత_మ సేవలను అందిస్తున్నందుకు బంగారు పతకాలను అందించారు.

## సైబర్ నేరగాళ్ల ఉద్యోగ ప్రకటనలు నమ్మి మోసపోవద్దు : ఎస్పీ ప్రశాంతి

**ప్రభాతవార్త-ఏలూరు** ఉద్యోగాలు, వ్యక్తిగత ఆన్‌లైన్ రుణాలు ఇప్పిస్తామని సోషల్ మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను నమ్మి సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోవద్దని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి అన్నారు. సోమవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్ళు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతుంటారని హితవు పలికారు. సైబర్ నేరగాళ్ళు ఉద్యోగ ప్రకటనల ద్వారా ప్రజల ఆర్థిక అవసరాల కోసం రుణ సదుపాయం ఇప్పిస్తామని చెబుతూ వచ్చే మెసేజ్‌లు, లింకుల పట్ల ప్రజలు ఆకర్షితులై వాటికి స్పందిస్తే వెంటనే వారి వ్యక్తిగత సమాచారం తస్కరించి బ్యాంకు అక్కౌంట్‌లో వున్న సొమ్మును ఖాళీ చేస్తారని వివరించారు. అందువల్ల ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తమై అవగాహన పెంపొందించుకుని జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ మోసాలకు గురైతే అటువంటి వ్యక్తులు టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా స్పందనలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఒక వృద్ధుడు లోపలకి వెళ్ళలేని పరిస్థితుల్లో ఎస్పీ కార్యాలయం వెలుపల వేచివున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ ప్రశాంతి స్వయంగా ఆమె తన ఛాంబర్ నుండి బయటకు వచ్చి వృద్ధుడి వద్దకు వెళ్ళారు. ఆ వృద్ధుడు ఎక్కడ నుండి వచ్చాడు, ఏ సమస్యతో సతమతమవుతున్నారనే విషయాలపై ఆరా తీశారు. అదే విధంగా ఆ వృద్ధుడి ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి వెంటనే సంబంధిత పోలీసు అధికారితో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఇటీవల ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంతి పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అందరినీ ఆశ్యర్యానికి గురిచేస్తుంది. స్పందనకు వచ్చే అర్జిదారులకు ప్రతి వారం సత్యసాయి ట్రస్ట్ సేవా విభాగం ఆధ్వర్యంతో భోజన సదుపాయం కల్పించడం పట్ల పలువురు ఎస్పీ ప్రశాంతిని అభినందిస్తున్నారు. కాగా చింతలపూడి మండలానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేస్తూ తన కుమార్తెను అదనపు కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఏలూరు త్రీటౌన్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తూ తన కుటుంబ అవసరాల నిమిత్తం రూ.50 వేలు రుణం తీసుకుని తీర్చివేసినప్పటికి తనను తిరిగి సొమ్ముల కోసం వేధించే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. జంగారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తూ ఉద్యోగం పేరుతో నకిలీ ధృవీకరణపత్రాలతో ఉద్యోగాలు ఇప్పించి పది మంది వ్యక్తుల నుండి రూ.30 లక్షలు వసూలు చేసి మోసగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అదే విధంగా ఉద్యోగాల పేరుతోనే మరి కొందరి నుండి రూ.12 లక్షలు తీసుకుని మోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇదే ప్రాంతానికి చెందిన వేరే వ్యక్తి ఫిర్యాదు చేశారు. వీటన్నింటిపై పరిశీలించిన ఎస్పీ ప్రశాంతి సంబంధిత ప్రాంత పోలీసు అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆ నివేదికను కార్యాలయానికి అందజేయాలన్నారు.



బాధితుడి వద్దకు స్వయంగా వచ్చి సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ డి.మేరి ప్రశాంతి

# రాష్ట్ర ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న చంద్రబాబు

### - సిఎం జగన్ పాలనలో ఉద్యోగ విప్లవం - మంత్రి గుడివాడ అమర్నాథ్

**అమరావతి, మే 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కొంతకాలంగా రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రగతి, రాష్ట్రానికి వస్తున్న ప్రాజెక్టులను చూసి తట్టుకోలేక ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాస్తున్నాయని, వారి రాతలు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా, ప్రజల ఆలోచన విధానాన్ని మార్చాలనే ప్రయత్నంలా కన్పిసోత ందని పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు.. చంద్రబాబునకు గద్దెనెక్కించాలనే వారి తపన చూస్తే నిజంగా జాలేస్తోందని అన్నారు. ఎలాగోలా చంద్రబాబు, తెదేపాను అధికారంలోకి తీసుకురావాలని వారు తపన పడుతున్నారన్నారు.. చంద్రబాబు వస్తే మళ్లీ ప్రజలకు గ్రాఫిక్స్ చూపి మోసం ఏసి దోచుకోవాలనేదే వారి ఆలోచన అన్నారు. విశాఖలో రూ.22 వేల కోట్ల పెట్టుబడితో దేశంలోనే మొదటిసారిగా ఆదానీ డేలా సెంటర్ ఏర్పాటుకు సిఎం శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు.. ఉత్తరాంధ్ర ప్రజల కలైన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు రూ.4200 కోట్లతో శంకుస్థాపన ,శ్రీకాకుళంలోప్రతిష్టాత్మక మూలపేట పోర్టును రూ,4300 కోట్లతో శంకుస్థాపన జరిగిందన్నారు. ఈనెల 22న రూ.5వేల కోట్ల విలువైన బందరుపోర్టు శంకుస్థాపన జరగబోతోందని మంత్రి తెలిపారు.. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలోమంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడారు. గత ఏడాది రామాయపట్నం పోర్టు పనులు ప్రారంభించి ఇప్పటికే 40శాతం పనులు పూర్తిచేశామని అన్నారు.ఆ పోర్టులోమొట్ట మొదటి వెసెల్‌ను ఈ ఏడాది డిసెంబర్‌లో తీసుకురావాలని సిఎం జగన్ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కడప స్టీల్ ప్లాంట్ రూ.8800 కోట్లతో జిందాల్ కంపెనీ నిర్మాణ పనులు చురుగ్గా సాగిస్తోందన్నారు. పెద్దఎత్తున రాష్ట్రంలో 4 పోర్టుల ఏరా ్పటు, ఎయిర్‌పోర్టులు, పారిశ్రామిక కారిడర్లు, పరిశ్రమలు ప్రారంభోత్స వాలు , శంకు ... జరుగుతునా ్నయన్నారు.

రాష్ట్రంలో ఉద్యోగ విప్లవం

రాష్ట్రంలో జరుగుతున్నఅభివృద్ధి చూసి తట్టుకోలేక రాష్ట్రప్రభుత్వంపై, సిఎంజగన్‌పై వారు రాస్తున్న రాతలు జుగుప్సాకరంగా మారుతున్నాయని, వారికి అసలు సిగ్గు, శరం ఉందా అని నేను ప్రశ్నిస్తున్నానని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు 4 లక్షల మంది ఉండేవారని, వైఎస్ జగన్ పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య ఆరు లక్షలుదాటిందన్నారు. వీరికి తోడు మూడు లక్షలకు పైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అవకాశం ఇచ్చింది సిఎం జగన్ అన్నారు..ఈ ఉద్యోగాలన్నీ ఎవరికి వచ్చాయని, వేరే దేశంలో ఉన్నవారికి ఇచ్చారా అనేది ఆ పత్రిక కథ చెప్పాలన్నారు. ఒక్క సచివాలయ వ్యవస్థ ద్వారానే సుమారు 1.30లక్షల మందికి శాశ్వత ఉదో ్యగాలు ఇచ్చామన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో కొత్తగా 49వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 52 వేల మందికి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుతవ ంలో విలీనం చేశామన్నారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే అవి వారికి కన్పించటం లేదన్నారు.

పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్:

ప్రైవేటు రంగంలోకేవలం ఎంఎస్ఎంఇ సెక్టార్‌లోనే నాలుగేళ్లలో రూ.24వేల కోట్ల పెట్టుబడులు వస్తే, 12.60 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని మంత్రి తెలిపారు. భారీ పరిశ్రమలో 85వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు.. ఎలక్ట్రానిక్స్, ఐటి సెక్టార్‌లో చంద్రబాబు హయాంలో రూ.వెయ్యి కట్లో పెట్టుబడులు, 14వేల మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయన్నారు. ఈ నాలుగేళ్లలోసిఎం జగన్ సారథ్యంలో రూ.5700 కోట్ల పెట్టుబడులు, 30వేల మందికి ఎలక్ట్రానిక్స్, ఐటి సెక్టార్లలో ఉద్యోగావకాశాలు వచ్చాయన్నారు.



## వైఎస్సార్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీటి వ్యవస్థ ఏర్పాటు : సిఎం జగన్

**విజయవాడచ, మే8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సుమారు అయిదు లక్షల మంది నిరుపేదకుటుంబాలకు సొంతింటికల తీరబోతుంది. నవరత్నాలు పేదలందరి ఇళ్ళు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఇళ్ళను నిర్మించి ఇస్తోంది. అన్ని మౌలిక వసతులను ఈ ఇళ్ళలో కల్పిస్తోంది. ప్రతి ఇంటికి మంచినీరు అందే విధంగా చర్యలు తీసుకుంది. ఇందుకు అనుగుణంగా ప్రతి జగనన్నకాలనీలో ప్రత్యేక రక్షిత మంచినీటి వ్యవస్దను ఏర్పాటు చేసే దిశలో చర్యలు తీసుకుంటుంది. లబ్దిదారులు సౌకర్యవంతంగా నివసించేందుకు వీలుగా 340 చదరపు అడుగుల ఇంటి నిర్మాణంలో బెడ్‌రూమ్, హాల్, వంటగది, సాన్నాలగది, టాయిలెట్, వరండాతో పాటుగా ప్రతి ఇంటికి రెండు ఫ్యాన్లు ,రెండూ ట్యూబ్‌లైట్లు, నాలుగు బల్బులు, ఒక సింటెక్స్ టా ్యంక్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్న సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఇళ్ళ నిర్మాణం జరుగుతుంది. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా జగనన్న ఇళ్ళను సాముహికంగా ఒకే నమునాలో ప్రభుత్వం నిర్మిస్తోంది. జగనన్న కాలనీల పేరిట నిర్మించే ఆవాసిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ విద్యుత్తును ఉచితంగా అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఇందు కోసం రాష్ట్ర వ్యాప _ంగా నిర్మాణమయ్యే జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41 కోట్లును కేటాయించింది.. ఇళ్ళను నిర్మిస్తున్న ఆవాశిత ప్రాంతాలైన జగనన్న కాలనీలను ఊళ్ళు మాదిరిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి తొలి విడుతగా 8900 లేఅవుట్లల్లో 11.26 లక్షల ఇళ్ళ నిర్మాణాలకు మొత్తం 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీరు, రూ.22,587కోట్ల వ్యయంతో సిమెంటురోడ్లు, కాలనీ సైజును బట్టి భూగర్భమురుగునీటి సదుపాయం కల్పిసా _మన్నారు. రూ.4,986కోట్లు వ్యయంతో అండర్ గ్రౌండ్ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామన్న మన కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా పనులు సత్వరం జరగాలన్నారు.. రూ.627కోట్ల వ్యయంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఇతర సదుపాయాల కోసం రూ.567కోట్లు వ్యయం చేస్తామనా ్నరు. జగనన్న కాలనీల్లో ఉచిత ఇళ్ళ నిర్మాణాల కోసం గృహాలు మంజూరైన లబ్దిదారులు ప్రభుత్వం నిర్దేశించిన మూడు పద్దతుల్లో తమకిష్టమైన పద్దతిని వారే ఎంచుకుని వెసులుబాటు కుడా కల్పిస్తున్నామన్నారు. ఇందులో మొదటి పద్దతిలో ప్రభుత్వం ఇచ్చిన నమునా ప్రకారం ఇళ్ళు నిర్మించుకోవటానికి అవసరమైన నాణ్యమైన నిర్మాణ సామా గ్రిని ప్రభుత్వమే సరఫరా చేసి లేబర్ చార్జీలకు డబ్బు ఇస్తుందన్నారు. లబ్దిదారులే ఇల్లు నిర్మించుకోవచ్చునన్నారు. రెండవ పద్దతిలో ఇంటి నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామాగ్రిని లబ్దిదారులు తామే తెచుకుంటామంటే, తమకు నచ్చిన చోటు నుండి కొనుక్కొని ఇళ్ళు నిర్మించుకుంటే, దశలవారీగా పురోగతిని బట్టి ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు బ్యాంకు ఖాతాలకు చెల్లింపులు చేస్తోందన్నారు. లబ్దిదారులు తాము ఇళ్ళు కట్టుకోలేమని చెబితే ఆ బాధ్యత అంతా ప్రభుత్వమే తీసుకుని కట్టించమంటే, ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం ఇల్లు నిర్మించేందుకు అవసరమైన నిర్మాణ సామాగ్రిని సరఫరా చేస్తామన్నారు. దీంతో పాటుగా ఇలు నిర్మించేకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహాకారాలు ప్రభుత్వమే దగ్గరుండి అందించి

# సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో భూబాధితుడు ఆత్మహత్యాయత్నం

## అడ్డుకున్న పోలీసులు.. తప్పిన ప్రాణాపాయం



ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్న బాధితుని అడ్డుకుంటున్న పోలీసులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ భూనిర్వాసితుడు తనకు న్యాయం చేయాలంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించాడు. బాధితుడు పిల్లి అశ్వత్థామ అందించిన వివరాల ప్రకారం.. సిద్దిపేట కలెక్టరేట్ నిర్మాణం కోసం దుద్దెడ, రాంపల్లి శివారులోని సర్వేనంబరు 663, 143 రైతుల నుంచి భూమిని ప్రభుత్వం తీసుకుంది. అప్పటి కలెక్టర్ వెంకట్‌రాంరెడ్డి భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగం, 200 గజాల ప్లాటు, బోరుబావులకు, పండ్ల తోటలకు సైతం నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తమకు న్యాయం చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న నాథుడు లేడన్నారు. తనకు న్యాయం చేయలంటూ ప్రజావాణి కార్యక్రమంలో పెట్రోల్ పోసుకొని అత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసులు అతడిని అడ్డుకున్నారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. తమకు న్యాయం చేసేవరకు ఉరుకునే ప్రసక్తిలేదని బాధితుడు హెచ్చరించారు.

## వనపర్తి జిల్లాలో ఘోరం

# బట్టలు ఉతకడానికి వెళ్లిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు చెరువులో పడి మృతి

**వనపర్తి ప్రతినిధి, మే 8 ప్రభతవార్త :** వనపర్తి జిల్లా శ్రీరంగపురం మండలం తాటిపాముల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బట్టలు ఉతకడానికి వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెలు మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామంలోని వీరసముద్రం చెరువు వద్దకు బట్టలు ఉతికేందుకు ముగ్గురు బాలికలు వెళ్లారు. ఈ సమయంలో చెరువు లోతు ఎక్కువగా ఉండటాన్ని గమనించలేదు. చెరువులో దిగంతో నీటమునిగి చనిపోయారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. తాటిపాముల గ్రామానికి చెందిన హరిజన్ గంధం కురుమన్న గంధం భాగ్యమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు వీరిలో ముగ్గురు కుమార్తెలు బట్టలు ఉతకడానికి వెళ్లి తిరుపతమ్మ (12), సంధ్య (9), దీపిక (7)లుగా గుర్తించారు. బాలికల మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తుల గాలింపుతో కొద్ది సేపటికే వారి మృతదేహాలు లభ్యం కావడం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గరు ఆడపిల్లలు చెరువులో పడి మృతి చెందడంపై గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బంధువులు, గ్రామస్తులు బాలికల మృతిపై కన్నీటి పర్యంతం అవుతున్నారు. మృతి చెందిన చిన్నారులంతా తాటిపాముల గ్రామంలోని ప్రభుత్వ పాఠాలలో చదువుతున్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సంఘటన జరిగిన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. సమ్మర్ హాలిడేస్ నేపథ్యంలో పేరంట్స్ అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. సంఘటన స్థలంలో డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, తహసిల్దార్ మురళిగౌడ్, ఎస్సై కెటి మల్లేష్, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ సత్యంయాదవ్, ఎంపిటిసి పార్వతమ్మతో పాటు గ్రామ బిఆర్ఎస్ నాయకులు చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. గ్రామస్తులు, మండల ప్రజలు తదితరులున్నారు.

# అడ్రస్‌లేని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు


**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** పంట చేతికొస్తుండగా, మరోపక్క అకాల వర్షాలు పడతున్నా తెలంగాణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఇంతవరకూ ప్రారంభించకపోవడం పట్ల రైతాంగం తీవ్రఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తామని ప్రకటించినా అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. ఇదే అదనుగా దళారులు రైతులను దోచుకుంటున్నారు. మొక్కజొన్నకు కేంద్రం క్వింటాలుకు రూ. 1.962 చొప్పున మద్దతు ధరను ప్రకటించింది. కానీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారులకు మద్దతు ధరకంటే 300, 400 రూపాయల చొప్పున తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా క్వింటాలుకు 1,500 రూపాయల నుండి 1,800 రూపాయల వరకూ దళారులు, వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే సమ యానికి ప్రైవేటులో తక్కువ ధరలకు అమ్ముకుంటారని, అప్పుడు ఇక వాటివల్ల ప్రయోజనం ఎవరికి ఉంటుందనేది రైతుల వాదన. అయితే ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే దానివల్ల వ్యాపారులు, దళారులే బాగుపడతారని అంటున్నారు.

## మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులకు

# బదలీలు, పదోన్నతులు చేపట్టాలి.. షెడ్యూల్ విడుదల చేయాలి

## మంత్రి సబితకు పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూళ్లు)ల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలని పీఆర్‌టీయూ టీఎస్ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాలుగా మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు లేకపోవడంతో ఉపాధ్యాయులు



ఇబ్బం దులు పడుతున్నారని.. ఈ నేపథ్యంలో వారికి బదలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, పీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీష్, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఆనందరావు సోమవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారం రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే విధంగా మార్గదర్శకాలు రూపొందించాలని పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేనను ఆదేశించారని శ్రీపాల్, కమలాకర్ తెలిపారు. బదలీలు, పదోన్నతులు పూర్తిగా పారదర్శకంగా జరిగేందుకు వీలుగా ఆన్‌లైన్ ద్వారా ఈ ప్రక్రియను నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారని పీర్‌టీయూ టీఎస్ నాయకులు తెలిపారు.

## మల్లారం పంప్‌హౌస్‌లో సాంకేతిక లోపం

# నీట మునిగిన పంపులు.. సరఫరాకు అంతరాయం

● పునరుద్ధరణకు అధికారుల చర్యలు

**చిన్నకోడూరు, మే 8, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం మల్లారం గ్రామంలోని హైదారాబాద్‌కు మంచి నీటిని సరఫరా చేసే పంప్ హౌస్‌లో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల కారణంగా నీటి ఒత్తిడి అదుపు చేయకపోవడంతో పెద్దయెత్తున నీరు పంప్ హౌస్‌లోకి చేరడంతో పంపులు నీటి మునిగినట్లు సమాచారం. దీంతో హైదారాబాద్‌కు మంచి నీటిని సరఫరా చేసే పంప్ హౌస్‌లో సాంకేతిక లోపం వలన అదివారం రాత్రి పంపులు నీటి మునగడంతో నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. పంప్‌హౌస్‌లో 9 మోటార్లు ఉండగా 6 మోటార్లు నిరంతరం నీటిని సరఫరా చేస్తాయి.

విద్యుత్ సరఫరాలో సాంకేతిక లోపంతో మోటార్లు పంప్ హౌజ్‌లో నీటిమునిగినట్లు తెలిసింది. వెంటనే సంబంధిత అధికారులు నీటిని సరఫరా చేసే పంపు హౌస్‌కుకు చేరుకొని నీటిని తొలిగించారు. నీటిమునిగిన మోటార్లను మరమ్మతు చేయడానికి హైదారాబాద్‌కు తీసుకెళ్లారు. వాటి స్థానంలో కరీంనగర్ జిల్లా బొమ్మకల్ వాటర్ పంప్‌హౌస్ నుంచి మూడు మోటార్లను తీసుకువచ్చి తాత్కాలికంగా అమర్చారు. దీంతో నీటి సరఫరా ఎప్పటిలాగా జరుగుతున్నట్లు తెలిసింది. సాంకేతిక లోపంగా మోటార్లు నీటమునగడంతో పెద్దమొత్తంలో నష్టం జరిగినట్లు సమాచారం.



మల్లారం పంప్‌హౌస్‌లో నీట మునిగిన మోటార్లు

# మళ్లీ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** వర్షాలు తగ్గి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో రాష్ట్రంలో మళ్లీ విద్యుత్ వినియోగం ఎక్కువవుతోంది. పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కబోతకు గుర వుతున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, గృహాలు, పారిశ్రామికంగాను విద్యు త్‌కు డిమాండ్ పెరుగుతోంది. హైదారాబాద్‌లో అయితే గృహాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం భారీగా పెరిగింది. గత నెలలో విద్యుత్ వినియోగం 14,000 మెగావాట్లకు పైబడి నమోదు కాగా, తదుపరి వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో అకాలవర్షాలు, వడగండ్ల వానలు కురియడం ప్రారంభించాయి. దాదాపు 20 రోజులకుపైగా 5వేల మెగావాట్ల వరకూ సగానికి విద్యుత్ వినియోగం తగ్గిపోయింది. గత నాలుగు రోజులవరకూ వర్షాల ప్రభావంతో ఉష్ణోగ్రతలు తగ్గగా, ఇప్పుడు ఎండలు పెరిగి, వేసవి ఉక్కబోత ఎక్కువ కావడంతో అందుకు అనుగుణంగా విద్యుత్ వినియోగం కూడా పెరు గుతోంది. ఈ నెల 1న రాష్ట్రవ్యాప్తంగా 6,566 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా, ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో 2వ తేదీ నుండి విద్యుత్ వాడకం పెరిగింది. దీంతో 2న 7,271 మెగావాట్లు, 3న 7,379 మెగావాట్లు, 4న 77,988 మెగావాట్లు, 5న 8,271 మెగావాట్లు, 6న 8,141 మెగావాట్లు, 7న 7,337 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినట్లు ట్రాన్స్‌కో అధికారవర్గాలు వెల్లడించాయి.

# 12 నుంచి కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక యూనివర్సిటీలతోపాటు జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2023కు మే 12 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించ నున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి తెలిపారు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాల మూ రు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వీటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎంసీజీ, ఎంఎల్ఐ బీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఈసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం విడుదల చేశారు. నోటి ఫికేషన్‌లో పూర్తి షెడ్యూ ల్‌లను విడుదల చేశారు. మే 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించ నున్నారు. జూన్ 11 వరకు అపరాధ రుసుం లేకుం డా దరఖాస్తులను స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 500తో జూన్ 18 వరకు.. రూ. 2000 అపరాధ రుసుంతో జూన్ 20 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ చివరివారంలో నిర్వహిస్తారని పేర్కొన్నారు.

# ఒఆర్‌ఆర్ లీజు విధి విధానాలను బయటపెట్టాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లీజుకు సంబంధించిన విధి విధానాలను బహిర్గతం చేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదర్‌లోని 158 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును కేవలం రూ. 7380 కోట్లకు 30 ఏళ్లపాటు లీజుకిచ్చిందని తమ్మినేని గుర్తు చేశారు. ఈ లీజు ఇవ్వడం అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. తక్షణమే ఓఆర్ఆర్ లీజు విధివిధానాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాలని తమ్మినేని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు మణిహారంగా, ప్రజలకు సౌకర్యంగా, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉన్న ఓఆర్ఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ముంబయికి చెందిన ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అనే కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం లీజుకివ్వాలని నిర్ణయించిందన్నారు. 6 నెలల క్రితమే కేబినెట్‌లో లీజు నిర్ణయం జరిగినా గోప్యంగా ఉంచిందని.. ప్రతి యేటా పెరుగుతున్న ఓఆర్ఆర్ ఆదాయం మేరకు లీజు నిర్ణయం జరగలేదని తమ్మినేని ఆందోళన వ్యక్తంచేశారు. లీజు ఇవ్వడానికి నిబంధనలను పా టించ లేదని.. వేల కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని.. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆర్థిక నిపుణులు, సంస్థలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను కాపాడు కుంటామని, ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకి స్తామని చెప్పు కుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ తదితరాలను ప్రైవే టు సంస్థలకు కట్టబెట్టకుండా చూడాలని.. లీజుకు సంబంధించిన విమర్శలు వస్తున్నందున ఒప్పంద వివరాలను ప్రజల ముందుంచాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో చర్చలు జరపాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య



పంచాయితీ కార్యదర్శులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం చర్చలకు పిలిచి వారి డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని సిఎం కెసిఆర్‌ను బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు పంచాయితీ, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులతో కలిసి ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. పంచాయితీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాల్లో రెగ్యూలరైజ్ చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారన్నారు. కానీ జివో 26 ద్వారా మరో ఏడాదికి పొడిగించడం జరిగిం దన్నారు. అయినప్పటికీ జీవో 26 ప్రకారం మరో ఏడాది పనిచేసి నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా రెగ్యూలరైజ్ చేయకపోవడంతోనే వారు సమ్మెకు వెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికే వీరి న్యాయమైన డిమాండ్లకు ప్రజాసంఘాలు ,వివిధ రాజకీయ పక్షాలు, అధికార పార్టీ శాసనసభ్యులు సైతం మద్దతు తెలిపారని కానీ ఇంతవరకు ప్రభుత్వం తగురీతిలో స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. సిఎం కెసిఆర్ ఉద్యమాల ద్వారానే గొప్ప జాతీయ నాయకుడిగా గుర్తింపు పొందారని వీరిఉద్యమాలను గౌరవించి ప్రతిష్టకు పోకుండా తమ బిడ్డల్లాగా భావించి ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని కృష్ణయ్య కోరారు. ఈసమావేశంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, రాఘవ జోషి, వేముల రామకృష్ణ, పగిడాల సుధాకర్, హరీష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్య శాఖలో

# 1,442 అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఎంపిక జాబితా విడుదల

## రెండు వారాల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయాలి: మంత్రి హరీశ్‌రావు ఆదేశం

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలో 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) పరిధిలోని 34 స్పెషాలిటీ విభాగాల్లో వీరు ఎంపికయ్యారు. కొత్తగా ప్రారంభమైన మెడికల్ కాలేజీల్లో అభ్యర్థులు కోరుకున్నచోట నియామక ఉత్తర్వులను పొందనున్నారు. భర్తీ ప్రక్రియ కేవలం 5 నెలల రికార్డు సమయంలోనే విజయవంతంగా పూర్తి చేసిన నియామక బోర్డును వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అభినందించారు. పూర్తి పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించి, ఎప్పటికప్పుడు అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తూ, ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటూ అర్హులు ఉద్యోగ అవకాశాలు పొందేలా చేయడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఎంపికైన వైద్యులకు మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సీఎం కేసీఆర్ నిర్ణయంతో రాష్ట్రంలో వైద్య విద్య అవకాశాలు పెరిగి, సూపర్ స్పెషాలిటీ సేవలు మారుమూల ప్రాంతానికి సైతం చేరువ అయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలో అవసరమైన వైద్య సిబ్బంది భర్తీని ప్రభుత్వం ప్రారంభించి, విజయవంతంగా పూర్తి చేసుకన్నట్టు తెలిపారు. ఒకవైపు వైద్యుల భర్తీతోపాటు మరోవైపు 5204 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీని మొదలు పెట్టినట్టు చెప్పారు. అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా స్టాఫ్‌నర్స్ నియామక ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆన్‌లైన్(కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్) ద్వారా పరీక్ష నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తాజాగా ఎంపికైన అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంతో కొత్తగా ఏర్పడిన మెడికల్ కాలేజీల్లోని ఆయా విభాగాల్లో అందించే వైద్య సేవలు మరింత మెరుగు కానున్నాయని మంత్రి తెలిపారు. రెండు వారాల్లోగ కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తిచేసి నియామక ఉత్తర్వులు అందించి, విధుల్లో చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి డిఎంఇను ఆదేశించారు.



దేవరకద్ర రైల్వే ఆర్‌ఒబిని ప్రారంభిస్తున్న మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

# 70 యేళ్లలో కరవు తప్ప ఏంచూడలేదు

## ఇప్పడు పచ్చని పంటలతో కళకళలాడుతున్నది

## మహబూబ్‌నగర్, దేవరకద్రలో మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పర్యటన

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 8 ప్రభతవార్త :** 70 ఏళ్ల గత పాలనలో పాలమూరు కరువును తప్ప ఏం చూడలేదని రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని అప్పనపల్లి వద్ద రెండవ ఆర్ఓబి పనులు, మహబూబ్‌నగర్‌లో పలు అభివృద్ధి పనులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలసి పరిశీలించారు. అనంతరం దేవరకద్ర మండల కేంద్రంలోని 24.50 కోట్లతో నిర్మించిన ఆర్ఒబిని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. గతంలో పాలమూరు ప్రజలు వలసలు తప్ప మరేమి చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక సీఎం కెసిఆర్ హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో, ఎలా మార్పు వచ్చిందో ప్రజలు గమనించాలన్నారు. భీమా, మహాత్మాగాంధి కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తిచేసి ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీళ్లు పారించి సస్యశ్యామలం చేశారన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, సీఎం కెసిఆర్ వద్ద ఏ ఫైల్ పెట్టినా ఏ పనుల కోసం అడిగిన వెంటనే మంజూరు చేస్తామన్నారు. బిఆర్ఎస్ ఇప్పుడు దేవరకద్రకు కంచుకోటలా మారిందన్నారు. ఇప్పటికే నిర్వహించిన రెండు మూడు సీక్రెట్ సర్వేలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి 60 శాతంపైగా మార్కులు వచ్చాయని, కడుపులో పెట్టుకుని చూసుకుంటారని మంచి పేరుందన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగిన గెలిచే సీట్లలో దేవరకద్ర ఒకటి అన్నారు. అనంతరం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పక్కన ఉన్న కర్ణాటక,మహారాష్ట్రలో తెలంగాణ లాంటి పథకాలు ఎందుకు అమలు కావడం లేదో ప్రజలు గమనించాలన్నారు. 70 ఏళ్లు పాలించి ఏం చేయనోళ్లు ఇప్పుడు ఒకసారి అవకాశం ఇవ్వమంటూ మళ్లీ వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక్క చెక్‌డ్యాం కట్టినా ఈ ప్రాంతంకి నీళ్లు అందేవని ఎందుకు కట్టలేదు చెప్పాలన్నారు. కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ జి. రవినాయక్, ఎంపిపిలు, జడ్పీటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# టమోటా ధరలు పతనం

## 25 కిలోల బాక్స్ రూ.100లోపే

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టమోటా ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ఆరుగాలం కష్టించి పండించిన టమోటను మార్కెట్లకు తీసుకువచ్చిన రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో టమోటాల ధరలు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. టమోట ధరలు లేకపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మార్కెట్లలో 25 కిలోల టమోటా బాక్స్ ధర రూ. 50 నుండి 100 రూపాయల లోపు ధర పలుకుతోంది. చేవెళ్లలో ఒక రైతు 30 టమోటా బాక్సులు మార్కెట్‌కు తీసువస్తే ఒక్కో బాక్స్‌ను రూ. 70 లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. అంతకన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేయలేమని వ్యాపారులు స్పష్టం చేస్తుండటంతో కనీసం రవాణా చార్జీలు కూడా రావడం లేదని వాపోతున్నారు.కొం దరు రైతులు అయితే కూలీ ఖర్చులు కూడా రాకపోవడంతో టమోటాలను కోయకుండా తోటల్లోనే వదిలివేస్తున్నారు.

# ములుగులో నేడు తెలుగుదేశంపార్టీ మినీమహానాడు

● రెండు వేల మందితో సమావేశం
● కార్యకర్తల తరలింపునకు ఇన్‌చార్జిల కృషి
● సమావేశానికి హాజరుకానున్న కాసాని జ్ఞానేశ్వర్



**ములుగు, మే 8, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వ ర్యంలో టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతి సందర్భంగా మంగళవారం జరిగే మినీ మహానాడు కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాలులో ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు పార్టీ నేతలు గత వారం రోజుల నుండి ములుగు లో తిష్టవేసి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ మినీ మహానాడును విజయవంతం చేసేందుకు పాటుపడుతున్నారు. నేడు జరిగే ఈ సమావేశానికి సుమారు రెండు వేల మంది కార్యకర్తలను తరలించేందుకు మినీ మహానాడు ములుగు కో ఆర్డినేటర్ మండూరి సాంబశివ రావు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ కొండపల్లి రాంచందర్ రావు పర్యవేక్షణలో ములుగు జిల్లా ఇంచార్జీ ఏర్ల వెంకన్న, నియోజకవర్గాల ఇంచార్జీలు భూక్య సునీత (మహబూబా బాద్), అడప నర్సింగా రావు (నర ్సంపేట), దారావత్ వెంకటేశ్ (డోర్నకల్), ముద్రగడ వంశీ (ఇల్లందు), మాధవీ లత (పినపాక), ఈసం శశిధర్ (భద్రాచలం) వారి పరిధిలోని నియోజక వర్గాల నుండి కార్యకర్తలు తరలించేందుకు కృషిచేశారు. గత వారం రోజులుగా ఆయా నియోజకవర్గాల ఇంచార్జీలు వారి పరిధిలోని గ్రామాలలో తిరుగుతూ ప్రజలను, టిడిపి అభిమానులను సమీకరించారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి, పట్టణ కేంద్రంలో తెలుగుదేశంపార్టీ జెండాలు, బ్యానర్‌లు కట్టడంతో ములుగు ప్రాంతమంతా పసుపుమయం అయింది. మినీ మహానాడు కార్యక్రమం సందర్భంగా మంగళవారం రోజున ఉదయం ప్రేమ్‌నగర్ గట్టమ్మ వద్ద నుండి ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ వరకు బైక్ ర్యాలీ చేపట్టడం, జెండావిష్కరణ కార్యక్రమం చేయడం, స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించడం, అనంతరం పార్లమెంట్ ఇంచార్జి కొండపల్లి రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం కొనసాగుతుంది, సమావేశంలో ఏడాది కాలంలో చనిపోయిన టిడిపి కార్యకర్తలకు నివాళుర్పించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.

## డబ్ల్యుటిసి ఫైనల్‌కు
# రాహుల్ ఔట్ ఇషాన్ ఇన్..!

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా వచ్చే జూన్ ఏడవ తేదీనుంచి ఆస్ట్రేలియాలోప్రారంభం అవుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి భారత్ జట్టులో మార్పులు చేసారు. గాయపడిన ఓపెనర్ కెఎల్ రాహుల్ స్థానంలో యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్‌ని జట్టులోకి ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్ 2023లో ఆడుతూ కెఎల్‌రాహుల్ గాయపడ్డాడు. దాంతో ఇప్పటికే ఐపిఎల్ జట్టు లక్నోసూపర్‌జెయింట్స్‌ని కెఎల్‌రాహుల్ వీడగా ఆతనిస్థానంలో కరుణ్‌నాయర్‌ని తీసుకున్నారు. ఇక తుదివిడత జట్టులో కెప్టెన్‌గా రాహుల్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లి, అజింక్య రహానె, ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉంటారు. స్టాండ్‌బైగా రుతురాజ్‌గైక్వాడ్, ముకేష్‌కుమార్, సూర్యకుమార్‌యాదవ్‌లను ఎంపికచేసారు.

# ధోనీ కెప్టెన్సీ ఉంటే ఆర్సీబీకి టైటిల్
## పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్



**ముంబయి:** ఐపిఎల్ చరిత్రలో అత్యధిక టైటిళ్లను సాధించిన జట్టుగా ముంబయి ఇండియన్స్ పేరిట రికార్డు ఉంది. కెప్టెన్ రోహిత్ సారథ్యంలోనే ఐదు కప్‌లను ముంబయి గెలిచింది. తర్వాత ఎంఎస్‌ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు టైటిళ్లను గెలిచింది. స్టార్లతోకూడిన ఆర్సీబీ జట్టుమాత్రం ఒక్కసారి కూడా కప్ గెలవలేదు. మూడుసార్లు ఫైనల్‌కు చేరినా టైటిల్‌మాత్రం సాధించలేదు. అనిల్‌కుంబ్లే 2009, డానియల్ వెటోరి 2011, విరాట్‌కోహ్లి 2016 సారథ్యంలో బెంగళూరు ఫైనల్‌కువెళ్లింది. ప్రస్తుత సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. ఈక్రమంలో ఆర్సీబీ టైటిల్‌గెలవలేక పోవడంపై పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్ తీవ్ర వ్యాఖ్యలుచేసాడు. ఆర్సీబీ కూడా మూడు ఐపిఎల్ టైటిళ్లను గెలిచేది. ఎంఎస్‌ధోనీ వారికి కెప్టెన్‌గా ఉండి ఉంటే అది సాధ్యం అయ్యేది. ఇప్పటివరకూ బెంగళూరు ఒక్కటీ గెలవేలుద. అయినా ఫ్యాన్స్ నుంచి భారీ మద్దతు వస్తోంది. టాప్ ప్లేయర్లు ఆజట్టుసొంతం. విరాట్‌వంటి స్టార్‌ప్లేయర్‌ఉన్నా దురదృష్టవశాత్తూ విజేతగా నిలవలేకపోతోంది. అదే ధోనీ ఆర్సీబీ కెప్టెన్ అయి ఉంటే ఆమూడు టైటిళ్లను గెలిచేది. జట్టుకు కెప్టెన్‌గా ఉండటం ధోనీకి అలవాటుగా మారిపోయింది. విరాట్‌కూడా ఇదేబాటలో ఉన్నా ధోనీ మాయమాత్రంప్రత్యేకం అన్నాడు. ఆతడి మదిలో మ్యాచ్‌కు సంబంధించినన రపణాళికలు సిద్ధంగా ఉంటాయని, బయటకు కూల్‌గా కనిపించినా దోనీ ప్లాన్ మాత్రం జరుపుతూనే ఉంటాడని వెల్లడించాడు. విరాట్‌కూడా ఆటగాళ్లనుప్రోత్సహిస్తాడని, ధోనీ కూడా కూల్‌గా సహచరల్లో విశ్వాసం నింపుతాడన్నాడు.



# ఐసిసి ఫస్ట్‌ర్యాంక్ 48 గంటల్లో ఆవిరి!

**కరాచి:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తొలిసారి నిలిచిన పాకిస్థాన్‌కు ఆ ఆనందం 48 గంటల్లోనే ఆవిరి అయిపోయింది. రెండు రోజులకే మూడోస్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి వన్డేలో ఓడిన పాక్ తొలతిస్థానాన్ని ఆస్ట్రేలియాకు కోల్పోయింది. కివీస్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను 4:1 తేడాతో గెలిచినా చివరి మ్యాచ్‌లో ఓడిపోవడంతో పాకిస్థాన్ టాప్ పొజిషన్‌నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌తోజరిగిన నాలుగో వన్డేలో 102 పరుగులు తేడాతో గెలిచిన పాక్ డెసిమల్స్ తేడాతో భారత్, ఆస్ట్రేలియా జట్లను వెనక్కినెట్టి ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానానికి వచ్చింది. పాకిస్థాన్ వన్డేల్లో నంబర్‌వన్‌జట్టుగా నిలవడం ఇదేతొలిసారికావడంతో పాక్ ఫ్యాన్స్ సంతోషించారు. అదేసమయంలో బాబర్ ఆజమ్ 97 ఇన్నింగ్స్‌లో వన్డేల్లో వేగంగా ఐదువేల పరుగుల మైలురాయిని చేరుకున్న క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. చివరి వన్డేలో న్యూజిలాండ్ 47 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. దీనితో పాక్ మూడోస్థానానికి పడిపోయింది. 113 పాయింట్లతో ఆసీస్ తొలిస్థానంలో ఉంటే 113 పాయింట్లతోనే భారతక్ష్ రెండోస్థానంలోనిలిచింది. 112పాయింట్లతో పాక్ తర్వాతస్థానంలోనిలిచింది. పాక్‌చేతిలో వన్డేసిరీస్‌లో ఓడిన న్యూజిలాండ్ పాయింట్లపట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్‌పై అద్భుతంగా ఆడినట్లు చెప్పిన బాబర్ ముగింపు మాత్రం తాము కోరుకున్న విధంగా లేదన్నాడు. చివరివన్డేలో తాము టాపర్డర్ ఆకట్టుకోలేకపోయిందన్నాడు. ఆఘా, ఇఫ్తికర్‌మంచి భాగస్వామ్యం ఇచ్చినా గెలవలేకపోయామన్నాడు.

## లక్నో జట్టుకు పేసర్
# మార్క్‌వుడ్ దూరం!




**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు మరో షాక్ తగిలింది. తొడ కండరాల గాయంతో కెప్టెన్ రాహుల్ సీజన్ మొత్తానికి దూరం కాగా తాజాగా స్టార్ పేసర్ మార్క్‌వుడ్ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. తన సతీమణి సారా లోన్స్‌డేల్ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో ఈ ఇంగ్లండ్‌పేసర్ స్వదేశానికి వెళుతున్నాడు. ఈ అంశాన్ని ఆతడే స్వయంగా లక్నో సూపర్ జెయింట్‌సన మీడియా ప్రతినిధికి వెల్లడించాడు. ఈ విడియోను లక్నో యాజమాన్యం ట్విట్టర్ వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే మార్క్‌వుడ్ మేనేజ్‌మెంట్‌కు సైతం తెలిపాడు. రెండో బిడ్డ న్మించిన తర్వాత వెళ్లిపోతానని కూడా చెప్పాడు. మళ్లీ వస్తాడా రాడా అనేదానిపై స్పష్టత లేదు. ఆతడు చెప్పినమాటలు వింటేమాత్రం మళ్లీ వచ్చే ఛాన్స్ లేదు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌లు ఆడిన మార్క్‌వుడ్ 11 వికెట్లతో జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. నాభార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అందుకే స్వదేశానికి వెళ్లాలనుకుంటున్నా. మళ్లీకచ్చితంగా రావడానికి ప్రయత్నిస్తా. నన్ను క్షమించండి ఈసీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు మాత్రమే ఆడాను. ఆడిన మ్యాచ్‌ల్లో వికెట్లుకూడా తీసాను అని చెప్పాడు. లక్నో ఫ్రాంచైజీలోభాగం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపాడు. గాయాల బెడదతో సతమతం అవుతున్న లక్నోకు మార్క్‌వుడ్ దూరం కావడం కోలుకోలేని షాక్. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన లక్నోన ఐదుమ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించి పాయింట్లపట్టికలో మూడో స్థానంలోకొనసాగుతోంది. చివరిమూడుమ్యాచ్‌లకు మూడు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు విజయాలుసాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.





## స్పైడర్‌మ్యాన్ మూవీకి
# గిల్ డబ్బింగ్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అదరగొడుతున్న టీమిండియా యువ ఓపెనర్ శుభమన్‌గిల్ కొత్త ఛాన్స్ కొట్టేస్తున్నాడు. మాలివుడ్‌మూవీ స్పైడర్ మ్యాన్ ఎక్రాస్‌ది స్పైడర్‌వెర్స్‌కు శుభమన్ గిల్ డబ్బింగ్ చెపుతున్నాడు. గిల్ హిందీతోపాటు పంజాబీ వెర్షన్‌లకు తన వాయిస్‌ను ఇస్తాడు. ఈ సమాచారం మూవీమేకర్స్ సోమవారం వెల్లడించారు. ఈ యానిమేషన్‌చిత్రాన్ని సోని పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా దేశవ్యాప్తంగా జూన్‌రెండున విడుదల చేయనుంది.

ఈ మూవీ పది భాషల్లో రిలీజ్‌కానుంది. కాగా పవిత్ర ప్రభాకర్ అలియాస్ ఇండియన్‌స్పైడర్‌మ్యాన్ అనే క్యారెక్టర్‌నేపథ్యంలో ఇండియన్ వెర్షన్‌మూవీ సాగుతుంది. హిందీ, పంజాబీ భాషల్లో ఇండియన్ స్పైడర్‌మ్యాన్ చిత్రానికి వాయిస్ అందించడం చాలా సంతోషంగా ఉందని గిల్ అన్నాడు. ఈ సినిమా విడుదలకోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లుచెప్పాడు. మంచి ఫామ్‌లో ఉన్న గిల్ గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన గిల్ నాలుగు అర్ధసెంచరీలతో 469 పరుగులుచేసాడు.


# గిల్ మరింత దూకుడు పెంచాల్సిందే: సెహ్వాగ్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెలరేగుతున్న శుభమన్‌గిల్ ఇదే ఫామ్‌తో కొనసాగాలని, అన్ని ఫార్మాట్లలోను గిల్ ఫామ్‌లో ఉన్నా ఇంకా మెరుగ్గా పరుగులుచేయాలని మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సూచించారు. ఒకవేళ నేనే గిల్‌ను అయితే మాత్రం ఇలాంటి ప్రదర్శనతో తృప్తిపడనని, మంచి ఫామ్‌లో ఉండి పరుగుల సంఖ్యను ఇంకా పెంచుకోడానికి కృషిచేస్తానన్నాడు. ఇపుడు గిల్ విషయంలో మాత్రం పెద్దగ ఆమెరుగుదల లేనట్లుంది. షాట్లు అద్భుతంగా పడుతున్నప్పటికీ ఇంకాస్త దూకుడు ప్రదర్శించాలని, లీగ్‌దశలో చివరి మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు చేయాలని, ఈసీజన్‌లో ఆతడినుంచి సెంచరీవస్తుందని ఆశిస్తున్నట్లు సెహ్వాగ్ పేర్కొన్నాడు. చివరివరకూ మరింత దూకుడుతో ఆడాలని, మరిన్ని పరుగులుచేయాలన్నాడు. సీజన్‌ముగిసేసరికి కనీసం 600 నుంచి 700 పరుగులుచేయాలన్నాడు. లక్నో సూపర్‌ఝెయింట్స్‌పై సూపర్ ఇన్నింగ్స్ ఆడిన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌శుభ్‌మన్‌గిల్ 94 పరుగులతో సెంచరీ మిస్‌చేసుకున్నాడు. గుజరాత్ తరపున అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో గిల్ తొలిస్థానంలో ఉన్నాడు. 469 పరుగులుచేసాడు. ఆతడికి చాలాదూరంలో హార్థిక్ పాండ్యా 277 పరుగులతో రెండోస్థానంలో నిలిచాడు.

# ఇన్వెస్టర్లకు చాట్‌జిపిటి కాసుల పంట..

**ముంబై, మే 8:** సాధారణంగా పెట్టుబడులు పెట్టే వారు తమ సొంత పరిజ్ఞానంతో లేదా కొందరు అందించే సూచనలతో ట్రేడింగ్ చేస్తుంటారు. మరికొందరు రిస్క్ తీసుకోలేక మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లలో పెట్టుబడులు పెడుతుంటారు. కానీ ఇప్పుడు ఏఐ ట్రెండ్ ఇందులో సంచలనాలను సృష్టిస్తోంది. పర్సనల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. స్టాక్ పికింగ్‌లో కొంతమంది ప్రముఖ ఇన్వెస్టర్లను ఫాలో అవటం కంటే చాట్‌బాట్ మెరుగైన సలహాలు ఇస్తున్నట్లు కూడా నివేదికలు చెబుతున్నాయి. మార్చి 6-ఏప్రిల్ 28 మధ్య ఫైండర్ డాట్‌కామ్ నిర్వహించినప్రయోగంలో చాట్‌జిపిటి ద్వారా ఎంపిక చేయబడిన 38 స్టాక్‌ల డమ్మీ పోర్ట్ ఫోలియో 4.9శాతం రాబడిని అందించింది. ఇది టాప్ 10 మ్యూచువల్ ఫండ్స్ సగటు కంటే చాలా ఎక్కువని తేలింది. చాట్‌జిపిటి రాక ప్రపంచ వ్యాప్తంగా అనేక విషయాల్లో మార్పులకు నాంది పలికింది. తాజాగా ఫండ్ మేనేజర్ సూచించిన స్టాక్‌లనుంచి చాట్‌జిపిటి రూపొందించిన డైవర్సిఫైడ్ పోర్ట్ ఫోలియోతో కూడిన ఫండ్‌లు మెరుగైనరాబడిని ఇచ్చాయని తెలుస్తోంది. ఫండ్ మేనేజర్లు పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించగల ఫండ్‌లను ఎంచుకుంటారు. కానీ ఇప్పుడు చాట్‌జిపిటి ఈ పనిని చాలా బాగా చేస్తోంది. ఏఐ టూల్ చాట్‌జిపిటి సూచించిన కంపెనీలకు తక్కువ రుణ భారం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ టూల్ సదరు కంపెనీల గ్రోత్ హిస్టరీ వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుసోతనంది. చాట్‌జిపిటి సూచించిన కంపెనీలజాబితాలో మైక్రోసాఫ్ట్, నెట్‌ఫ్లిక్స్, వాల్‌మార్ట్ కూడా ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం చాట్‌జిపిటిలో ఈ సేవలు కేవలం పెయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికోసం నెలవారీ రుసుము 20 డాలర్లుగా ఉంది. అయితే ఈ తరహా పెట్టుబడి నిర్ణయాలు ప్రస్తుతం కొత్త కాబట్టి కొంత జాగ్రత్త పాటించాలి.




# భారత కరెన్సీని వినియోగించుకోలేకపోతున్నాం: రష్యా మంత్రి

**న్యూఢిల్లీ, మే 8:** భారత బ్యాంకుల్లో తమ దేశానికి చెందిన వందల కోట్ల రూపాయలు పోగుపడి ఉన్నాయని రష్యా విదేశాంగ మంత్రి సర్గే లవ్రోవ్ అన్నారు. ఆ సొమ్మును తాము వినియోగించలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. ఇటీవల గోవాలో జరిగిన షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'ఇదొకసమస్య. మేం ఆ నగదును వినియోగించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ఆ రూపాయలను మరో కరెన్సీలోకి మార్చాలి. మా భేటీలో ఈ విషయంపై చర్చించాం" అని లవ్రోవ్ తెలిపారు. ఎస్‌సిఒ సమావేశానికిఅనుబంధంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్, లవ్రోవ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి 11నెలలు రష్యాకు భారత ఎగుమతులు 11.6శాతం తగ్గి 2.8బిలియన్ల డాలర్లకు చేరాయి. అదే సమయంలో దిగుమతులు 41.56 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఈ మేరకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాలు వెల్లడించింది. ఉక్రెయిన్‌పై దాడి వల్ల పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలతో ఆదాయం కోసం రష్యా తక్కువ ధరకే క్రూడాయిల్‌ను విక్రయిస్తుండడమే ఇందుకు కారణం. దీనిని భారత్ తనకు అనుకూలంగా మార్చుకుంది. దాంతో భారత్ మాస్కోకు అతిపెద్ద చమురు దిగుమతిదారుగా మారిపోయింది. ఏప్రిల్ నెలలో ఇరాక్, సౌదీ అరేబియా దేశాల నుంచి భారత్‌కు అయిన చమురు దిగుమతుల కంటే రష్యా వాటానే ఎక్కువగా ఉంది. ప్రస్తుతం భారత చమురు అవసరాల్లో 36శాతం ఒక్క రష్యానే తీరుస్తోంది. ఏప్రిల్‌లో భారత్ సగటున 4.6 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకోగా, అందులో ఒపెక్ దేశాలు 2.1 మిలియన్ బ్యారెళ్లు ఎగుమతి చేయగా, రష్యా 1.67 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు ఎగుమతి చేసింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఏ దశలోనూ దిగజారలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, బలమైన త్రైమాసిక ఫలితాల వంటి కారణాలు సూచీలను ముందుకు నడిపించాయి. చివరికి సెన్సెక్స్ 709.96 పాయింట్లు పెరిగి 61,764.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 195.40 పాయింట్లు పెరిగి 18,264.40 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు మాత్రమే నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మార్చితో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి కోల్ ఇండియా ప్రకటించిన ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో ఈ కంపెనీ షేర్లు మూడుశాతానికిపైగా నష్టపోయింది. చివరికి 1.83 శాతం క్షీణించి రూ.233.05 వద్ద నిలిచింది. కెనరా బ్యాంకు సోమవారం ఫలితాలను ప్రకటించింది. ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం దాదాపు రెండింతలు పెరిగి రూ.3,174.74కి చేరింది. కంపెనీ షేరు 1.37శాతం పెరిగి 314.20 రూపాయల వద్ద నిలిచింది. పెన్నార్ ఇండస్ట్రీస్‌కు రూ.682 కోట్లు విలువ చేసే ఆర్డర్లు లభించాయి. దీంతో కంపెనీ షేరు సోమవారం 6.08 శాతం పెరిగి 75 రూపాయల వద్ద స్థిరపడింది.

# కోకాకోలా, పెప్సీలకు సూడాన్ షాక్..

**ముంబై, మే 8:** ప్రపంచ వ్యాప్తంగా కోకాకోలా, పెప్సీ కంపెనీల శీతలపానీయల ఉత్పత్తులు చాలా ప్రాచుర్యం పొందాయి. ఎన్ని స్థానిక ఉత్పత్తులు ఉన్నప్పటికీ, ఈ రెండు కంపెనీల హవా మాత్రం తగ్గడం లేదు. ఈ కంపెనీల వ్యాపారానికి సంబంధించి చరిత్ర పుటల్లో చాలా పేజీలు ఉన్నాయి. అయితే ఈ ప్రపంచ దిగ్గజ కంపెనీలు సుడాన్ దేశంలోని వివాదం కారణంగా ప్రభావితం అవుతున్నాయి. గమ్ అరబిక్ సరఫరా కొరతను అధిగమించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇది అత్యంత డిమాండ్ ఉన్న ఉత్పత్తి. కూల్ డ్రింక్స్, కాస్మెటిక్స్, మిఠాయిలు వంటి వాటి తయారీలో ఇది చాలా ముఖ్యమైన మూలపదార్థంగా ఉంది. అందుకే




1990ల నుంచి గమ్ అరబిక్ అమెరికా ఆంక్షల నుంచి మినహాయించబడింది. గమ్ అరబిక్ అకాసియా చెట్ల నుంచి లభిస్తుంది. ప్రపంచంలో 70శాతం గమ్ అరబిక్ సరఫరా ఆఫ్రికాలోని సూడాన్ సాహెల్ ప్రాంతం నుంచి ఎగుమతి జరుగుతుంటుంది. ఇది శీతల పానీయాల్లో మూలకాల ను కలిపి ఉంచేందుకు దోహదపడుతుంది. రానున్న 6నెలల్లో గమ్ అరబిక్ లభ్యతఇబ్బందికరంగా మారు తుందని కంపెనీలు ఆందోళన చెబుతున్నాయి. సుడాన్‌లో పరిస్థితులు ఎప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటాయో తెలియక కొనుగోలుదారులు, విక్రయదారులు ఆందోళనలోఉన్నారు. ఈ పరిస్థితుల్లో గమ్ అరబిక్ కొనుగోలుకు కంపెనీలు ప్రత్యామ్నా య దేశాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. గమ్ అరబిక్ లేకుం డా పెప్సీ,

# కేంద్రానికి ఆర్‌బిఐ నుంచి భారీ నగదు బదలీ

**న్యూఢిల్లీ, మే 8:** భారతీయ రిజర్వ్ బ్యాంకు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డివిడెండ్ ఆదాయాన్ని పొందుతుంది. అయితే 2024లో కేంద్రం ఈ మార్గం ద్వారా అధిక ఆదాయాన్ని పొంద నుందని తెలుస్తోంది. వివరాలోలకి వెళితే విదేశీ కరెన్సీ ట్రేడింగ్ ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంకు గణనీయమైన లాభాలను ఆర్జించిందని తెలుస్తోంది. అయితే ఇవి పరోక్షంగా భారత ప్రభుత్వానికి మంచి రాబడిని అందించనున్నాయని తెలుస్తోంది. బడ్జెట్ అంచనాల ప్రకారం కేంద్రానికి రూ.48వేల కోట్లు వస్తాయని అంచనా వేశారు. అయితే పెద్ద స్థాయిలో డాలర్ అమ్మకాలు, తక్కువ ప్రొనిజనింగ్ అవసరాల దృష్ట్యా అంచనాలకు మించి డివిడెండ్ చెల్లింపులు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. తాజా పరిస్థితులను చూస్తుంటే రిజర్వ్ బ్యాంకు ఈ సారి కేంద్ర ప్రభుత్వానికి రూ.70 వేల నుంచి రూ.80వేల కోట్ల మధ్య ఉండవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, భారత ఆర్థిక వేత్త గౌరా సేన్‌గుప్తా అంచనా వేశారు. గత సంవత్సరం సెంట్రల్ బ్యాంకు రూ.30,307 కోట్ల మిగులును కేంద్రానికి బదలీ చేసింది. డివిడెండ్లపై అధిక అవుట్ గో సంవత్సరంలో అధిక వడ్డీరేట్లు కారణంగా కూడా ఉండవచ్చు. ఆర్‌బిఐ రివర్స్ రెపో మోడ్‌లో ఉందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎకనామిస్ట్ మదన్ సబ్నవిస్ తెలిపారు. బాండ్ హోల్డింగ్‌లపై వడ్డీ ఆదాయం, లిక్విడిటీ సర్దుబాటు సౌకర్యం కూడా గణనీయంగా ఎక్కువగా ఉండదని అంచనా. అలాగే సెంట్రల్ బ్యాంకు లోన్స్ అండ్ అడ్వాన్సుల నుంచి వచ్చే వడ్డీ ఆదాయంలో తీవ్ర పెరుగుదలకు దారితీయవచ్చని తెలుస్తోంది.




# వాణిజ్యం

## కృత్రిమ మేధ అణుబాంబుతో సమానం: వారెన్ బఫెట్

**వాషింగ్టన్, మే 8:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌జిపిటి వినియోగంపై ప్రపంచ దిగ్గజ పెట్టుబడిదారుడు వారెన్‌బఫెట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐని సృష్టించడం అంటే అణుబాంబును తయారు చేయడంతో సమానమని అన్నారు. దీంతో కృత్రిమ మేధస్సు వినియోగంపై ఆందోళన వ్యక్తంచేస్తున్న ప్రముఖుల్లో వారెన్ బఫెట్ కూడా ఒకరు. చాట్‌జిపిటి టూల్స్ వినియోగం వల్ల మానం మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని టెస్లాసిఇఒ ఎలాన్‌మస్క్ వ్యాఖ్యానించారు. ఏఐని నిలిపివేయాలని లేఖలు కూడా రాశారు. తాజాగా ఎలాన్ మస్క్ వ్యాఖ్యలకు ఊతం ఇచ్చేలా వారెన్ బఫెట్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. నెబ్రాస్కాలోని ఒమాహాలో జరిగిన బెర్క్‌షైర్ హాత్‌వే వార్షిక సమావేశంలో చర్చ సందర్భంగా




వారెన్ బఫెట్ ఏఐ సాంతికే పరిజ్ఞానాన్ని అణుబాంబుతో పోల్చారు. ఈ అంశాన్ని న్యూయార్క్ పోస్ట్ నివేదించింది. కొంతకాలం క్రితం ప్రముఖ బిలియనీర్, తన స్నేహితుడు బిల్‌గేట్స్ చాట్‌జిపిటి గురించి చెప్పినప్పుడు, దాని సామర్థ్యాల గురించి తెలుసుకొని ఆశ్చర్య పోయా. కానీ సాంకేతికతపై తాను కొంచెం భయపడుతున్నానని చెప్పారు. అన్ని రకాల పనులు ఒక్కరే చేయగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్నప్పుడు మనం మిగిలిన పనుల్నిచేయలేం. కొత్తగా సృష్టించలేం. మనం చేసే పని మంచిదై ఉండొచ్చు. కానీ అందులోనూ కొన్ని దుష్ప్రయోజనాలు ఉన్నాయి. అందుకు సరికొత్త నిర్వచనమే అణుబాంబు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో అణుబాంబు ప్రయోగం రుజువు చేసిందని గుర్తు చేశారు. మనం ఏం చేసినా, ఏది కనిపెట్టినా 200 యేండ్ల తర్వాత ప్రపంచానికి మేలు చేసేలా ఉండాలి. ప్రపంచం మొత్తాన్ని ఏఐ మార్చేస్తుందని నమ్ముతున్నట్లు చెప్పిన ఆయన ఏ టెక్నాలజీ మానవ మేధస్సు కంటే మెరుగ్గా ఆలోచిస్తాయని తాను అనుకోవడం లేదని స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 3rd Mile Stone Renigunta Road, Tirupati-517506 Ph No :2238770, Fax:08772238790, RNI NO.64860/96, Editor: *Damerla Sai Baba, * Responsible for Selection of News under the PRB Act, Regd.:No.H/H.T.P/57, Postal Licence/TRP104/2006/2008 Surcharge:Delhi:40 Ps.

## ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయండి : ఏపిజెఏసి అమరావతి

ప్రభాతవార్త-ఏలూరు : ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు, సస్పెన్షన్లను ఎత్తివేయాలని ఏపిజెఏసి అమరావతి ఏలూరు జిల్లా చైర్మన్ కె. రమేష్ కుమార్ కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఏలూరులోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను ప్రభుత్వం సంబంధంలేని పనులకు కేటాయించి వేధిస్తుందని ఆరోపించారు. ఉపాధ్యాయులంటే నేటి తరానికి విద్యార్థులను భవిష్యత్తరాలకు తీర్చిదిద్ది సమాజాభివృద్ధికి కృషి చేస్తారని, అటువంటి ఉపాధ్యాయులతో సంబంధం లేని పనులు చేయించడం దారుణమన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లిన వెంటనే మరుగుదొడ్ల ఫోటోలు తీసి వాటిని వివిధ రకాల ప్రభుత్వ అధికారుల యాప్లలో అప్లోడ్ చేయమనడం బాధాకరమన్నారు. అంతేకాకుండా చిన్నపాటి కారణాలకు కూడా ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకుని సస్పెన్షన్లు చేయడం సరికాదన్నారు. జీపీఎస్ కాలంలో సిపిఎస్ రద్దు కోసం నిరసన తెలిపిన ఉపాధ్యాయులు, ఉద్యోగులపై పెట్టిన అక్రమ కేసులు, బైండోవర్లు ఎత్తివేయాలని లేనిపక్షంలో అందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి



మినహాయింపు ఇవ్వడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిజెఏసి అమరావతి ప్రధాన కార్యదర్శి బి. రాంబాబు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏ.ప్రమోద్ కుమార్, కె. రవిచంద్రరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ జిల్లా కార్యదర్శి ఆర్. వీరబాబు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత బాస్కెట్ బాల్ వేసవి శిబిరం



పెనుమంట్ర, మే-08, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వేణు గోపాల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉచిత బాస్కెట్ బాల్ వేసవి శిబిరం నిర్వహించుచున్నామని అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు సత్తి సుబ్బన్నారెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ఉండాలని ఆయన అన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడా కారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఆడిన వాళ్ళు ఉన్నారని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని ఆడాలని తెలిపారు. ఈ పోటీలు పీపీఆర్ ట్రస్ట్ మరియు యూత్ బాస్కెట్ బాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సత్తి సుబ్బన్న రెడ్డి, గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.

## బ్లాక్ మెయిల్ కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

గోపాలపురం మే 08, (ప్రభాతవార్త) : డబ్బుల కోసం కక్కుర్తిపడి ఓ వ్యక్తిని బ్లాక్ మెయిల్ చేసిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు గోపాలపురం ఎస్సై కే.రామకృష్ణ సోమవారం తెలిపారు. గోపాలపురం మండలంలోని వెళ్ళచింతలగూడెం గ్రామానికి చెందిన వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న ఓ వ్యక్తిని డబ్బులు కోసం డిమాండ్ చేసి లేకపోతే చంపుతామని బెదిరించిన కేసులో కోయ ఉష్ణ చంద్రశేఖర్, నడవపల్లి సతీష్, కోరపాటి మణికుమార్ అనే మణి, ఆకుల వెంకట విగ్నేష్ అనే నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కొవ్వూరు డీఎస్పీ వివిఎస్ఎన్ వర్మ పర్యవేక్షణలో సిఐ కే.లక్ష్మణ రెడ్డి నేతృత్వంలో నిందితులను పట్టుకుని అరెస్ట్ చేశామని ఎస్సై తెలిపారు. వారి వద్ద నుంచి రూ.75 వేల నగదు, 7 సెల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్ళను స్వాధీన పరచుకుని రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించినట్లు ఎస్సై రామకృష్ణ చెప్పారు.

## 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్



నిడదవోలు మే 8 (ప్రభాతవార్త): ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి పోలీస్ శాఖ అధికారులు అందరూ న్యాయవాదులు సహకరించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి. రామకృష్ణ కోరారు. స్థానిక కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించదగిన కేసులన్నీ పరిష్కరించుకునేందుకు కక్షిదారులు పోలీసులు న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నిడదవోలు సీఐ ఎక్సైజ్ సీఐ మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

## పారిజాతగిరి బ్రహ్మోత్సవాలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 12 నుంచి 18వ తేది వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వానకరపత్రాలను సోమవారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఆవిష్కరించారు. ఆలయం వద్ద ఎమ్మెల్యేను ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు, ఉప ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానంలో ఎమ్మెల్యే ఎలీజా శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ ఈవో రాంబాబు సత్కరించారు. ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పారిజాతగిరి దేవాలయం కూడా ప్రసిద్ధి చెందిందని, ప్రతీ ఏటా మాదిరిగానే బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. పారిజాతగిరి దేవాలయానికి నూతన ట్రస్ట్ బోర్డు నియామకానికి నోటనిఫికేషన్ జారీ అయిందని, బ్రహ్మోత్సవాల అనంతరం నూతన ధర్మకర్తల మండలి ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీనికి కొంత సమయం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్పర్సన్ వందనపు సాయిబాలపద్మ, పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వాసవి సాయినగేష్, దండు ధనరాజు, సొసైటీ ప్రెసిడెంట్ వందనపు వెంకటేశ్వరరావు, చిలంకూరి రంగ, బత్తిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

## గోపవరంలో చేపల చెరువు తవ్వకాలను నిలుపుదల చేయాలి

కైకలూరు మే 8 (ప్రభాతవార్త) మండలంలోని గోపవరం గ్రామంలో అక్రమంగా తవ్వుతున్న చేపల చెరువులను నిలుపుదల చేయాలని ఆ గ్రామస్తులు సోమవారం కైకలూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న స్పందనలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారులు భాస్కరరావు మాట్లాడుతూ ఆ చెరువు తవ్వుకునే వ్యక్తి బడా బాబు గుట్టు చప్పుడు కాకుండా మళ్ళీ చెరువు తవ్వేస్తారేమోనని మాకు భయంగా ఉందని , వెంటనే ఆ చెరువును నిలుపుదల చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు.

## ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవం



భీమవరం మే 8 ప్రభాతవార్త : ఈ ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉదయం చైర్మన్ భద్రిరాజు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు రాయలం, చినమిరం పంచాయతీ పారిశుధ్య కార్మికులకు 50 మందికి హైజినిక్ కిట్లుపంపిణీచేసారు . ఈ సందర్భంగా చైర్మన్ బద్దిరాజు మాట్లాడుతూ . బ్లడ్ డొనేషన్ అవశ్యకత గురించి తెలిపారు. కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ కిషోర్ , రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్లు తిరుపతి రాజు , గోపాలకృష్ణ రాజు, యోహాన్ సీనియర్ కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు మండవల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



కైకలూరు మే 8 (ప్రభాతవార్త) నేడు అనగా మంగళవారం మండవల్లి మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశము అనగా 9 వ తేదీ మంగళవారం, మధ్యాహ్నం 02.00 గంటలకు స్థానిక మండల పరిషత్ ఆవరణలోని స్త్రీ శక్తి భవనం మీటింగ్ హాలు నందు, మండల పరిషత్ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఒ మల్లేశ్వరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యు లందరు, గ్రామ సర్పంచ్ లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందరు సమావేశమునకు తప్పక హాజరు కావలని కోరారు.

## రాత్రి వేళలో ఒంటరి మహిళల కోసం ఉమెన్ డ్రాప్ ఎట్ హెూం అమలు : ఎస్పీ ప్రశాంతి



ప్రభాతవార్త – ఏలూరు అర్ధరాత్రి సమయాల్లో ప్రయాణించే మహిళలు ఎటువంటి అఘాయిత్యాలకు గురికాకుండా వుండేందుకు ఏలూరు జిల్లా ఎస్పీ ఒక వినూత్న రక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సేవలు అందుబాటులో రావడం వల్ల అర్ధరాత్రి వేళలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు పోలీసు రక్షణ లభిస్తుంది. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే మహిళల రక్షణకు తనదైన శైలిలో స్పందిస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో అమలు చేయబోయే ఉమెన్ డ్రాప్ ఎట్ హెూం కార్యక్రమాన్ని ప్రప్రథమంగా సోమవారం జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో ప్రారంభించారు. ఏలూరు చుట్ట ప్రక్కల ప్రాంతాల్లో మహిళలు రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఒంటరిగా ప్రయాణ సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురైతే అటువంటి వారు కంట్రోల్ రూం నెంబర్ 100, 112 లేదా 8332959175 నెంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే అటువంటి ఒంటరి మహిళలను ఉమెన్ డ్రాప్ ఎట్ హెూం వాహనంలో మహిళా కానిస్టేబుల్తో వచ్చి వారిని గమస్థానానికి చేర్చడం జరుగుతుంది. అందువల్ల ఈ అవకాశాన్ని రాత్రి సమయాల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళలు సద్వినియోగం చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్పీ ప్రశాంతి సూచించారు.

## జంగారెడ్డిగూడెం-ములగలంపల్లి రోడ్డును నిర్మించాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నుంచి ములగలంపల్లి వయా శ్రీనివాసపురం, మైసన్నగూడెం రోడ్డు నిర్మించాలని సోమవారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆర్డీవో డాక్టర్ ఝాన్సీరాణికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్చంద్రశేషు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రధాన రహదారి నిర్మించి దాదాపు రెండు దశాబ్దాలు దాటిందని, నాటి నుంచి నేటి వరనకు ఆ రోడ్డును నిర్మించకపోవడంతో ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ;



రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, ఎలికే వరప్రసాద్, తాళ్ళూరు వెంకటేశ్వరరావు, కోనేటి చంటి, కొంచాడ ఉమాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాయణం నిర్మాణానికి టిడిపి నాయకులు భారీ విరాళం

ముదినేపల్లి మే 8( ప్రభాతవార్త). ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామంలో హరిజనవాడలో కొలువైయున్న శ్రీ కోదండ రామాలయం పునః ప్రతిష్ట నిమిత్తం కోదండ రామాలయం సింహద్వారమునకు బి కే యం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బి కే యం నాని 15000 రూపాయలు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రెటరీ పూల రామచంద్రరావు (రాజి)15000 రూపాయలు కైకలూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు 15000 రూపాయలు మొత్తం 45000 రూపాయలు కమిటీ వారికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన ఆలయాలను నూతన ఆలయాలుగా పునః నిర్మాణం చేస్తూ హిందూ సంప్రదాయాలను గౌరవిస్తూ రాబోవు తరాలకు దర్శ ప్రయంగా ప్రతి ఒక్కరూ నిలవాలని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నీలిపల్లి సన్యాసిరావు ,దాసరి శ్రీను పంతగాని నాగ, శ్రీనివాస్ , పత్తి శివ ,బర్ల



రామ్మోహన్, శీలం సురేష్ ,కులమట్ల రాము, దాసరి అంజి ,లుక్కా వెంకన్న బాబు ,దేశ సత్యనారాయణ, మరియు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డ్రైనేజీల్లో బ్లీచింగ్ చల్లండి

నరసాపురం ప్రభాతవార్త : మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు 2. వ వార్డు లో పర్యటించి డ్రైన్ పూడికతీత పనులను .పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయా వార్డు లో డ్రైన్ పూడికతీత తొలగించి శుభ్రం చేయాలని శానిటరీ సిబ్బంది ని ఆదేశించారు. ఇందుపైన అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. మురికి కాలవలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలు పరిశుభ్రంగా. ఉంచుకోవాలని అన్నారు ఈకార్యక్రమంలో దిడ్ల నాగరాజు. జయరాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## ముసునూరు మండల ప్రధమ ర్యాంక్ సాధించిన కీర్తి



ముసునూరు మే 8 ప్రభాతవార్త: ఏపీ ఆర్ ఎస్ ముసునూరు బాలికల పాఠశాలలో 30 మందికి పైగా విద్యార్థినిలు 500 మార్కులు పైగా వచ్చాయి. వీరిలో ముసునూరు గ్రామానికి చెందిన కట్టుబోయన కీర్తి కి 574 మార్కులు వచ్చాయి. వేల్పుచర్ల, ముసునూరు, గోపవరం, చెక్కపల్లి, రమణక్కపేట గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థుల కంటే కీర్తి కి అత్యధిక మార్కులు రావడంతో మండల స్థాయిలో ప్రధమంగా నిలిచింది. ఈ విద్యార్థినీ నీ పాఠశాల ప్రిన్సిపాల్ యార్లగడ్డ శ్రీదేవి, ఇతర ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

## సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి ....

తన కుటుంబ అవసరాల నిమిత్తం రూ.50 వేలు రుణం తీసుకుని తీర్చివేసినప్పటికి తనను తిరిగి సొమ్ముల కోసం వేధించే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. జంగారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తూ ఉద్యోగం పేరుతో నకిలీ ధృవీకరణపత్రాలతో ఉద్యోగాలు ఇప్పించి పది మంది వ్యక్తుల నుండి రూ.30 లక్షలు వసూలు చేసి మోసగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అదే విధంగా ఉద్యోగాల పేరుతోనే మరి కొందరి నుండి రూ.12 లక్షలు తీసుకుని మోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇదే ప్రాంతానికి చెందిన వేరే వ్యక్తి ఫిర్యాదు చేశారు. వీటన్నింటిపై పరిశీలించిన ఎస్పీ ప్రశాంతి సంబంధిత ప్రాంత పోలీసు అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆ నివేదికను జిల్లా ఎపీ కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు.

## సీఎం కప్ పోటీల్లో రన్నర్ ట్రోఫీ సాధించడం జిల్లాకు గర్వకారణం : కలెక్టర్

ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలలో ఏలూరు జిల్లా ఓవరాల్ ఛాంపియన్ షిప్ రన్నర్ ట్రోఫీ సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. ఈ నెల 1 నుండి 5వ తేదీ వరకు తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి సి ఎం కప్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామాలలోని యువతలో దాగిఉన్నక్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతిభ ఉన్న ప్రతీ ఒక్కరినీ ప్రోత్సహిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి, పోటీలను నిర్వహించామన్నారు. వెయిట్ లిఫ్టింగ్ లో పురుషులు, మహిళల విభాగాలలో ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్, డిస్క్ త్రో, బాక్సింగ్, హ్యాండ్ బల్ల, బాస్కెట్ బాల్, ఖో



ఖో, బాడ్మింటన్, తదితర అన్ని విభాగాలలోనూ ఏలూరు జిల్లా క్రీడాకారులు అత్యుతమైన ప్రతిభను ప్రదర్శించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలిపారని క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా క్రీడలలో జిల్లాను ముందు స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలనీ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారికి కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, జిల్లా పరిషత్ సీఈఓ కె. రవికుమార్, సెట్ వెల్ సీఈఓ ఎండి.మెహ్రరాజ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు, వివిధ క్రీడంశాల కోచ్ లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి సిఐటియు



పెనుగొండ మే 8 ప్రభాతవార్త: పెనుగొండ మండలం ములపర్రు గ్రామపంచాయతీలో గత10 నెలలుగా పేరుకుపోయిన బకాయి వేతనాలు తక్షణం చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో పెనుగొండ మండల తహసీల్దారు ఎన్ గురుమూర్తి రెడ్డి వారికి కార్మికులు వినతి పత్రం సమర్పించారు. సోమవారం స్పందన కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల వేతనాలు విషయమై పంచాయితీ సర్పంచ్ ని పలుసార్లు కార్మికులు అడిగినా ఆమె భర్త మద్రె ప్రసాద్ అడ్డుకుంటున్నారని తెలిపారు. పదేపదే వేతనాలు చెల్లించాలని కార్మికులు అడుగుతున్నా వేతనాలు చెల్లించక పోగా మీరు మానేయండి అని ట్యాంక్ వాచర్లు వేంద్ర రాంబాబు, గూడూరి నాగార్జున లను బెదిరిస్తున్నాడు. గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఇచ్చే వేతనం రూ 13000/-లనుండి రూ 10 వేలకు తగ్గిస్తానని భయపెడుతున్నట్లు కార్మికులు వినతిపత్రంలో పేర్కొన్నారు. అదే సమయంలో సర్పంచ్ భర్త పంచాయతీకి వచ్చి తనే సర్పంచిగా వ్యవహరిస్తూ కార్మికులను ప్రజల ముందు బండ బూతులు తిడుతూ ఉన్నందున అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్నను కోరారు. నెల రోజులుగా ములపర్రు గ్రామపంచాయతీ లో పారిశుధ్య పనులు నిలిచిపోయాయని ప్రజలు వాపోతున్నారు. సర్పంచ్ వైఖరికి భయపడిన ఇద్దరు పారిశుధ్య కార్మికులు పనులు నిలుపుదల చేసి పంచాయతీలో మానివేశారు. సదరు సర్పంచ్ భర్త వైఖరి గ్రామ ప్రజలు మరియు పంచాయతీ బోర్డు సభ్యులకు కార్మికులు విన్నవించిన ఫలితం లేనందున సదరు సర్పంచి భర్తపై విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## జిల్లాలో రూ.297 కోట్ల విలువైన 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ధాన్యం సేకరించిన 21 రోజుల లోపే రైతుల ఖాతాలకు సొమ్ము జమ కావడంతో ఆన్ లైన్ లో నే ధాన్యం సేకరించాలి రైతులు కోరుతున్నారన్నారు. ధాన్యం సేకరణలో తొలుత 75 బస్తాలు ఉన్న పరిమితిని రైతుల విజ్ఞప్తి మేరకు 92 కు ఆతర్వాత 100,తదుపరి 105 కు ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో 136 రైతు భరోసా కేంద్రాల ద్వారా సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందుకు రోజు 400 నుంచి 500 వరకు లారీలు, ట్రాక్టర్లు రవాణా సదుపాయం కొరకు వినియోగిస్తున్నామన్నారు. మరో 10 రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి కాగలదని చెప్పారు. జిల్లాలో పలు ప్రాంతాలలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా 1890 మెట్రిక్ టన్నులు ధాన్యము తడిచి మొలకెత్తి దెబ్బతిన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ స్థితిగతులను పరిశీలించేందుకు ప్రభుత్వం జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఈ మేరకు శశి భూషణ్ కుమార్ ఈ నెల 6,7 తేదీల్లో జిల్లాలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించారని రైతు భరోసా కేంద్రాలని సందర్శించి ధాన్యము లో తేమ శాతం మరియు నూక శాతాన్ని కూడా పరిశీలించి దెబ్బతిన్న మరియు మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ విషయాల రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జెసి లావణ్య చెప్పారు. తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని సైతం వెంటనే రైస్ మిల్లులకు తరలించడానికి ఏర్పాట్లు చేయమని జిల్లా అధికారులను ఆదేశించడం కూడా జరిగిందన్నారు. జిల్లాలో అకాల వర్షాలు మూలంగా తడిచిన, మొలకెత్తిన ధాన్యం 15 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉండవచ్చునన్నారు. జిల్లాలో ఎగువ మరియు మెరక ప్రాంతమైన చింతలపూడి మండలంలో ధాన్యంలో నూక శాతం అధికంగా ఉన్న కారణంగా అటువంటి ధాన్యాన్ని కృష్ణా జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించుటకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినప్పటికీ చాలా ధాన్యం రైతుల వద్ద ఉందని, రైతు శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం మరో 50 వేల మెట్రిక్ టన్నుల అదనపు లక్ష్యాని వెంటనే కేటాయించడం జరిగిందని వివరించారు. దీంతో మొత్తం ధాన్యం లక్ష్యం 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు. అదనంగా పెరిగిన లక్ష్యానికి అనుగుణంగా మరో 12 లక్షల గోనె సంచులు అందుబాటులో వుంచబోతున్నామన్నారు. ఇందుకు సీయంఆర్ కోసం కొనుగోలు చేసిన గోనె సంచులు వినియోగించుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చిందన్నారు. అదేవిధంగా పన్నెండున్నర ఎకరాలకు మించి సాగు చేసిన పెద్ద రైతుల నుంచి కూడా ధాన్యం సేకరణ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుట కొరకు జిల్లా యంత్రాంగం వారు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగినదన్నారు. క్షేత్ర స్థాయిపర్యవేక్షణ అధికారులు ఎప్పటికప్పుడు సంబందిత మండలాలకు స్వయంగా వెళ్ళి రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరిస్తూ ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా పూర్తి స్థాయిలో పనిచేయడం జరుగుతున్నదన్నారు. అంతేకాకుండా రైతుల ల్ ఫిర్యాదులను స్వీకరించడానికి మరియు పరిష్కరించడానికి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సమస్యలు ఎదుర్కొనే రైతులు కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, 7569562076, 7569597910, 8500730430 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని రైతులు నుంచి ధాన్యం పట్టుబడి నిమిత్తం సరిపడ సంచులు మరియు రవాణా కోసం వాహనాలు కూడా ఏర్పాటు చేసి నిర్దేశించిన ధాన్యం లక్ష్యం మొత్తాన్ని త్వరితగతిన రైతుల వద్ద నుండి సేకరిస్తామని, అందువల్ల ఎవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దని జెసి లావణ్య వేణి రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ధాన్యాన్ని త్వరగా విక్రయించాలి..

పెనుగొండ మే 8 ప్రభాతవార్త: పెనుగొండ మండలం లో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని త్వరగా విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు.మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు.పెనుగొండ చెఱకువాడ ఆర్బికె పరిధిలో ధాన్యం ఆరబెట్టుకున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు మండల స్థాయి కమిటీ సభ్యులతో చర్చించి త్వరగా ధాన్యం కొనుగోలు అయ్యి మిల్లులకు చేరేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి స్పందన సంబంధిత అధికారులు పాల్గొన్నారు..



## వినాయకుడు ఆలయంలో లక్ష్మీ గణపతి హెూమం..

పెనుగొండ మే 8 ప్రభాతవార్త: సంకట హర చతుర్థి సందర్భంగా పెనుగొండ గ్రామపంచాయితీ వద్దగల శ్రీ సంపత్ వినాయకస్వామి వారి ఆలయం లో లక్ష్మి గణపతి హెూమం వైభవం గా సోమవారం నిర్వహించారు. అలయప్రధన అర్చకులు కావూరి బాలకృష్ణ శర్మ ఆధర్యం లో ప్రముఖ వేద అర్చకులు సత్యం హెూమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమం లో అలయనిర్వహక్ తేతల శ్రీ రామా రెడ్డి ఉషా రాణి దంపతులు, రాష్ట్ర సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు పిల్లి వెంకట సత్తి రాజు. దా ర్మి కులు నక్కా సత్య నారాయణ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యుటిసి ఫైనల్‌కు రాహుల్ ఔట్ ఇషాన్ ఇన్..!

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా వచ్చే జూన్ ఏడవ తేదీనుంచి ఆస్ట్రేలియాలోప్రారంభం అవుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి భారత్ జట్టులో మార్పులు చేసారు. గాయపడిన ఓపెనర్ కెఎల్ రాహుల్ స్థానంలో యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్‌ని జట్టులోకి ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్ 2023లో ఆడుతూ కెఎల్‌రాహుల్ గాయపడ్డాడు. దాంతో ఇప్పటికే ఐపిఎల్ జట్టు లక్నోసూపర్‌జెయింట్స్‌ని కెఎల్‌రాహుల్ వీడగా ఆతనిస్థానంలో కరుణ్‌నాయర్‌ని తీసుకున్నారు. ఇక తుదివిడత జట్టులో కెప్టెన్‌గా రాహుల్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్య రహానె, ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉంటారు. స్టాండ్‌బైగా రుతురాజ్‌గైక్వాడ్, ముకేష్‌కుమార్, సూర్యకుమార్‌యాదవ్‌లను ఎంపికచేసారు.

# ధోనీ కెప్టెన్సీ ఉంటే ఆర్సీబీకి టైటిల్

## పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్



**ముంబయి:** ఐపిఎల్ చరిత్రలో అత్యధిక టైటిళ్లను సాధించిన జట్టుగా ముంబయి ఇండియన్స్ పేరిట రికార్డు ఉంది. కెప్టెన్ రోహిత్ సారథ్యంలోనే ఐదు కప్‌లను ముంబయి గెలిచింది. తర్వాత ఎంఎస్‌ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు టైటిళ్లను గెలిచింది. స్టార్లతోకూడిన ఆర్సీబీ జట్టుమాత్రం ఒక్కసారి కూడా కప్ గెలవలేదు. మూడుసార్లు ఫైనల్‌కు చేరినా టైటిల్‌మాత్రం సాధించలేదు. అనిల్‌కుంబ్లే 2009, డానియల్ వెటోరి 2011, విరాట్‌కోహ్లీ 2016 సారథ్యంలో బెంగళూరు ఫైనల్‌కువెళ్లింది. ప్రస్తుత సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. ఈక్రమంలో ఆర్సీబీ టైటిల్‌గెలవలేకపోవడంపై పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్ తీవ్ర వ్యాఖ్యలుచేసాడు. ఆర్సీబీ కూడా మూడు ఐపిఎల్ టైటిళ్లను గెలిచేది. ఎంఎస్‌ధోనీ వారికి కెప్టెన్‌గా ఉండి ఉంటే అది సాధ్యం అయ్యేది. ఇప్పటివరకూ బెంగళూరు ఒక్కటీ గెలవేలుద. అయినా ఫ్యాన్స్ నుంచి భారీ మద్దతు వస్తోంది. టాప్ ప్లేయర్లు ఆజట్టుసొంతం. విరాట్‌వంటి స్టార్‌ప్లేయర్‌ఉన్నా దురదృష్టవశాత్తూ విజేతగా నిలవలేకపోతోంది. అదే ధోనీ ఆర్సీబీ కెప్టెన్ అయి ఉంటే ఆమూడు టైటిళ్లను గెలిచేది. జట్టుకు కెప్టెన్‌గా ఉండటం ధోనీకి అలవాటుగా మారిపోయింది. విరాట్‌కూడా ఇదేబాటలో ఉన్నా ధోనీ మాయమాత్రంప్రత్యేకం అన్నాడు. ఆతడి మదిలో మ్యాచ్‌కు సంబంధించినన రపణాళికలు సిద్ధంగా ఉంటాయని, బయటకు కూల్‌గా కనిపించినా దోనీ ప్లాన్ మాత్రం జరుపుతూనే ఉంటాడని వెల్లడించాడు. విరాట్‌కూడా ఆటగాళ్లనుప్రోత్సహిస్తాడని, ధోనీ కూడా కూల్‌గా సహచరల్లో విశ్వాసం నింపుతాడన్నాడు.



## ఐసిసి ఫస్ట్‌ర్యాంక్ 48 గంటల్లో ఆవిరి!

**కరాచి:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తొలిసారి నిలిచిన పాకిస్థాన్‌కు ఆ ఆనందం 48 గంటల్లోనే ఆవిరి అయిపోయింది. రెండు రోజులకే మూడోస్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి వన్డేలో ఓడిన పాక్ తొలతిస్థానాన్ని ఆస్ట్రేలియాకు కోల్పోయింది. కివీస్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను 4:1 తేడాతో గెలిచినా చివరి మ్యాచ్‌లో ఓడిపోవడంతో పాకిస్థాన్ టాప్ పొజిషన్‌నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌తోజరిగిన నాలుగో వన్డేలో 102 పరుగులు తేడాతో గెలిచిన పాక్ డెసిమల్స్ తేడాతో భారత్, ఆస్ట్రేలియా జట్లను వెనక్కినెట్టి ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానానికి వచ్చింది. పాకిస్థాన్ వన్డేల్లో నంబర్‌వన్‌జట్టుగా నిలవడం ఇదేతొలిసారికావడంతో పాక్ ఫ్యాన్స్ సంతోషించారు. అదేసమయంలో బాబర్ ఆజమ్ 97 ఇన్నింగ్స్‌లో వన్డేల్లో వేగంగా ఐదువేల పరుగుల మైలురాయిని చేరుకున్న క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. చివరి వన్డేలో న్యూజిలాండ్ 47 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. దీనితో పాక్ మూడోస్థానానికి పడిపోయింది. 113 పాయింట్లతో ఆసీస్ తొలిస్థానంలో ఉంటే 113 పాయింట్లతోనే భారతక్ష రెండోస్థానంలోనిలిచింది. 112పాయింట్లతో పాక్ తర్వాతస్థానంలోనిలిచింది. పాక్‌చేతిలో వన్డేసిరీస్‌లో ఓడిన న్యూజిలాండ్ పాయింట్లపట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్‌పై అద్భుతంగా ఆడినట్లు చెప్పిన బాబర్ ముగింపు మాత్రం తాము కోరుకున్న విధంగా లేదన్నాడు. చివరివన్డేలో తాము టాపర్డర్ ఆకట్టుకోలేకపోయిందన్నాడు. ఆఘా, ఇఫ్తికర్‌మంచి భాగస్వామ్యం ఇచ్చినా గెలవలేకపోయామన్నాడు.

## లక్నో జట్టుకు పేసర్ మార్క్‌వుడ్ దూరం!



**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు మరో షాక్ తగిలింది. తొడ కండరాల గాయంతో కెప్టెన్ రాహుల్ సీజన్ మొత్తానికి దూరం కాగా తాజాగా స్టార్ పేసర్ మార్క్‌వుడ్ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. తన సతీమణి సారా లోన్స్‌డేల్ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో ఈ ఇంగ్లండ్‌పేసర్ స్వదేశానికి వెళుతున్నాడు. ఈ అంశాన్ని ఆతడే స్వయంగా లక్నో సూపర్ జెయింట్‌సన మీడియా ప్రతినిధికి వెల్లడించాడు. ఈ విడియోను లక్నో యాజమాన్యం ట్విట్టర్ వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే మార్క్‌వుడ్ మేనేజ్‌మెంట్‌కు సైతం తెలిపాడు. రెండో బిడ్డ న్మించిన తర్వాత వెళ్లిపోతానని కూడా చెప్పాడు. మళ్లీ వస్తాడా రాడా అనేదానిపై స్పష్టత లేదు. ఆతడు చెప్పినమాటలు వింటేమాత్రం మళ్లీ వచ్చే ఛాన్స్ లేదు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌లు ఆడిన మార్క్‌వుడ్ 11 వికెట్లతో జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. నాభార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అందుకే స్వదేశానికి వెళ్లాలనుకుంటున్నా. మళ్లీకచ్చితంగా రావడానికి ప్రయత్నిస్తా. నన్ను క్షమించండి ఈసీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు మాత్రమే ఆడాను. ఆడిన మ్యాచ్‌ల్లో వికెట్లుకూడా తీసాను అని చెప్పాడు. లక్నో ఫ్రాంచైజీలోభాగం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపాడు. గాయాల బెడదతో సతమతం అవుతున్న లక్నోకు మార్క్‌వుడ్ దూరం కావడం కోలుకోలేని షాక్. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన లక్నోన ఐదుమ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించి పాయింట్లపట్టికలో మూడో స్థానంలోకొనసాగుతోంది. చివరిమూడుమ్యాచ్‌లకు మూడు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు విజయాలుసాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.





## స్పైడర్‌మ్యాన్ మూవీకి గిల్ డబ్బింగ్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అదరగొడుతున్న టీమిండియా యువ ఓపెనర్ శుభమన్‌గిల్ కొత్త ఛాన్స్ కొట్టేస్తున్నాడు. మాలివుడ్‌మూవీ స్పైడర్ మ్యాన్ ఎక్రాస్‌ది స్పైడర్‌వెర్స్‌కు శుభమన్ గిల్ డబ్బింగ్ చెపుతున్నాడు. గిల్ హిందీతోపాటు పంజాబీ వెర్షన్‌లకు తన వాయిస్‌ను ఇస్తాడు. ఈ సమాచారం మూవీమేకర్స్ సోమవారం వెల్లడించారు. ఈ యానిమేషన్‌చిత్రాన్ని సోని పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా దేశవ్యాప్తంగా జూన్‌రెండున విడుదల చేయనుంది.

ఈ మూవీ పది భాషల్లో రిలీజ్‌కానుంది. కాగా పవిత్ర ప్రభాకర్ అలియాస్ ఇండియన్‌స్పైడర్‌మ్యాన్ అనే క్యారెక్టర్‌నేపథ్యంలో ఇండియన్ వెర్షన్‌మూవీ సాగుతుంది. హిందీ, పంజాబీ భాషల్లో ఇండియన్ స్పైడర్‌మ్యాన్ చిత్రానికి వాయిస్ అందించడం చాలా సంతోషంగా ఉందని గిల్ అన్నాడు. ఈ సినిమా విడుదలకోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లుచెప్పాడు. మంచి ఫామ్‌లో ఉన్న గిల్ గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన గిల్ నాలుగు అర్ధసెంచరీలతో 469 పరుగులుచేసాడు.


## గిల్ మరింత దూకుడు పెంచాల్సిందే: సెహ్వాగ్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెలరేగుతున్న శుభమన్‌గిల్ ఇదే ఫామ్‌తో కొనసాగాలని, అన్ని ఫార్మాట్లలోను గిల్ ఫామ్‌లో ఉన్నా ఇంకా మెరుగ్గా పరుగులుచేయాలని మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సూచించారు. ఒకవేళ నేనే గిల్‌ను అయితే మాత్రం ఇలాంటి ప్రదర్శనతో తృప్తిపడనని, మంచి ఫామ్‌లో ఉండి పరుగుల సంఖ్యను ఇంకా పెంచుకోడానికి కృషిచేస్తానన్నాడు. ఇపుడు గిల్ విషయంలో మాత్రం పెద్దగ ఆమెరుగుదల లేనట్లుంది. షాట్లు అద్భుతంగా పడుతున్నప్పటికీ ఇంకాస్త దూకుడు ప్రదర్శించాలని, లీగ్‌దశలో చివరి మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు చేయాలని, ఈసీజన్‌లో ఆతడినుంచి సెంచరీవస్తుందని ఆశిస్తున్నట్లు సెహ్వాగ్ పేర్కొన్నాడు. చివరివరకూ మరింత దూకుడుతో ఆడాలని, మరిన్ని పరుగులుచేయాలన్నాడు. సీజన్‌ముగిసేసరికి కనీసం 600 నుంచి 700 పరుగులుచేయాలన్నాడు. లక్నో సూపర్‌ఝెయింట్స్‌పై సూపర్ ఇన్నింగ్స్ ఆడిన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌శుభ్‌మన్‌గిల్ 94 పరుగులతో సెంచరీ మిస్‌చేసున్నాడు. గుజరాత్ తరపున అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో గిల్ తొలిస్థానంలో ఉన్నాడు. 469 పరుగులుచేసాడు. ఆతడికి చాలాదూరంలో హార్థిక్ పాండ్యా 277 పరుగులతో రెండోస్థానంలో నిలిచాడు.

## ఇన్వెస్టర్లకు చాట్‌జిపిటి కాసుల పంట..

**ముంబై, మే 8:** సాధారణంగా పెట్టుబడులు పెట్టే వారు తమ సొంత పరిజ్ఞానంతో లేదా కొందరు అందించే సూచనలతో ట్రేడింగ్ చేస్తుంటారు. మరికొందరు రిస్క్ తీసుకోలేక మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లలో పెట్టుబడులు పెడుతుంటారు. కానీ ఇప్పుడు ఏఐ ట్రెండ్ ఇందులో సంచలనాలను సృష్టిస్తోంది. పర్సనల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. స్టాక్ పికింగ్‌లో కొంతమంది ప్రముఖ ఇన్వెస్టర్లను ఫాలో అవటం కంటే చాట్‌బాట్ మెరుగైన సలహాలు ఇస్తున్నట్లు కూడా నివేదికలు చెబుతున్నాయి. మార్చి 6-ఏప్రిల్ 28 మధ్య ఫైండర్ డాట్‌కామ్ నిర్వహించినప్రయోగంలో చాట్‌జిపిటి ద్వారా ఎంపిక చేయబడిన 38 స్టాక్‌ల డమ్మీ పోర్ట్‌ఫోలియో 4.9శాతం రాబడిని అందించింది. ఇది టాప్ 10 మ్యూచువల్ ఫండ్స్ సగటు కంటే చాలా ఎక్కువని తేలింది. చాట్‌జిపిటి రాక ప్రపంచ వ్యాప్తంగా అనేక విషయాల్లో మార్పులకు నాంది పలికింది. తాజాగా ఫండ్ మేనేజర్ సూచించిన స్టాక్‌లనుంచి చాట్‌జిపిటి రూపొందించిన డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోతో కూడిన ఫండ్‌లు మెరుగైనరాబడిని ఇచ్చాయని తెలుస్తోంది. ఫండ్ మేనేజర్లు పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించగల ఫండ్‌లను ఎంచుకుంటారు. కానీ ఇప్పుడు చాట్‌జిపిటి ఈ పనిని చాలా బాగా చేస్తోంది. ఏఐ టూల్ చాట్‌జిపిటి సూచించిన కంపెనీలకు తక్కువ రుణ భారం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ టూల్ సదరు కంపెనీల గ్రోత్ హిస్టరీ వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుసోతనంది. చాట్‌జిపిటి సూచించిన కంపెనీలజాబితాలో మైక్రోసాఫ్ట్, నెట్‌ఫ్లిక్స్, వాల్‌మార్ట్ కూడా ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం చాట్‌జిపిటిలో ఈ సేవలు కేవలం పెయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికోసం నెలవారీ రుసుము 20 డాలర్లుగా ఉంది. అయితే ఈ తరహా పెట్టుబడి నిర్ణయాలు ప్రస్తుతం కొత్త కాబట్టి కొంత జాగ్రత్త పాటించాలి.




## భారత కరెన్సీని వినియోగించుకోలేకపోతున్నాం: రష్యా మంత్రి

**న్యూఢిల్లీ, మే 8:** భారత బ్యాంకుల్లో తమ దేశానికి చెందిన వందల కోట్ల రూపాయలు పోగుపడి ఉన్నాయని రష్యా విదేశాంగ మంత్రి సర్గే లవ్రోవ్ అన్నారు. ఆ సొమ్మును తాము వినియోగించలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. ఇటీవల గోవాలో జరిగిన షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'ఇదొకసమస్య. మేం ఆ నగదును వినియోగించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ఆ రూపాయలను మరో కరెన్సీలోకి మార్చాలి. మా భేటీలో ఈ విషయంపై చర్చించాం" అని లవ్రోవ్ తెలిపారు. ఎస్‌సిఒ సమావేశానికిఅనుబంధంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్, లవ్రోవ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి 11నెలలు రష్యాకు భారత ఎగుమతులు 11.6శాతం తగ్గి 2.8బిలియన్ల డాలర్లకు చేరాయి. అదే సమయంలో దిగుమతులు 41.56 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఈ మేరకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాలు వెల్లడించింది. ఉక్రెయిన్‌పై దాడి వల్ల పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలతో ఆదాయం కోసం రష్యా తక్కువ ధరకే క్రూడాయిల్‌ను విక్రయిస్తుండడమే ఇందుకు కారణం. దీనిని భారత్ తనకు అనుకూలంగా మార్చుకుంది. దాంతో భారత్ మాస్కోకు అతిపెద్ద చమురు దిగుమతిదారుగా మారిపోయింది. ఏప్రిల్ నెలలో ఇరాక్, సౌదీ అరేబియా దేశాల నుంచి భారత్‌కు అయిన చమురు దిగుమతుల కంటే రష్యా వాటానే ఎక్కువగా ఉంది. ప్రస్తుతం భారత చమురు అవసరాల్లో 36శాతం ఒక్క రష్యానే తీరుస్తోంది. ఏప్రిల్‌లో భారత్ సగటున 4.6 మిలియన్ బ్యారెల్ల చమురును దిగుమతి చేసుకోగా, అందులో ఒపెక్ దేశాలు 2.1 మిలియన్ బ్యారెల్లు ఎగుమతి చేయగా, రష్యా 1.67 మిలియన్ బ్యారెల్ల ముడి చమురును భారత్‌కు ఎగుమతి చేసింది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఏ దశలోనూ దిగజారలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, బలమైన త్రైమాసిక ఫలితాల వంటి కారణాలు సూచీలను ముందుకు నడిపించాయి. చివరికి సెన్సెక్స్ 709.96 పాయింట్లు పెరిగి 61,764.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 195.40 పాయింట్లు పెరిగి 18,264.40 పాయింట్ల వద్ద నిలిచింది.

సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు మాత్రమే నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మార్చితో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి కోల్ ఇండియా ప్రకటించిన ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో ఈ కంపెనీ షేర్లు మూడుశాతానికిపైగా నష్టపోయింది. చివరికి 1.83 శాతం క్షీణించి రూ.233.05 వద్ద నిలిచింది. కెనరా బ్యాంకు సోమవారం ఫలితాలను ప్రకటించింది. ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం దాదాపు రెండింతలు పెరిగి రూ.3,174.74కి చేరింది. కంపెనీ షేరు 1.37శాతం పెరిగి 314.20 రూపాయల వద్ద నిలిచింది. పెన్నార్ ఇండస్ట్రీస్‌కు రూ.682 కోట్లు విలువ చేసే ఆర్డర్లు లభించాయి. దీంతో కంపెనీ షేరు సోమవారం 6.08 శాతం పెరిగి 75 రూపాయల వద్ద స్థిరపడింది.

## కేంద్రానికి ఆర్‌బిఐ నుంచి భారీ నగదు బదలీ

**న్యూఢిల్లీ, మే 8:** భారతీయ రిజర్వ్ బ్యాంకు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డివిడెండ్ ఆదాయాన్ని పొందుతుంది. అయితే 2024లో కేంద్రం ఈ మార్గం ద్వారా అధిక ఆదాయాన్ని పొందనుందని తెలుస్తోంది. వివరాలోలకి వెళితే విదేశీ కరెన్సీ ట్రేడింగ్ ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంకు గణనీయమైన లాభాలను ఆర్జించిందని తెలుస్తోంది. అయితే ఇవి పరోక్షంగా భారత ప్రభుత్వానికి మంచి రాబడిని అందించనున్నాయని తెలుస్తోంది. బడ్జెట్ అంచనాల ప్రకారం కేంద్రానికి రూ.48వేల కోట్లు వస్తాయని అంచనా వేశారు. అయితే పెద్ద స్థాయిలో డాలర్ అమ్మకాలు, తక్కువ ప్రొనిజనింగ్ అవసరాల దృష్ట్యా అంచనాలకు మించి డివిడెండ్ చెల్లింపులు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. తాజా పరిస్థితులను చూస్తుంటే రిజర్వ్ బ్యాంకు ఈ సారి కేంద్ర ప్రభుత్వానికి రూ.70 వేల నుంచి రూ.80వేల కోట్ల మధ్య ఉండవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, భారత ఆర్థిక వేత్త గౌరా సేన్‌గుప్తా అంచనా వేశారు. గత సంవత్సరం సెంట్రల్ బ్యాంకు రూ.30,307 కోట్ల మిగులును కేంద్రానికి బదలీ చేసింది. డివిడెండ్లపై అధిక అవుట్ గో సంవత్సరంలో అధిక వడ్డీరేట్లు కారణంగా కూడా ఉండవచ్చు. ఆర్‌బిఐ రివర్స్ రెపో మోడ్‌లో ఉందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎకనామిస్ట్ మదన్ సబ్నవిస్ తెలిపారు. బాండ్ హోల్డింగ్‌లపై వడ్డీ ఆదాయం, లిక్విడిటీ సర్దుబాటు సౌకర్యం కూడా గణనీయంగా ఎక్కువగా ఉండదని అంచనా. అలాగే సెంట్రల్ బ్యాంకు లోన్స్ అండ్ అడ్వాన్సుల నుంచి వచ్చే వడ్డీ ఆదాయంలో తీవ్ర పెరుగుదలకు దారితీయవచ్చని తెలుస్తోంది.




## కోకాకోలా, పెప్సీలకు సూడాన్ షాక్..

**ముంబై, మే 8:** ప్రపంచ వ్యాప్తంగా కోకాకోలా, పెప్సీ కంపెనీల శీతలపానీయల ఉత్పత్తులు చాలా ప్రాచుర్యం పొందాయి. ఎన్ని స్థానిక ఉత్పత్తులు ఉన్నప్పటికీ, ఈ రెండు కంపెనీల హవా మాత్రం తగ్గడం లేదు. ఈ కంపెనీల వ్యాపారానికి సంబంధించి చరిత్ర పుటల్లో చాలా పేజీలు ఉన్నాయి. అయితే ఈ ప్రపంచ దిగ్గజ కంపెనీలు సుడాన్ దేశంలోని వివాదం కారణంగా ప్రభావితం అవుతున్నాయి. గమ్ అరబిక్ సరఫరా కొరతను అధిగమించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇది అత్యంత డిమాండ్ ఉన్న ఉత్పత్తి. కూల్ డ్రింక్స్, కాస్మెటిక్స్, మిఠాయిలు వంటి వాటి తయారీలో ఇది చాలా ముఖ్యమైన మూలపదార్థంగా ఉంది. అందుకే 1990ల నుంచి గమ్ అరబిక్ అమెరికా ఆంక్షల నుంచి మినహాయించబడింది. గమ్ అరబిక్ అకాసియా చెట్ల నుంచి లభిస్తుంది. ప్రపంచంలో 70శాతం గమ్ అరబిక్ సరఫరా ఆఫ్రికాలోని సూడాన్ సాహెల్ ప్రాంతం నుంచి ఎగుమతి జరుగుతుంటుంది. ఇది శీతల పానీయాల్లో మూలకాలను కలిపి ఉంచేందుకు దోహదపడుతుంది. రానున్న 6నెలల్లో గమ్ అరబిక్ లభ్యతఇబ్బందికరంగా మారుతుందని కంపెనీలు ఆందోళన చెబుతున్నాయి. సుడాన్‌లో పరిస్థితులు ఎప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటాయో తెలియక కొనుగోలుదారులు, విక్రయదారులు ఆందోళనలోఉన్నారు. ఈ పరిస్థితుల్లో గమ్ అరబిక్ కొనుగోలుకు కంపెనీలు ప్రత్యామ్నాయ దేశాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. గమ్ అరబిక్ లేకుండా పెప్సీ, కోక్ వంటి కంపెనీలు ఫార్ములేషన్స్ చేయలేవని గ్లోబల్ టాప్- టెన్ సప్లయర్ అయిన అగ్రిగమ్ డైరెక్టర్ వెల్లడించారు.



# వాణిజ్యం

## కృత్రిమ మేధ అణుబాంబుతో సమానం: వారెన్ బఫెట్

**వాషింగ్టన్, మే 8:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌జిపిటి వినియోగంపై ప్రపంచ దిగ్గజ పెట్టుబడిదారుడు వారెన్‌బఫెట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐని సృష్టించడం అంటే అణుబాంబును తయారు చేయడంతో సమానమని అన్నారు. దీంతో కృత్రిమ మేధస్సు వినియోగంపై ఆందోళన వ్యక్తంచేస్తున్న ప్రముఖుల్లో వారెన్ బఫెట్ కూడా ఒకరు. చాట్‌జిపిటి టూల్స్ వినియోగం వల్ల మానం మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని టెస్లాసిఇఒ ఎలాన్‌మస్క్ వ్యాఖ్యానించారు. ఏఐని నిలిపివేయాలని లేఖలు కూడా రాశారు. తాజాగా ఎలాన్ మస్క్ వ్యాఖ్యలకు ఊతం ఇచ్చేలా వారెన్ బఫెట్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. నెబ్రాస్కాలోని ఒమాహాలో జరిగిన బెర్క్‌షైర్ హాత్‌వే వార్షిక సమావేశంలో చర్చ సందర్భంగా




వారెన్ బఫెట్ ఏఐ సాంతికే పరిజ్ఞానాన్ని అణుబాంబుతో పోల్చారు. ఈ అంశాన్ని న్యూయార్క్ పోస్ట్ నివేదించింది. కొంతకాలం క్రితం ప్రముఖ బిలియనీర్, తన స్నేహితుడు బిల్‌గేట్స్ చాట్‌జిపిటి గురించి చెప్పినప్పుడు, దాని సామర్థ్యాల గురించి తెలుసుకొని ఆశ్చర్య పోయా. కానీ సాంకేతికతపై తాను కొంచెం భయపడుతున్నానని చెప్పారు. అన్ని రకాల పనులు ఒక్కరే చేయగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్నప్పుడు మనం మిగిలిన పనుల్నిచేయలేం. కొత్తగా సృష్టించలేం. మనం చేసే పని మంచిదై ఉండొచ్చు. కానీ అందులోనూ కొన్ని దుష్ప్రయోజనాలు ఉన్నాయి. అందుకు సరికొత్త నిర్వచనమే అణుబాంబు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో అణుబాంబు ప్రయోగం రుజువు చేసిందని గుర్తు చేశారు. మనం ఏం చేసినా, ఏది కనిపెట్టినా 200 యేండ్ల తర్వాత ప్రపంచానికి మేలు చేసేలా ఉండాలి. ప్రపంచం మొత్తాన్ని ఏఐ మార్చేస్తుందని నమ్ముతున్నట్లు చెప్పిన ఆయన ఏ టెక్నాలజీ మానవ మేధస్సు కంటే మెరుగ్గా ఆలోచిస్తాయని తాను అనుకోవడం లేదని స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.